




# న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telengana@gmail.com www.news9-india.com









సంపుటి : 21 | సంచిక : 215 వెల : 4 శనివారం 08 ఆగస్టు 2026 www.news9-india.com హైదరాబాద్ | విశాఖపట్నం పేజీలు : 12


# 10న 'సాగర్'లో వరుణయాగం

● తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం ● పూర్ణాహుతిలో పాల్గొననున్న రేవంత్



**హైదరాబాద్,ఆగస్టు 7 :** రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి నదులు, జలాశయాలు జలకళ సంతరించుకోవాలని, పంటలు బాగా పండాలని ఆకాంక్షిస్తూ తెలంగాణ ప్రభుత్వం వరుణ యాగం నిర్వహిం చాలని నిర్ణయించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సారథ్యంలో ఆగస్టు 10వ తేదీన ఉమ్మడి నల్గొండ జిల్లా నాగార్జునసాగర్‌లోని విజయ విహార్ ప్రాంగణ ంలో ఈ యాగం వైభవంగా జరగనుంది. ఎల్ నినో ప్రభావం నుంచి విముక్తి కలిగి, కృష్ణా-గోదావరి నదులతో పాటు రైతాంగం సుభిక్షంగా ఉండాలనే ప్రత్యేక సంకల్పంతో ఈ మహా క్రతువును చేపడుతున్నారు. యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానానికి చెందిన వేద పండితులు, అర్చకులతో పాటు మొత్తం 108 మంది రుత్వికులు మిగతా2లో...



## తెలంగాణలో అధికారంలోకి రావడమే బీజేపీ లక్ష్యం

ఒంటరి పోరాటంతోనూ అధికారం సాధిస్తాం

బిజెపి అధ్యక్షుడు రామచంద్రరావు వెల్లడి

**న్యూఢిల్లీ,ఆగస్టు 7 :** తెలంగాణలో అధికారంలోకి రావడమే బీజేపీ టార్గెట్ అని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు అన్నారు. అధికారం చేపట్టే విషయంలో ఎవరితోనూ పొత్తు ఉండదని పేర్కొన్నారు. తెలంగాణలో జనసేనతో సహా ఏ పార్టీతోనూ పొత్తు పెట్టుకోబోమని ఆయన తేల్చి చెప్పారు. అయితే, ఎన్డీయే కూటమిలో జనసేన పార్టీ భాగస్వామి అని, దానిపై జాతీయస్థాయిలోనే నిర్ణయం ఉంటుందని స్పష్టం చేశారు. బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు రాంచందర్ రావు, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఎంపీలతో బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ భేటీ అయ్యారు.

మిగతా2లో...



# చిన్నతరహా పరిశ్రమలకు పెద్దపీట

● చేతివృత్తులు, రైతులకు మార్కెట్ అవకాశాలు ● బ్రిక్స్ మంత్రుల సమావేశంలో నిర్ణయం ● కేంద్రమంత్రి పీయూష్ గోయల్

**జైపూర్,ఆగస్టు 7 :** దేశంలోని చిన్న తరహా పరిశ్రమలు, చేతివృత్తుల కళాకారులు, రైతులు, మత్స్యకారుల ఉత్పత్తులకు అంతర్జాతీయ మార్కెట్లలో అవకాశాలు పెంచేందుకు వీలుగా కేంద్రం సరికొత్త చర్యలు తీసుకుంది. ఇందుకోసం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల మిగతా2లో...



## అమెరికాలో జన్మహక్కు పౌరసత్వం కఠినతరం

- కీలక నిర్ణయం దిశగా ట్రంప్ ముందడుగు

**న్యూఢిల్లీ,ఆగస్టు 7 :** అమెరికాలో జన్మహక్కు పౌరసత్వం నిబంధనలను కఠినతరం చేసే దిశగా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో కీలక ముందడుగు వేశారు. ఈ అంశంపై సుప్రీంకోర్టు నుంచి ఎదురుదెబ్బ తగిలిన కొన్ని వారాలకే, ఆ నిబంధనలను పరిమితం చేసేలా రెండు కొత్త ఎగ్జిక్యూటివ్ ఆర్డర్లపై గురువారం ఆయన సంతకం చేశారు. గతంలో జారీ చేసిన విస్తృత ఆదేశాలతో పోలిస్తే ఇవి పరిమిత స్థాయిలో ఉన్నప్పటికీ, వీటిపై మిగతా2లో...

## చేనేత సంక్షేమం ప్రభుత్వ లక్ష్యం

- పీపుల్స్ ప్లాజాలో చేనేత ప్రదర్శన ప్రారంభం
- మంత్రి తుమ్మల నాగేశ్వర రావు వెల్లడి




## మనం నాటే మొక్క... భవిష్యత్ తరాలకు మేలు

చేనేత వస్త్రాలు వినియోగించాలి : మంత్రి పొన్నం ప్రభాకర్

హుస్నాబాద్, మొక్కలు నాటడం ద్వారా భవిష్యత్ తరాలకు ఎంతో మేలు




## రైతులు ఆందోళన చెందొద్దు

- కృష్ణా జలాల్లో రాష్ట్ర హక్కులను సాధించి తీరుతాం : మంత్రి జూపల్లి కృష్ణారావు




# నీట్ ప్రశ్నలు లీక్ చేసింది ఆ ముగ్గురే

చార్జ్‌షీట్‌లో సీబీఐ స్పష్టం 20 వేల పేజీల ఆధారాలు

ఢిల్లీలోని రౌజ్ అవెన్యూ కోర్టులో సమర్పించినట్టు వెల్లడి

ఎన్టీఏ విధి నిర్వహణలోనూ లోపాలున్నట్టు గుర్తించిన ఏసీబీ అధికారులు




# హైదరాబాద్‌లో భారీ బస్ టెర్మినల్ నిర్మాణం

● గాజులరామారంలో 100 ఎకరాల్లో ఏర్పాటు ● ట్రాఫిక్‌ను తగ్గించేందుకు ప్రభుత్వ ప్రణాళిక ● లోక్‌సభలో ధ్రువీకరించిన కేంద్రమంత్రి గడ్కరీ



**న్యూఢిల్లీ,ఆగస్టు 7 :** హైదరాబాద్ నగరంలో రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం దిశగా తెలంగాణ ప్రభుత్వం కీలక అడుగు వేసింది. నగర శివారులోని గాజులరామారంలో 100 ఎకరాల విస్తీర్ణంలో అత్యాధునిక బస్ టెర్మినల్ నిర్మాణానికి భూమి కేటాయించినట్లు కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ అధికారికంగా ప్రకటించారు. ఈ బస్ టెర్మినల్ నిర్మాణం పూర్తయితే నగరంలో ట్రాఫిక్ ఒత్తిడి గణనీయంగా తగ్గుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. లోక్‌సభలో ఎంపీలు చామల కిరణ్‌కుమార్ రెడ్డి, ఈటల రాజేందర్ అడిగిన ప్రశ్నకు కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ లిఖితపూర్వక సమాధానమిచ్చారు. జగద్గిరిగుట్ట సమీపంలో బస్ డిపో నిర్మాణం కోసం టీజీఎస్ఆర్టీసీ గతంలో హెచ్‌ఎంటీకి చెందిన స్థలాన్ని 99 ఏళ్ల పాటు లీజుకు కోరినట్లు తెలిపారు. అయితే, కేవలం 20 ఏళ్లకు మాత్రమే లీజుకు ఇవ్వగలమని, అదీ ఐదేళ్లకోసారి సమీక్షిస్తామని హెచ్‌ఎంటీ అధికారులు చెప్పారన్నారు. దీనికి అదనంగా ఏటా రూ.6 కోట్ల లైసెన్స్ మిగతా2లో...



## నేతన్న కడుపు కొడుతున్న కాంగ్రెస్ సర్కారు

బీజేపీ నిర్ణయాలతో చేనేత రంగానికి తీవ్ర అన్యాయం

5 శాతం జీఎస్టీని రాష్ట్ర ప్రభుత్వమే భరించాలి

చేనేత సంక్షేమ పథకాలను పునరుద్ధరించాలి

సీఎం రేవంత్‌రెడ్డికి కేటీఆర్ బహిరంగలేఖ

**హైదరాబాద్,ఆగస్టు 7 :** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం నేతన్నల కడుపు కొడుతున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) విమర్శించారు. ఈ మేరకు రాష్ట్రంలోని నేతన్నల సమస్యలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి శుక్రవారం ఆయన బహిరంగ లేఖ రాశారు. కేసీఆర్ హయాంలో అమలైన మిగతా2లో...

# చేనేత సంక్షేమం ప్రభుత్వ లక్ష్యం

**హైదరాబాద్,ఆగస్టు 7 :** తెలంగాణలో అధికారంలోకి రావడమే బీజేపీ చేనేత కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తుమ్మల నాగేశ్వరావు అన్నారు.

జాతీయ చేనేత దినోత్సవ వేడుకల్లో మంత్రి పాల్గొని ప్రసంగించారు. పీపుల్స్ ప్లాజాలో 100కు పైగా చేనేత స్టాల్స్ ప్రారంభించినట్లు తెలిపారు. ఆగస్టు 7 నుంచి 16 వరకు చేనేత వస్త్ర ప్రదర్శన కొనసాగుతుందన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ చేనేత పురస్కార గ్రహీతలను సత్కరిస్తామని చెప్పారు. చేనేత ఉత్పత్తులను కొనుగోలు చేసి నేతన్నలను ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. భారతీయ సంస్కృతి, వారసత్వానికి చేనేత ప్రతీకన్నారు. గద్వాల, పోచంపల్లి, నారాయణపేట చేనేతకు ప్రపంచస్థాయిలో గుర్తింపు ఉందని మంత్రి తెలిపారు. చేనేత కార్మికుల జియో ట్యాగింగ్‌లో తెలంగాణ అగ్రస్థానంలో ఉందన్నారు.

యువతకు ఆధునిక చేనేత నైపుణ్య శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. 'నేతన్న భరోసా' కింద ఏడాదికి రూ.18 వేల ఆర్థిక సాయం అందజేస్తున్నామని, 'నేతన్నకు భద్రత' పథకంలో రూ.5 లక్షల బీమా సౌకర్యాన్ని కల్పించినట్లు తెలిపారు. చేనేత రుణమాఫీకి రూ.49.27 కోట్లు విడుదల చేశామన్నారు. చేనేత రంగానికి మొత్తం రూ.980 కోట్లు ప్రభుత్వ విడుదల చేసినట్లు చెప్పారు. వేములవాడ యార్న్ డిపో ద్వారా 3096 మెట్రిక్ టన్నుల నూలు సరఫరా అవుతోందని అన్నారు. పెండింగ్‌లో ఉన్న చేనేత సహకార సంఘాల ఎన్నికల నిర్వహిస్తామన్నారు. రైతన్నకు, నేతన్నకు కాంగ్రెస్ ప్రభుత్వం సమాన ప్రాధాన్యం ఇస్తోందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

# నీట్ ప్రశ్నలు లీక్ చేసింది ఆ ముగ్గురే

**న్యూఢిల్లీ,ఆగస్టు 7 :** నీట్ యూజీ పేపర్ లీకేజీ ఘటన దేశవ్యాప్తంగా తీవ్ర దుమారం రేపిన విషయం విదితమే. పేపర్ లీకేజీకి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలనంటూ న్యూ ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద విద్యార్థులు చేసిన సుదీర్ఘ పోరాటం విజయాన్ని సాధించింది. ఎట్టకేలకు మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేశారు. అయితే 2026 నీట్ యూజీ పేపర్ ఎలా లీకైందన్న అంశంపై సీబీఐ ఛార్జ్‌షీట్ దాఖలు చేసింది. 94 పేజీలతో సీబీఐ ఓ నివేదికను తయారు చేసింది. సీబీఐ ఛార్జ్‌షీట్ వివరాల ప్రకారం ... ముగ్గురు సబ్జెక్టు నిపుణులు ప్రశ్నలను కంఠస్థం చేసి, చిట్టాల మీద రాసుకుని, బుక్స్‌లో సంబంధిత పేరాగ్రాఫ్‌లను మార్క్ చేసి మరీ పేపర్ లీకేజీకి పాల్పడ్డారు. **క్వశ్చన్ పేపర్ల తయారీ బృందంలో ఆ ముగ్గురు ....**నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీకి సంబంధించిన బృందంలోని ముగ్గురు సబ్జెక్ట్ నిపుణులు పేపర్ లీకేజీకి పాల్పడ్డారని సీబీఐ తెలిపింది. క్వశ్చన్ పేపర్లను తయారు చేసే బృందంలో ఆ ముగ్గురూ ఉన్నారనీ, పీవీ కులకర్ణి, మనీశ్ మాంధారే, మనీషా హవల్దార్.. అనే ముగ్గురు నీట్ యూజీ పేపర్ లీకేజీకి కారణమని ప్రాథమికంగా గుర్తించినట్టు తెలిపింది. కెమిస్ట్రీ సబ్జెక్టులో కులకర్ణి నిపుణుడు. వృక్ష శాస్త్రంలో మాంధారే, భౌతిక శాస్త్రంలో హవల్దార్ నిపుణులు. నీట్ పేపర్ లీకేజీ కేసులో ఇప్పటివరకు మొత్తం 13 మంది నిందితులను సీబీఐ అధికారులు అరెస్టు చేశారు. ఎన్టీఏ సెంటర్‌లో ప్రశ్నాపత్రాలను తయారు చేస్తున్న సమయంలో... ఈ ముగ్గురు నిందితులు ప్రశ్నలను కాపీ చేసి వాటిని చీటీలపై రాసుకున్నారనీ, కొన్ని ప్రశ్నలను ఎన్సీఈఆర్టీ బుక్స్‌లో ఉన్న పేరాగ్రాఫ్‌ల్లో మార్క్ చేసినట్టు సీబీఐ ఛార్జ్‌షీట్ ద్వారా వివరించింది. **డిజిటల్ వాడకుండా ...**ఆ ముగ్గురు నిందితులకు ఎన్టీఏలో క్వశ్చన్ సెట్టింగ్, ట్రాన్స్‌లేషన్ సెక్షన్లకు యాక్సెస్ ఉందని సీబీఐ ఛార్జ్‌షీట్ ద్వారా తెలిసింది. ఎన్టీఏ సెంటర్ నుంచి సేకరించిన సమాచారాన్ని నమ్మకమైన వ్యక్తులు, కోచింగ్ సెంటర్ల ద్వారా విద్యార్థులకు చేరేలా చేశారనీ, అయితే ఈ ప్రక్రియ డిజిటల్ విధానాలను వాడకుండా .. నిందితులు తప్పించుకునే ప్రయత్నం చేశారని తెలిపింది. ఆర్థికంగా లాభపడేందుకు, ట్యూషన్ విద్యార్థుల్లో సక్సెస్ రేటును పెంచేందుకు నిందితులు ఇలా చేశారని సీబీఐ పేర్కొన్నది. ప్రయివేటు కోచింగ్ సెషన్స్ సందర్భాల్లో లీక్ చేసిన ప్రశ్నలను విద్యార్థులతో రాయించారని, వాటికి సంబంధించిన ఆధారాలను సేకరించినట్టు కూడా సీబీఐ తన ఛార్జ్‌షీట్‌లో తెలిపింది. తేలికైన ప్రశ్నలను కంఠస్తం చేసి, ఆ తర్వాత తమ హోటల్ రూమ్‌లో వాటిని పేపర్‌పై రాసుకునేవారని ఛార్జ్‌షీట్‌లో సీబీఐ అధికారులు తెలిపారు. **అనేక బ్యాంక్ అకౌంట్లు, లాకర్లు, డీమాట్ అకౌంట్లు సీజ్ ..!** గత మే 12 వ తేదీన పేపర్ లీకేజీ కేసులో సీబీఐ ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. 72 మంది ఆఫీసర్లతో బృందాలను ఏర్పాటు చేసింది. 8 మంది సైబర్ ఫోరెన్సిక్ నిపుణులు కూడా సీబీఐ విచారణకు సహకరించారని తెలిపింది. మహారాష్ట్ర, రాజస్థాన్, హర్యానా, ఢిల్లీతో పాటు ఇతర రాష్ట్రాల్లోని 92 ప్రాంతాలలో సోదాలు చేపట్టారు. ఆ తనిఖీల్లో డిజిటల్, కమ్యూనికేషన్ డివైస్‌లు, డాక్యుమెంట్లను ఏసీబీ అధికారులు సీజ్ చేశారు. స్వాధీనం చేసుకున్న ఆధారాలకు చెందిన ఫోరెన్సిక్ ఇమేజింగ్ జరిగినట్లు సీబీఐ వెల్లడించింది. మే 13వ తేదీన ఈ కేసులో తొలి నిందితుడిని అరెస్టు చేశారు. కోచింగ్ సెంటర్లకు చెందిన ఇద్దరిని అరెస్టు చేశారు. డబ్బు లావాదేవీల కోణంలోనూ కూడా దర్యాప్తు చేపట్టారు. అనేక బ్యాంక్ అకౌంట్లు, బ్యాంక్ లాకర్లు, డీమాట్ అకౌంట్లను సీజ్ చేసినట్లు సీబీఐ తన రిపోర్టులో పేర్కొన్నది. **360 మంది సాక్షులు.. 13 మంది నిందితులు..** ఎన్టీఏ విధి నిర్వహణలోనూ లోపాలు ఉన్నట్టు ఏసీబీ అధికారులు గుర్తించామన్నారు. ఎన్టీఏ కేంద్రం వద్ద చెకింగ్ కానీ ఫ్రిస్కింగ్ కానీ సమర్థవంతంగా లేవని తెలిపారు. పీవీ కులకర్ణి ఈ కేసులో ఏ2 నిందితుడని, అతను మూడు సెట్ల ప్రశ్నాపత్రాలకు చెందిన ట్రాన్స్‌లేషన్ వర్క్ కూడా చేశారని తెలిపారు. మూడు రోజుల వ్యవధిలో అతను 135 ప్రశ్నలను ట్రాన్స్‌లేట్ చేశాడని తన ఛార్జ్‌షీట్‌లో సీబీఐ పేర్కొన్నది. 13 మంది నిందితుల్లో ముగ్గురు ఎన్టీఏ సబ్జెక్ట్ నిపుణులు, కోచింగ్ వ్యక్తులు, మధ్యవర్తులు, లాభపడిన విద్యార్థులు ఉన్నారని తెలిపింది. ఎన్టీఏలో పనిచేస్తున్న కొందరు తమ అధికారాన్ని వాడుకుని రహస్య సమాచారాన్ని సేకరించినట్టు గుర్తించామన్నారు. ఈ కేసుతో లింకున్న సుమారు 20 వేల పేజీల ఆధారాలను ఢిల్లీలోని రౌజ్ అవెన్యూ కోర్టులో సీబీఐ సమర్పించింది. విచారణలో భాగంగా 360 మంది సాక్ష్యులను పేర్కొన్నది. ప్రస్తుతం 13 మంది నిందితులు జుడిషియల్ కస్టడీలోనే ఉన్నారు.

# రైతులు ఆందోళన చెందొద్దు

**హైదరాబాద్,ఆగస్టు 7 :** ఉమ్మడి పాలమూరు జిల్లాలో పెండింగ్‌లో ఉన్న అన్ని సాగునీటి ప్రాజెక్టులను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేస్తుందనీ, పాలమూరురంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని వంద శాతం పూర్తి చేసి రైతులకు సాగునీరందిస్తామని మంత్రి జూపల్లి కృష్ణారావు హామీనిచ్చారు. ఉమ్మడి పాలమూరు జిల్లా సాగునీటి ప్రాజెక్టులపై బీఆర్ఎస్ నేతలు చేస్తున్న ఆరోపణలను ఆయన తీవ్రంగా ఖండించారు. ఎల్‌నినో ప్రభావంతో దేశవ్యాప్తంగా వర్షాభావ పరిస్థితులు నెలకొన్నా, సాగునీటి అధికారుల ప్రణాళిక మేరకే జూరాల, నెట్టెంపాడు, భీమా, కోయిల్‌సాగర్ ప్రాజెక్టులకు నీటి నిర్వహణ జరుగుతోందని స్పష్టం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి సొంత జిల్లాకు నీళ్లు ఇవ్వడం లేదంటూ బీఆర్ఎస్ చేస్తున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని, ప్రజలను తప్పుదోవ పట్టించి రాజకీయ లబ్ధి పొందేందుకే ఆ పార్టీ నేతలు ప్రాజెక్టుల వద్ద హంగామా చేస్తున్నారని పేర్కొన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లోని సచివాలయం మీడియా సెంటర్‌లో ఎమ్మెల్యేలు మధుసూదన్‌రెడ్డి, వీర్లపల్లి శంకర్, ఈఎన్సీ (జనరల్) రమేష్‌బాబు, సీఈ విజయభాస్కర్‌రెడ్డితో కలిసి మంత్రి మీడియాతో మాట్లాడారు. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాల కారణంగా జూరాలతో పాటు ఇతర ప్రాజెక్టులకు ఇన్‌ఫ్లో పెరుగుతోందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. పై నుంచి వస్తున్న నీటికి అనుగుణంగా సాగునీటి అధికారులు ప్రణాళిక ప్రకారం కిందికి విడుదల చేస్తున్నారని చెప్పారు. ఈ విషయం ముందే తెలిసిన బీఆర్ఎస్ నేతలు ప్రాజెక్టుల వద్ద హంగామా, డ్రామాలు చేస్తున్నారని దుయ్యబట్టారు. తమ ఒత్తిడితోనే అధికారులు నీటిని విడుదల చేశారంటూ ప్రచారం చేసుకుంటున్నారని విమర్శించారు. పాలమూరు బిడ్డ సీఎం రేవంత్‌రెడ్డి, ఆ జిల్లా అల్లుడు సాగునీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి రైతులకు నీరివ్వటం లేదంటూ గులాబీ పార్టీ నేతలు చేస్తున్న వ్యాఖ్యలు పూర్తిగా నిరాధారమన్నారు. రేవంత్, ఉత్తమ్ సారథ్యంలోనే ఉమ్మడి పాలమూరు జిల్లా సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసి తీరుతామని స్పష్టం చేశారు. కల్వకుర్తి, నెట్టెంపాడు, భీమా, కోయిల్‌సాగర్ ప్రాజెక్టులకు కాంగ్రెస్ హయాంలో మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి శ్రీకారం చుట్టారని గుర్తుచేశారు. లక్షల ఎకరాలకు సాగునీరందించే ఆ ప్రాజెక్టులను పదేండ్లపాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు.

## హైదరాబాద్‌లో భారీ బస్ టెర్మినల్ నిర్మాణం

(మొదటి పేజీ తరువాయి)

ఫీజు చెల్లించాలని షరతు విధించడంతో ఈ ప్రతిపాదనను టీజీఎస్ఆర్టీసీ తిరస్కరించిందని గడ్కరీ వివరించారు. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కుత్బుల్లాపూర్ మండలం గాజులరామారంలో హెచ్ఎంటీ భూములకు సమీపంలోనే 100 ఎకరాల స్థలాన్ని టీజీఎస్ఆర్టీసీకి కేటాయించిందని గడ్కరీ స్పష్టం చేశారు. ప్రస్తుతం జగద్గిరిగుట్ట మీదుగా 28 జిల్లా బస్సులు, 47 సిటీ బస్సులు రోజూ 404 ట్రిప్పులు నడుపుతున్నాయని, కొత్త డిపోతో ఈ ప్రాంతంలో రవాణా వ్యవస్థ మరింత మెరుగుపడుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రతిపాదిత గాజులరామారం డిపోను అత్యంత ఆధునికంగా తీర్చిదిద్దనున్నారు. ఇతర రాష్ట్రాలు, జిల్లాల నుంచి వచ్చే బస్సుల కోసం ప్రత్యేకంగా ఇంటర్ స్టేట్ బస్ టెర్మినల్, సిటీ బస్సుల కోసం మరో టెర్మినల్ ఏర్పాటు చేస్తారు. పర్యావరణ హితమైన రవాణాను ప్రోత్సహించేందుకు ఎలక్ట్రిక్ బస్సుల కోసం ప్రత్యేక ఛార్జింగ్ స్టేషన్‌ను కూడా నిర్మించనున్నారు. ఈ టెర్మినల్ అందుబాటులోకి వస్తే ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర వంటి రాష్ట్రాల నుంచి వచ్చే బస్సులు నగరం నడిబొడ్డుకు రాకుండా ఇక్కడి నుంచే తమ సర్వీసులను నడుపుతాయి. తద్వారా ఎంజీబీఎస్, జేబీఎస్ వంటి బస్టాండ్లపై ఒత్తిడి తగ్గి, నగరంలో ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించగలదని ప్రభుత్వం భావిస్తోంది.

# ఇంటింటికీ తాగునీటి విప్లవానికి దశాబ్ది

- మిషన్ భగీరథ దేశానికే ఆదర్శం
- ఫ్లోరోసిస్ రక్కసిని రూపుమాపిన వ్యవస్థ
- కాంగ్రెస్ నిర్లక్ష్యంతో నిర్వీర్యం : మాజీమంత్రి హరీశ్‌రావు



**హైదరాబాద్,ఆగస్టు 7 :** తెలంగాణలో ప్రతి ఇంటికీ సురక్షిత, స్వచ్ఛమైన తాగునీటిని అందించాలనే లక్ష్యంతో ప్రారంభమైన మిషన్ భగీరథ పథకం నేటితో పదేండ్లు పూర్తి చేసుకోవడం సంతోషకరమని బీఆర్ఎస్ఎల్పీ ఉపనేత, మాజీమంత్రి టి హరీశ్‌రావు తెలిపారు. తెలంగాణలో ఇంటింటికీ తాగునీటి విప్లవానికి దశాబ్ది కాలం పూర్తయ్యిందని ఎక్స్ వేదికగా శుక్రవారం వీడియోను షేర్ చేసి ఆనందం వ్యక్తం చేశారు. మిషన్ భగీరథ.. దేశానికే ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. తెలంగాణలో ఫ్లోరోసిస్ రక్కసిని రూపుమాపిన సుజల వ్యవస్థగా పేరుగాంచిందని వివరించారు. మాజీ సీఎం కేసీఆర్ దూరదృష్టితో రూపుదిద్దుకున్న మిషన్ భగీరథ కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంతో నిర్వీర్యమవుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. సరిగ్గా పదేండ్ల క్రితం ఇదే రోజు గొప్ప ఆలోచనతో ప్రారంభమైన ఈ పథకం ప్రజల తాగు నీటి కష్టాలకు శాశ్వత పరిష్కారం చూపిందని తెలిపారు. మిషన్ భగీరథ దేశవ్యాప్తంగా ప్రశంసలు అందుకున్న అతిపెద్ద తాగునీటి మౌలిక వసతుల ప్రాజెక్టుగా నిలిచిందని గుర్తు చేశారు. దేశానికి రోల్ మోడల్‌గా నిలిచి హర్ ఘర్ జల్ పథకం అయిందని పేర్కొన్నారు. మిషన్ భగీరథ ఒక పథకం కాదనీ, తెలంగాణ ప్రజల జీవితాలను మార్చిన మహత్తరమైన ప్రణాళిక అని వివరించారు.రాష్ట్రంలో ఏ ఇంట్లోనూ తాగునీటి కోసం ఇబ్బంది ఉండకూడదనీ, ఏ తల్లి కూడా బిందె పట్టుకుని కిలోమీటర్ల దూరం నడవకూడదనీ, ఏ గ్రామం కూడా వేసవిలో నీటి ఎద్దడి ఎదుర్కోకూడదనే సంకల్పంతో కేసీఆర్ ప్రభుత్వం ఈ బృహత్ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టిందని తెలిపారు.

# చిన్నతరహా పరిశ్రమలకు పెద్దపీట

(మొదటి పేజీ తరువాయి)

నిబంధనలను సవరించినట్లు కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ వెల్లడించారు. జైపూర్‌లో జరిగిన 'బ్రిక్స్' వాణిజ్య, పరిశ్రమల మంత్రుల సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ-కామర్స్ ద్వారా అంతర్జాతీయ లబ్ది: హ్యాండ్‌లూమ్స్, హస్తకళలు, టెక్స్‌టైల్స్, పాదరక్షలు, ఆహార ఉత్పత్తులను పెద్ద ఎత్తున ఈ-కామర్స్ వేదికల ద్వారా విదేశాలకు ఎగుమతి చేసేందుకు నిబంధనలను సరళీకృతం చేశారు. భారతదేశంలోని గ్రామీణ కళాకారులు, ఎంఎస్ఎంఈలు , రైతులకు ప్రపంచవ్యాప్తంగా అతిపెద్ద వినియోగదారుల మార్కెట్లను అందుబాటులోకి తేవడమే లక్ష్యమని అన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, క్వాంటమ్ కంప్యూటింగ్ వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి బ్రిక్స్ దేశాల్లో పెట్టుబడులు, కొత్త ఉద్యోగ అవకాశాలు సృష్టించడంపై విస్తృతంగా చర్చించినట్లు తెలిపారు. సభ్య దేశాల మధ్య వాణిజ్య ప్రక్రియను మరింత డిజిటలైజ్ చేయడం, కాగిత రహిత ప్రక్రియగా మార్చడం, ఓ÷ూఓఇలకు అవసరమైన ఆర్థిక సాయం వేగంగా అందించడంపై నిర్ణయాలు తీసుకున్నారు. కాగా, బ్రిక్స్ కూటమికి కామన్ కరెన్సీ ఏర్పాటు చేసే ఆలోచనకు భారతదేశం మద్దతు ఇవ్వడం లేదని ఈ సందర్భంగా పీయూష్ గోయల్ స్పష్టం చేశారు. జాతీయ చేనేత దినోత్సవం (ఆగస్టు 7) సందర్భంగా తీసుకున్న ఈ నిర్ణయం ఖాదీ, కుటీర పరిశ్రమలు, తోలు రంగానికి చెందిన కళాకారులకు ఎంతో మేలు చేస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# అమెరికాలో జన్మహక్కు పౌరసత్వం కఠినతరం

(మొదటి పేజీ తరువాయి)

కూడా న్యాయపరమైన సవాళ్లు ఎదురయ్యే అవకాశం ఉందని నిపుణులు భావిస్తున్నారు. మొదటి ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ ప్రకారం, కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో అమెరికాలో జన్మించిన పిల్లలకు పౌరసత్వం దక్కకుండా నిబంధనలు విధించారు. ఇద్దరు తల్లిదండ్రులు అమెరికా పౌరులు కానప్పుడు, వారిలో ఒకరిని 'శత్రు దేశస్థుడు'గా, అంటే విదేశీ ఉగ్రవాద సంస్థల్లో సభ్యుడిగా గుర్తిస్తే, వారి పిల్లలకు పౌరసత్వం వర్తించదు. దీంతోపాటు దౌత్యపరమైన మినహాయింపులు ఉన్న విదేశీ ప్రభుత్వ ఉద్యోగులు, కేవలం పౌరసత్వం కోసమే చేసుకున్న వాణిజ్య ఒప్పందాలు (కొన్ని సరోగసీ కేసులు), ఫెడరల్ చట్టం ద్వారా పౌరసత్వం కల్పించని యూఎస్ టెరిటరీలలో జన్మించిన వారికి కూడా ఈ నిబంధన వర్తిస్తుంది. ఇక, రెండో ఆదేశం పూర్తిగా 'బర్త్ టూరిజం'ను లక్ష్యంగా చేసుకుంది. కేవలం బిడ్డకు అమెరికా పౌరసత్వం ఇప్పించడం కోసమే దేశానికి వచ్చేవారిని అడ్డుకోవాలని ఈ ఉత్తర్వులో స్పష్టం చేశారు. ఇలాంటి వారికి వీసాలు నిరాకరించడం, అధికారిక అనుమతులు రద్దు చేయడం, దేశంలోకి ప్రవేశాన్ని నిరోధించడం వంటి కఠిన చర్యలు తీసుకోవాలని హోంల్యాండ్ సెక్యూరిటీ, విదేశాంగ శాఖలను ఆదేశించారు. కాగా, 14వ రాజ్యాంగ సవరణ కింద అమెరికాలో పుట్టిన దాదాపు ప్రతి ఒక్కరికీ పౌరసత్వం లభిస్తుందని జూన్ 30న 'ట్రంప్ వర్సెస్ బార్బరా' కేసులో సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. ఈ తీర్పు జన్మహక్కు పౌరసత్వాన్ని ఒక 'జోక్'గా మార్చిందని ట్రంప్ విమర్శించారు. అందుకే తమ ప్రభుత్వం 'కొన్ని సర్దుబాట్లు' చేస్తోందని వ్యాఖ్యానించారు. చారిత్రకంగా దౌత్యవేత్తలు, ఆక్రమణ దళాలకు చెందిన వారికి మాత్రమే ఈ నిబంధన నుంచి మినహాయింపులు ఉండేవి. ఇప్పుడు ట్రంప్ జారీ చేసిన ఈ కొత్త ఆదేశాలు సుప్రీంకోర్టు తీర్పులో పేర్కొన్న మినహాయింపుల పరిధిలోనే ఉన్నప్పటికీ, వాటి సరిహద్దులను పరీక్షించేలా ఉన్నాయని, ఇవి కూడా న్యాయస్థానంలో సవాలుకు గురయ్యే అవకాశం ఉందని విశ్లేషకులు అంటున్నారు.

# 10న 'సాగర్'లో వరుణయాగం

(మొదటి పేజీ తరువాయి)

11 హోమకుండాలలో ఈ యాగాన్ని నిర్వహించనున్నారు. యాగ పూర్ణాహుతి కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యక్షంగా పాల్గొననున్నారు. రాష్ట్ర శ్రేయస్సును కాంక్షిస్తూ ఈ మహా వరుణ యాగాన్ని నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నారని యాదగిరిగుట్ట దేవస్థానం పాలక మండలి చైర్మన్ తెలిపారు.

# తెలంగాణలో అధికారంలోకి రావడమే బీజేపీ లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా రాష్ట్రంలో బీజేపీ బలోపేతంపై కీలకంగా చర్చించారు. నియోజకవర్గాల వారీగా పార్టీ పరిస్థితిని సమీక్షించారు. సంస్థాగత విస్తరణ, భవిష్యత్ కార్యాచరణపైనా చర్చ జరిగింది. అనంతరం రాంచందర్ రావు మీడియాతో మాట్లాడారు. సందర్భంగా తెలంగాణ బీజేపీ చీఫ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో అధికారం కోసం రోడ్ మ్యాప్ సిద్ధం చేస్తున్నామని తెలిపారు. 937 మండలాల్లో పార్టీని బలోపేతం చేస్తున్నామని వెల్లడించారు. వచ్చే ఎన్నికల్లో తమ పార్టీదే గెలుపని, కచ్చితంగా అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేశారు. పశ్చిమ బెంగాల్ తరహాలో ఇక్కడా విజయం సాధించి అధికారం చేపడతామన్నారు. రాష్ట్రంలోని కీలక నేతలంతా బీజేపీలో చేరేందుకు సమయం కోసం వేచి చూస్తున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. తమ పార్టీ నేతల మధ్య విభేదాలు లేవని, భేదాభిప్రాయాలు మాత్రమే ఉన్నాయని రాంచందర్ రావు పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వంలో అవినీతి పెరిగిపోయిందని, కలిసి పోరాటం చేయాలని నితిన్ నబీన్ దిశానిర్దేశర చేశారని చెప్పుకొచ్చారు. అసెంబ్లీ సమావేశాల అనంతరం రాష్ట్ర బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలతో మరో సారి సమావేశం నిర్వహిస్తామని రాంచందర్ రావు తెలిపారు. ఇకపై ప్రతి మూడు నెలలకు ఒకసారి నితిన్ నబీన్.. రాష్ట్రానికి వస్తారని, ఇక్కడి నేతలతో సమావేశమై దిశానిర్దేశర చేస్తారన్నారు. ప్రజా సమస్యల విషయంలో రాష్ట్ర ప్రభుత్వంపై పోరాడుతామని ఈ సందర్భంగా ఆయన తేల్చి చెప్పారు. కాగా, ఈ సమావేశంలో సునీల్ బన్సల్, అభయ్ పాటిల్ వంటి నేతలు కూడా పాల్గొన్నారు.ద

# నేతన్న కడుపు కొడుతున్న కాంగ్రెస్ సర్కారు

(మొదటి పేజీ తరువాయి)

చేనేత సంక్షేమ పథకాలను వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. నేతన్నలకు ఎన్నికల్లో ఇచ్చిన ఒక్క హామీ అమలు కాలేదని తెలిపారు. చేనేత రంగం విషయంలో బీజేపీ-కాంగ్రెస్ వైఖరి ఒక్కటేనని విమర్శించారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా నేతన్నలకు భరోసా కల్పించాలని విజ్ఞప్తి చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ నిర్ణయాలతోనూ నేతన్నలకు తీవ్ర నష్టం జరుగుతున్నదని తెలిపారు. చేనేత రంగానికి కేంద్రం తీవ్ర అన్యాయం చేసిందని విమర్శించారు. ఆల్ ఇండియా హ్యాండ్లూమ్ బోర్డు, హ్యాండీక్రాఫ్ట్స్ బోర్డు, పవర్‌లూమ్ బోర్డులను రద్దు చేయడం, హౌస్ కమ్ వర్క్‌షెడ్ వంటి పథకాలను ఎత్తేయడం, చేనేత ఉత్పత్తులపై ఐదు శాతం జీఎస్టీ విధించడం వంటి నిర్ణయాలు చేనేత రంగాన్ని తీవ్రంగా దెబ్బతీశాయని పేర్కొన్నారు.

# మనం నాటే మొక్క... భవిష్యత్ తరాలకు మేలు

**హుస్నాబాద్,ఆగస్టు 7 :** మొక్కలు నాటడం ద్వారా భవిష్యత్ తరాలకు ఎంతో మేలు చేకూరుతుందని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శుక్రవారం సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో మార్కండేయ ఆలయంలో జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా డిగ్రీ కళాశాలలో నిర్వహించిన వన మహోత్సవంలో మంత్రి పాల్గొన్నారు. "చేనేత వస్త్రాలు ప్రోత్సహిస్తామని, చేనేత వస్త్రాలు ధరిస్తామని" జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ చేయించారు. ఇటీవల మరణించిన చేనేత కార్మికుడు అల్వాల రాములు కుటుంబానికి ప్రభుత్వం నుంచి రూ.5 లక్షల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. అతిథులకు శాలువాల కప్పే బదులు చేనేత కార్మికులు నేసే వస్త్రాలను వాడాలన్నారు. దీని వల్ల పర్యావరణానికి మేలు జరగడంతో పాటు నేతన్నకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు. ఇప్పటికే చేనేత వస్త్రాలు ఉపయోగించాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చామన్నారు. గతంలో చేనేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకునేవారని, మా ప్రభుత్వం తరుపున ఎప్పటికప్పుడు అండగా ఉంటూ ఉపాధి అవకాశాలు పెంచుతూ వారికి ఆర్థికంగా భరోసా ఇస్తున్నామన్నారు. ఆర్థిక పరమైన ఏ అంశాలు పెండింగ్‌లో లేకుండా రాష్ట్ర వ్యాప్తంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో చర్యలు తీసుకుంటున్నామన్నారు.

# భాగ్యనగరంలో మైక్రోసాఫ్ట్ భారీ అడుగు- సరికొత్త క్లౌడ్ డేటా సెంటర్ ప్రారంభం

హైదరాబాద్ :గ్లోబల్ టెక్నాలజీ మ్యాప్‌లో హైదరాబాద్ నగరం మరో అరుదైన మైలురాయిని అధిగమించింది. దేశీయంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ూ×), క్లౌడ్ సేవల డిమాండ్‌కు అనుగుణంగా ప్రముఖ సాఫ్ట్‌వేర్ దిగ్గజం 'మైక్రోసాఫ్ట్' నగరంలో తన సరికొత్త క్లౌడ్ డేటా సెంటర్ రీజియన్‌ను అధికారికంగా అందుబాటులోకి తెచ్చింది. భారతదేశంలో డిజిటల్ మౌలిక వసతులను మరింత విస్తరించే వ్యూహంలో భాగంగా ఏర్పాటు చేసిన ఈ కేంద్రంతో భాగ్యనగరం ఐటీ రంగంలో తన స్థానాన్ని మరింత బలోపేతం చేసుకుంది.మైక్రోసాఫ్ట్ అధికారిక బ్లాగ్ ప్రకారం, కంపెనీ తన 'ఇండియా సౌత్ సెంట్రల్' క్లౌడ్ రీజియన్‌ను గురువారం, ఆగస్టు 6, 2026న పూర్తిగా కార్యాచరణలోకి తీసుకొచ్చింది. దీంతో భారతదేశంలో మైక్రోసాఫ్ట్ క్లౌడ్ రీజియన్‌ల మొత్తం సంఖ్య నాలుగుకు చేరింది.దేశంలోనే అతిపెద్ద హైపర్‌స్కేల్ క్లౌడ్ నెట్‌వర్క్: హైదరాబాద్ కంటే ముందు మైక్రోసాఫ్ట్ సంస్థ పుణె, చెన్నై, ముంబయి నగరాలలో క్లౌడ్




రీజియన్లను ఏర్పాటు చేసింది. ఇవే కాకుండా, ప్రముఖ టెలికాం సంస్థ జియో (జీఅశీ) భాగస్వామ్యంతో 'జియో ఇండియా వెస్ట్', 'ఇండియా సెంట్రల్' పేరుతో మరో రెండు డేటా సెంటర్లను కూడా మైక్రోసాఫ్ట్ నిర్వహిస్తోంది. ఈ తాజా విస్తరణతో భారతదేశంలో అత్యంత భారీ హైపర్‌స్కేల్ క్లౌడ్ నెట్‌వర్క్ కలిగిన సంస్థగా మైక్రోసాఫ్ట్ అగ్రస్థానంలో నిలిచింది.స రికొత్త డేటా సెంటర్ ప్రత్యేకతలు:మూడు అవైలబిలిటీ జోన్లు: హైదరాబాద్‌లో అందుబాటులోకి వచ్చిన ఈ సరికొత్త డేటా సెంటర్‌ను మూడు ప్రత్యేకమైన 'అవైలబిలిటీ జోన్ల'తో నిర్మించారు. భారతదేశ నియమ నిబంధనలుభూకంప మండల మార్గదర్శ కాలకు అనుగుణంగా భారీ, సంక్లిష్టమైన వర్క్‌లోడ్‌లను నిర్వహించేలా దీనిని డిజైన్ చేశారు.జీరో-వాటర్ కూలింగ్ టెక్నాలజీ: ఈ డేటా సెంటర్ అత్యంత ప్రత్యేకత ఏంటంటే, ఇది 'జీరో-వాటర్ కూలింగ్' సాంకేతికతపై పనిచేస్తుంది. అంటే ఈ భారీ సర్వర్లను చల్లబరచడానికి () ఎలాంటి నీటి అవసరం ఉండదు. భారతదేశంలో ఇలాంటి పర్యావరణ అనుకూల సాంకేతికతతో డేటా సెంటర్‌ను నిర్మించడం ద్వారా పర్యావరణ పరిరక్షణ పట్ల మైక్రోసాఫ్ట్‌కు ఉన్న నిబద్ధత స్పష్టమవుతోంది. రూ. 1.70 లక్షల కోట్ల పెట్టుబడి ప్రణాళికలో భాగం: ఈ ప్రారంభోత్సవం సందర్భంగా మైక్రోసాఫ్ట్ ఇండియా, సౌత్ ఆసియా ప్రెసిడెంట్ పునీత్ చందోక్ మాట్లాడుతూ.. "డేటా, నిర్ణయాలకు అత్యంత సమీపంలో ఉండే విశ్వసనీయమైన మౌలిక వసతులు మాత్రమే కంపెనీలను సాధారణ ూ× ప్రయోగాల స్థాయి నుంచి వాస్తవ వ్యాపార వృద్ధి వైపు నడిపించగలవు" అని పేర్కొన్నారు.భారతదేశంలో క్లౌడ్, ఏఐ (మౌలిక వసతుల కల్పన కోసం మైక్రోసాఫ్ట్ ప్రకటించిన మొత్తం 20.5 బిలియన్ డాలర్ల (సుమారు రూ. 1,72,000 కోట్లు) పెట్టుబడి ప్రణాళికలో భాగంగానే ఈ హైదరాబాద్ ప్రారంభించినట్లు సంస్థ వెల్లడించింది.

# సంపాదన వ్యామోహంలో మానవసంబంధాలు ఓడిపోతున్నాయి..

## - బతికి ఉన్నప్పుడు కంటపడని కన్నప్రేమ.. కన్నుమూశాక వీడియో కాల్ దర్శనం! ఎటు పోతోంది ఈ సమాజం?!

హరియాణా:రెక్కలు ముక్కలు చేసుకుని పెంచి పెద్ద చేసిన కన్నప్రేమ పట్ల ఆప్యాయత, బాధ్యతలు ఏమైపోతున్నాయి? నేటి సమాజంలో యంత్రాల్లా మారుతున్న మానవ సంబంధాలు, మంటగలిసిపోతున్న నైతిక విలువలకు ఈ దృశ్యమే ప్రత్యక్ష నిదర్శనం.హరియాణాలోని సోనిపట్‌కు చెందిన ఒకప్పటి ప్రముఖ వ్యాపారవేత్త జీవిత చరమాంకంలో ఒంటరితనంతో కుమిలిపోతూ వృద్ధాశ్రమంలో తుదిశ్వాస విడిచారు. ఆస్తులు, అంతస్తులు సంపాదించినా, పిల్లలను ఉన్నత స్థితిలో నిలబెట్టినా.. ఆయన చివరి ప్రయాణంలో మిగిలింది మాత్రం అనాథ శవంగా మారిన వేదనే. కుమార్తెలు కన్నతండ్రి కన్నుమూసినా కడసారి చూపుకైనా రాలేకపోయారు. ఆఖరికి అంత్యక్రియలను కూడా మొబైల్ ఫోన్‌లో వీడియో కాల్ ద్వారా వీక్షిస్తూ సరిపెట్టుకున్నారు. తండ్రి చివరి కార్యాల ఖర్చుల కోసం కేవలం రూ.5,100 పంపి తమ బాధ్యత తీరిపోయిందనుకున్నారు. మిమ్మల్ని ఈ లోకంలోకి తెచ్చి, మీ భవిష్యత్తు కోసం తమ జీవితాలనే ధారపోసిన కన్నతండ్రి ఆఖరి ప్రయాణంలో తోడుగా నిలబడలేని ఈ విలాసవంతమైన, వ్యాపారాత్మక బతుకులు ఎందుకు? కోట్లు సంపాదించినా, ఉన్నత హోదాల్లో స్థిరపడినా కన్నవారి రుణం తీర్చుకోలేని చదువులు, సంస్కారం ఏ పాటివి? చివరి క్షణాల్లో సాంకేతికత అందించే డిజిటల్ స్క్రీన్లు, ఆన్‌లైన్ మనీ ట్రాన్స్‌ఫర్‌లు కన్నపేగు అనుబంధానికి ప్రత్యామ్నాయం కాగలవా?తల్లిదండ్రులు బతికున్నప్పుడు వారిని గుండెల్లో పెట్టుకుని ఆదరించడం, వారి ఆఖరి ఘడియల్లో తోడుగా నిలవడం పిల్లలుగా ప్రాథమిక ధర్మం. కన్నవారిని వృద్ధాశ్రమాలకు పరిమితం చేయడం, వారి మరణాన్ని కూడా వీడియో కాల్స్ ద్వారా చూస్తూ మమకారాలను తెంచేసుకోవడం అత్యంత శోచనీయం. మానవత్వానికే మచ్చ తెచ్చే ఇలాంటి సంస్కృతి మారాలి.

# రెండో రోజుకు ఉదయ్ కృష్ణారెడ్డి కస్టడీ విచారణ.. ఐఫోన్‌పై లోతుగా దర్యాప్తు

హైదరాబాద్, ఆగస్టు 7: మహిళా ట్రైనీ ఐపీఎస్‌పై లైంగికంగా వేధింపుల కేసులో ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కృష్ణారెడ్డి కస్టడీ విచారణ రెండో రోజు కొనసాగుతోంది. అత్తాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఉమెన్ సేఫ్టీ వింగ్ అధికారులు ఉదయ్‌ను ప్రశ్నిస్తున్నారు. లైంగిక వేధింపులు, హత్యాయత్నం కేసులో ఉదయ్‌ను హైదరాబాద్ సీపీ సజ్జనార్ స్వయంగా విచారించారు. ట్రైనీ మహిళా ఐపీఎస్‌తో పరిచయం, ఉదయ్ ఐ ఫోన్, బెదిరించిన కత్తి ఎక్కడ, సాక్ష్యాలు ఎందుకు దాచిపెడుతున్నావంటూ నగర సీపీ



ప్రశ్నించినట్లు తెలుస్తోంది. ఐఫోన్‌పై ఉదయ్ కృష్ణారెడ్డిని దర్యాప్తు బృందం లోతుగా ప్రశ్నిస్తున్నట్లు సమాచారం.అయితే విచారణలో భాగంగా ఉదయ్ కృష్ణారెడ్డి.. కొన్ని ప్రశ్నలకు సమాధానాలు దాటవేసినట్లు తెలుస్తోంది. అంతేకాకుండా, ఉదయ్ మేనమామ, తమ్ముడిని కూడా దర్యాప్తు బృందం ప్రశ్నిస్తోంది. మరో మహిళను కూడా వేధించాడన్న ఆరోపణలపై పోలీసులు దృష్టి సారించారు. ఆధారాలను ముందు ఉంచి మరీ ఉదయ్ కృష్ణారెడ్డిని దర్యాప్తు బృందం ప్రశ్నిస్తోంది. ఉదయ్‌ను రెండు రోజుల పాటు కస్టడీకి కోర్టు అనుమతిచ్చిన విషయం తెలిసిందే. ఈరోజు సాయంత్రం 5:30 గంటలకు ఉదయ్ కృష్ణారెడ్డి కస్టడీ విచారణ ముగియనుంది.

# శిక్ష విధిస్తే జీవితకాలం జైలులోనే : సందీప్ సుల్తానియాపై హైకోర్టు కీలక వ్యాఖ్యలు

హైదరాబాద్ :కోర్టు ధిక్కరణ పిటిషన్ విచారణకు హాజరైన ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియాపై న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. సందీప్ కుమార్ సుల్తానియాపై ఎన్నో కోర్టు ధిక్కరణ పిటిషన్లు ఉన్నాయని, శిక్ష విధిస్తే జీవితకాలం జైలులోనే ఉండాల్సి వస్తుందని జస్టిస్ నగేష్ భీమపాక సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వం తప్పుల వల్ల ఉన్నతాధి కారులు కోర్టు ధిక్కరణ పిటిషన్లు ఎదుర్కోవాల్సి వస్తోందని అన్నారు.ఆర్థిక శాఖ ముఖ్యకార్యద ర్శిని అరెస్టు చేసి తీసుకురండి : కంటోన్మెంట్ బోర్డుకు రూ.33 కోట్లు చెల్లించకపోవడంతో కోర్టు ధిక్కరణ పిటిషన్ బోర్డు సభ్యుడు రామకృష్ణ గతంలో హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశాడు. దీంతో విచారణ చేపట్టిన హైకోర్టు జులై 10న విచారణకు హాజరుకావాలని సందీప్ కుమార్




సుల్తానియాకు ఆదేశాలు ఇచ్చింది. అంతే కాకుండా బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది. ఈ క్రమంలో గత నెల విచారణకు సందీప్ గైర్హాజరవడమే కాకుండా అఫిడవిట్ దాఖలు చేయకపోవడంతో తాజాగా బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది. ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శిని అరెస్టు చేసి కోర్టుకు తీసుకురావాలని హైదరాబాద్ సీపీని ఆదేశించిం ది. లేదు కోర్టుకు తానే హాజరవుతానంటే రూ.5 వేల పూచీకత్తు తీసుకోవాలని న్యాయస్థానం సూచించింది. నిజమైన అర్హులకు మాత్రమే అందాలి : ఈ పరిణామాల నేపథ్యంలో ఇవాళ కోర్టు విచారణకు సందీప్ కుమార్ సుల్తానియా హాజరయ్యారు. కేసు విచారణ సమయంలో జస్టిస్ నగేష్ భీమపాక కీలక వ్యాఖ్యలు చేశారు. సందీప్ కుమార్ సుల్తానియాపై ఎన్నో కోర్టు ధిక్కరణ పిటిషన్లు ఉన్నాయని, శిక్ష విధిస్తే జీవితకాలం జైలులోనే ఉండాల్సి వస్తుందని అన్నారు. అధికారులను హైకోర్టుకు పిలిపించడం బాధగానే ఉందని పేర్కొన్నారు. రైతుబంధు మంచి పథకమైనా కోటీశ్వరులు కూడా దీంతో లబ్ధి పొందుతున్నారని, ప్రభుత్వ పథకాలు ఎప్పుడైనా నిజమైన అర్హుథు మంచి పథకమైనా కోటీశ్వరులు కూడా లకు మాత్రమే అందాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఎందరో అనర్హులు ఉచిత పథకాలను పొందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

# ఆహారకల్తీ ముఠాలపై కూంబింగ్‌లా ఆపరేషన్స్ చేస్తాం

హైదరాబాద్ : రాత్రి వేళల్లో పోలీసులు తమ పరిధిలో ఎలాంటి నేరాలు జరగకుండా చూడగలిగితే విజయం సాధించినట్లేనని డీజీపీ సీవీ ఆనంద్ పేర్కొన్నారు. టెక్నాలజీని ఎంత వాడుతున్నా బేసిక్ పోలీసింగ్?ను ఎట్టి పరిస్థితుల్లో మరువకూడదని అధికారులకు, సిబ్బందికి నిత్యం సూచిస్తున్నట్లు తెలిపారు. సాధారణ నేరాల్లో కోల్పోయే నగదు కంటే సైబర్ నేరాల్లో ఎక్కువ మొత్తంలో అమాయక ప్రజలు నష్టపోతున్నట్లు వెల్లడించారు. ఈ మేరకు ఈటీవీ భారత్ ఇంటర్వ్యూలో పలు విషయాలను పంచుకున్నారు.చిన్నారులకు చాకెట్ల రూపంలో డ్రగ్స్ విక్రయిస్తున్న ఘటనలపై ఆవేదన వ్యక్తం చేసిన డీజీపీ మత్తు మహమ్మారిని కూకటి వేళ్లతో పెకలించేందుకు తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. తెలంగాణలో మావో యిస్టు కార్యకలాపాలు పూర్తిగా తగ్గిపోవడంతో కేంద్ర ప్రభుత్వం సూచనల మేరకే పలువురికి బుల్లెట్ ప్రూఫ్ వాహనాలతో పాటు సెక్యూరిటీని కూడా తగ్గించినట్లు చెప్పారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న



పరిస్థితులు, అధునాతన పోలీసింగ్, ట్రాఫిక్ బ్యూరో ఏర్పాటు తదితర అంశాలపై చేపట్టబోయే స్పష్టతనిచ్చారు.ఆహారకల్తీ నియంత్రణకు 100 మంది పోలీసులతో ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగాన్ని ఏర్పాటు చేయబోతున్నట్లు డీజీపీ ఆనంద్ వెల్లడించారు. రాబోయే 15 ఏళ్లకు అనుగుణంగా పోలీసింగ్‌లో సమూల మార్పులకు కార్యాచరణ రూపొందిస్తున్నట్లు తెలిపారు. సైబర్‌నేరాలు, మాదకద్రవ్యాలు, ఆహారకల్తీ, ట్రాఫిక్ సమస్యల నియంత్రణకు అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్నట్లు తెలిపారు. త్వరలోనే తెలంగాణ పోలీస్ మాన్యువల్‌ను ఆవిష్కరి ంచనున్నట్లు ప్రకటిం చారు.ప్రశ్న: 100 రోజుల్లో మీరు గుర్తించిన అంశాలు ఏంటి, భవిష్యత్తు కార్యాచరణ ఎలా చేయబోతున్నారు?జవాబు : ఇంతకు ముందు హైదరాబాద్ సీపీగా, హోంశాఖ చీఫ్? సెక్రటరీగా, ఏసీబీ, విజిలెన్స్ డీజీగా పనిచేసినప్పటి నుంచీ చాలా అవగాహన పెంచుకున్నా. గత 30 ఏళ్లలో మావోయిస్టుల ప్రాబల్యంతో పోలీస్‌శాఖ ఒక రకమైన మార్గంలో పయనించింది. ఇప్పుడా పరిస్థితి లేకపోవడంతో పూర్తిగా వేరే దిశలో నడిపించాల్సిన పరిస్థితులు వచ్చాయి. గడచిన 100 రోజుల్లో రివ్యూలు, పర్యటనల్లో ఇదే విషయమై అధికారులకు దిశానిర్దేశం చేశా. ప్రస్తుతం మాదకద్రవ్యాలు, సైబర్ క్రైమ్స్, ఆహారకల్తీ, ట్రాఫిక్ సమస్యల్ని కంట్రోల్ చేయాల్సిన అవసరం ఉంది. విజిలెన్స్, ఏసీబీలను బలోపేతం చేయాలని గవర్నమెంట్ భావిస్తోంది. పోలీస్‌శాఖలో 93 వేల మంది సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. గ్రేహౌండ్స్, ఆక్టోపస్‌ల నుంచి సిబ్బందిని వెనక్కి తీసుకుని ట్రాఫిక్ తదితర విభాగాలకు కేటాయిస్తున్నాం. ఏఐ ఆధారిత టెక్నాలజీని విస్తృతం చేసేందుకు టీ-స్పార్క్‌ను ఏర్పాటు చేశాం.ప్రశ్న: యువతలో అలజడి పెరుగుతున్నట్లు ఇటీవలి ఉదంతాలు నిరూపిస్తున్నాయి. మీరేం చేయబోతున్నారు. ?జవాబు : నిరుద్యోగ సమస్య, అవినీతి తీవ్రమైతే యువతలో అలజడి పెరుగుతుంది. చిన్నచిన్న నేరాలకు పాల్పడుతున్న యువతను విచారిస్తున్న క్రమంలో వారి భావాలు బయటపడుతున్నాయి. ఇటీవలే దిల్లీలో జంతర్‌మంతర్ వద్ద ఉద్యమం యువత మనోభావాలను వెల్లడించింది. ఈ నేపథ్యంలోనే సామాజిక మాధ్యమాల్లో పోస్టులపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తున్నాం. ఏఐ ఆధారిత ఎనలిటిక్స్ ద్వారా యువత భావాల్ని గుర్తించేందుకు ప్రత్యేక విభాగాన్ని తీర్చిదిద్దుతున్నాం. వాటిని ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి నివేదిస్తాం.

# ప్రైవేటు పాఠశాలల్లో ఫీజు వివరాలను బహిరంగంగా ప్రదర్శించాల్సిందే

హైదరాబాద్, ఆగస్టు 7: రాష్ట్రంలోని ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజులకు సంబంధించి విద్యాశాఖ డైరెక్టర్ ఈ. నవీన్ నికోలస్, ఐఏఎస్ కీలక ఆదేశాలు జారీ చేశారు. 2026--27 విద్యా సంవత్సరానికి సంబంధించిన ఫీజు వివరాలను అన్ని ప్రైవేట్ పాఠశాలలు తప్పనిసరిగా బహిరంగంగా ప్రదర్శించాలని స్పష్టం చేశారు. నోటీస్ బోర్డుపై తరగతి వారీగా ఫీజు వివరాలను ప్రదర్శించాల్సి ఉంటుందని, అలాగే పాఠశాల అధికారిక వెబ్‌సైట్‌లో కూడా పూర్తి ఫీజు వివరాలను



అప్‌లోడ్ చేయాలని సూచించారు. పోర్టల్‌లో ఫీజు వివరాలను నమోదు చేయడం తప్పనిసరి అని స్పష్టం చేశారు.ఫీజుల నిర్ణయానికి సంబంధించిన అన్ని పత్రాలను కూడా పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలని విద్యాశాఖ డైరెక్టర్ ఆదేశించారు. గవర్నింగ్ బాడీ సభ్యుల సంతకాలతో కూడిన ఫీజు నిర్ణయ పత్రాలను సమర్పించడం తప్పనిసరి అని తెలిపారు. +.ా.వీం.చీశీ.1 రూల్ 16, 18 ప్రకారం ఫీజు నిర్ణయ పత్రాలు సమర్పించాలని వెల్లడించారు. ఫీజు వివరాలను నోటీస్ బోర్డు, వెబ్‌సైట్ లేదా పోర్టల్‌లో ప్రదర్శించని పాఠశాలలకు షోకాజ్ నోటీసులు జారీ చేయనున్నట్లు హెచ్చరించారు. +.ా.వీం.చీశీ.1లోని రూల్ 11 ప్రకారం నిబంధనలు ఉల్లంఘించిన పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకుంటామని విద్యాశాఖ స్పష్టం చేసింది. ఈ ఆదేశాల అమలును జిల్లా విద్యాశాఖ అధికారులు(డీఈవోలు), ప్రాంతీయ సంయుక్త విద్యాశాఖ అధికారులు(ఆర్జేడీలు) పర్యవేక్షించాలని విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్ ఆదేశించారు.

# మందు బాబులకు షాక్. ఆ రోజు వైన్ షాపులు బంద్

హైదరాబాద్: మందుబాబులకు సైబరాబాద్ పోలీస్ కమిషనర్ రమేశ్ షాక్ ఇచ్చారు. బోనాల పండుగ సందర్భంగా ఆగస్టు 9న మద్యం దుకాణాలను మూసివేయాలని నిర్ణయం తీసుకున్నారు. ఆ రోజు ఉదయం 10 నుంచి రాత్రి 10 గంటల వరకు వైన్ షాపులు, కల్లు దుకాణాలు, బార్లు మూసివేయాలని సీపీ రమేశ్ కీలక ఆదేశాలు జారీ చేశారు.కూకట్‌పల్లి, అల్లాపూర్, రాయదుర్గం, జీడిమెట్ల, మేడ్చల్, చందానగర్ పోలీస్ స్టేషన్ల పరిధిలో ఈ ఆదేశాలు అమల్లో ఉంటాయని సీపీ రమేశ్ పేర్కొన్నారు. రెస్టారెంట్లకు




అనుబంధంగా ఉన్న బార్లకూ ఈ ఆదేశాలు వర్తిస్తాయని ఆయన తెలిపారు. అయితే స్టార్ హోటళ్లలోని బార్లు, రిజిస్టర్డ్ క్లబ్‌లలోని బార్లకు మినహాయింపు ఉంటుందని వెల్లడించారు. ప్రజా శాంతి, భద్రత దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. బోనాల వేడుకలు ప్రశాంతంగా జరిగేందుకు ముందస్తు చర్యల్లో భాగంగా ఈ ఉత్తర్వులు జారీ చేసినట్లు సీపీ రమేశ్ పేర్కొన్నారు.

# గతేడాదితో పోలిస్తే డెంగీ, మలేరియా కేసులు తక్కువే

హైదరాబాద్ : రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న వర్షాలతో వాతావరణంలో మార్పులు వచ్చి సీజనల్ వ్యాధులు చుట్టుముడుతున్నాయి. గాంధీ, ఫీవర్ ఆస్పత్రి సహా రాష్ట్రంలోని పలు ఆస్పత్రులకు రోగులు క్యూ కడుతున్నారు. అయితే గతేడాది ఇదే సమయంతో పోలిస్తే ఈసారి డెంగీ, మలేరియా లాంటి వ్యాధులు కాస్త తగ్గుముఖం పట్టాయంటున్నారు డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ డాక్టర్ రవీంద్రనాయక్. మారుమూల ప్రాంతాల్లోని వారికి సైతం నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకున్నామంటున్న డాక్టర్ రవీంద్ర నాయక్?తో ఈటీవీ భారత్? ప్రత్యేక ముఖాముఖి.ప్రశ్న : సీజనల్ వ్యాధుల పట్ల ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోబోతోం దిజవాబు : ప్రస్తుతం అన్ని జిల్లాల్లో ఫీవర్? సర్వే జరుగుతోంది. వీటి ఆధారంగా ఎక్కువగా ఎలాంటి కేసులు నమోదవుతున్నాయో వాటి లక్షణాలను బట్టి మళ్లీ వైద్య పరీక్షలు నిర్వహిస్తాం. పలు జిల్లాల్లో ఫస్ట్? రౌండ్ ఫీవర్ సర్వే కూడా పూర్తయ్యింది.



గతేడాదితో పోలిస్తే ఈ సంవత్సరం డెంగీ, మలేరియా వ్యాధులు తగ్గుముఖం పట్టాయి. ప్రస్తుతం ఫీవర్ సర్వేలోని వీటి గణాంకాలు కూడా తక్కువగానే ఉన్నాయి.ప్రశ్న : పీహెచ్‌సీల్లో మందులు అందుబాటులో లేవని వినిపిస్తోంది. దీని గురించి మీరేం చెబుతారుజవాబు : మొత్తం 339 రకాల మందులు పీహెచ్‌సీల్లో అందుబాటులో ఉంచుతాం. ఇటీవలే ఈ సంఖ్యను 370కి పెంచారు. ఇందులో మూవింగ్ డ్రగ్స్ 140 నుంచి 185 వరకు ఉంటాయి. మందులు అయిపోతున్న కొద్దీ ముందుగానే 'ఈ- ఔషధీ' ద్వారా సమకూర్చే వెసులుబాటు కూడా ఉంది. ప్రస్తుతం రాష్ట్రంలో ఎక్కడా మందుల కొరత లేదు. అందుకు తగు జాగ్రత్తలు తీసుకుంటున్నాం.ప్రశ్న : రవాణా సదుపాయం లేని అటవీ ప్రాంతాల్లోని ప్రజల కోసం బైక్ అంబులెన్స్? వంటి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారా?జవాబు : బైక్? అంబులెన్స్ అనేది వాహనాలు వెళ్లడానికి వీల్లేని సందర్భాల్లో మాత్రమ అవసరమవుతుంది. ప్రస్తుతం సాధారణంగా అన్ని పీహెచ్?సీల్లో నిర్దిష్ట ప్రాంతానికి ఒక 108 అంబులెన్స్ సదుపాయం ఉంది. ఆ ప్రాంతాల్లోని ప్రజలు ఏఎన్ఎమ్, ఆశావర్కర్ల సహాయంతో ఆసుపత్రికి వెళ్లొచ్చు. ఒకవేళ బైక్ అంబులెన్స్ అవసరం వస్తే ఆ ఏర్పాట్లు చేస్తాం.ప్రశ్న : పీహెచ్‌సీ, ఏరియా ఆసుపత్రుల్లో వైద్య పరీక్షలు చేయించుకుంటే రిపోర్టు సమర్పించడం లేదని ఆరోపణలు వస్తున్నాయి. దీనిపై మీ స్పందన ఏంటిజవాబు : అన్ని పీహెచ్‌సీల్లో ల్యాబ్ టెక్నీషియన్స్ ఉన్నారు. వీరు వైద్య పరీక్షల ఫలితాలను వెంటనే రిపోర్టు ఇస్తారు. ఒకవేళ అక్కడ పరీక్ష చేయలేక 'టీ-డయాగ్నోస్టిక్'కు పంపించినప్పుడు మాత్రమే రిపోర్టు కోసం కొంత సమయం పడుతుంది.ప్రశ్న : సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండేందుకు ప్రజలకు మీరిచ్చే సూచనలేంటిజవాబు : ఈ వర్షాకాలంలో ముఖ్యంగా వ్యక్తిగతంగా, ఇంట్లో, పరిసరప్రాంత ా ల్లో పరిశుభ్రత పాటించాలి. కాచి చల్లార్చిన నీరు తాగాలి. గాలిలో తేమ అధికంగా ఉండటంతో చల్లారిన ఆహార పదార్థాలపై త్వరగా క్రిములు చేరే అవకాశం ఉంటుంది. అందుకే సాధ్యమైనంత వరకు వేడి ఆహారాన్ని తీసుకోవాలి. డెంగీ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలకుండా దోమల ఉద్ధృతిని కట్టడి చేసేందుకు నీటిని నిల్వ ఉంచరాదు. ఏదైనా పాత్రలు, ట్యాంకుల్లోగానీ వారం రోజులపాటు నీటిని అలాగే ఉంచడంతో లార్వా విడుదలై దోమలు పెరుగుతాయి. అందుకే తరచూ చేతులు కడుక్కోవాలి.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## ఏపీ ప్రతిష్ఠకు తగ్గట్టుగా దసరా ఉత్సవాలు.



**విజయవాడ, ఆగస్టు 7:** విజయవాడలోని శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్లను మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న మంత్రి ఆనంకు ఆలయ మర్యాదలతో ఈవో, ఆలయ చైర్మన్, అధికారులు, అర్చకులు ఘన స్వాగతం పలికారు. ఆపై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనానతరం వేద పండితుల ఆశీర్వచనం, తీర్థ ప్రసాదాలను మంత్రి స్వీకరించారు. తరువాత ఆలయంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. దసరా శరన్నవ రాత్రి మహోత్సవాల ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అధికారులను ఆదేశించారు. క్యూలైన్లు, తాగునీరు, పారిశుద్ధ్యం, వైద్య సేవలు, భద్రతా ఏర్పాట్లపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని మంత్రి సూచించారు. వీఐపీ దర్శనాలతోపాటు సాధారణ భక్తుల దర్శనాలు కూడా సజావుగా కొనసాగేలా ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. ట్రాఫిక్ నిర్వహణ, పార్కింగ్, షటిల్ సర్వీసులు, అత్యవసర సేవలను ముందుగానే సిద్ధం చేయాలని సూచనలు చేశారు. ఆలయ పరిసరాల్లో పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. ఆలయ మాస్టర్ ప్లాన్ పనులను వేగవంతం చేసి నిర్ణీత గడువులో పూర్తి చేయాలని స్పష్టం చేశారు .అభివృద్ధి పనుల్లో నాణ్యత విషయంలో రాజీపడొద్దని అధికారులకు మంత్రి స్పష్టమైన సూచనలు చేశారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. దసరా ఉత్సవాలను రాష్ట్ర ప్రతిష్ఠకు తగ్గట్టుగా అత్యంత వైభవంగా నిర్వహించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వం.. ఆలయాల అభివృద్ధి, భక్తుల సంక్షేమానికి కట్టుబడి ఉంది మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి స్పష్టం చేశారు.

# పోలవరం నిర్మాణంపై కేంద్రం కీలక ప్రకటన - 45.72 మీటర్ల ఎత్తు వరకూ సివిల్ పనులు

ఆంధ్రప్రదేశ్ జీవనాడి పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులపై కేంద్ర ప్రభుత్వం కీలక విషయాలు వెల్లడించింది. పోలవరం తొలి దశ కింద కేంద్రం ఇచ్చే నిధులు 41.15 మీటర్లకే పరిమితమైనప్పటికీ, సివిల్ పనులు మాత్రం జలాశయం పూర్తి స్థాయి మట్టం (ఎఫ్ఆర్ఎల్) 45.72 మీటర్ల వరకూ సాగుతాయని స్పష్టం చేసింది. ఈ మేరకు కేంద్ర జలశక్తి శాఖ సహాయ మంత్రి రాజ్‌భూషణ్ చౌధరి గురువారం లోక్‌సభలో లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు.ఎంపీ మిథున్ రెడ్డి ప్రశ్న : లోక్‌సభ సమావేశాల్లో భాగంగా వైఎస్సార్సీపీ ఎంపీ పీవీ మిథున్ రెడ్డి పోలవరం ప్రాజెక్టుపై పలు ప్రశ్నలు సంధించారు. పోలవరం ఫేజ్-1 నిధులకు కేంద్రం ఆమోదం తెలిపిందా? ఇటీవలి కాలంలో ఎన్ని నిధులు విడుదల చేసింది? నిర్దేశిత సమయానికి 41.15 మీటర్ల వరకు నీరు నిల్వ చేసేందుకు ప్రాజెక్టు నిర్మాణం సాగుతోందా? కేంద్రం విడుదల చేసిన గ్రాంట్ ఫేజ్-1 కోసమేనా? అందులో విద్యుత్ కేంద్రం, కెనాల్ నెట్‌వర్క్, పునరావాస బకాయిలు ఉన్నాయా? యూసీలను రాష్ట్ర ప్రభుత్వం



సకాలంలో ఇస్తోందా? అని ఆయన వరుస ప్రశ్నలు అడిగారు. వీటికి కేంద్ర మంత్రి సవివరంగా సమాధానాలు ఇచ్చారు.2027 నాటికి తొలిదశ పనులు పూర్తి : పోలవరం తొలిదశ పనులను 2027 జూన్ నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు కేంద్ర మంత్రి వెల్లడించారు. 41.15 మీటర్ల వరకు నీరు నిల్వ చేసే క్రమంలో ప్రాజెక్టు నిర్మాణ పనులు ప్రస్తుతం సజావుగా సాగుతున్నాయని తెలిపారు. ప్రధాన డ్యాం నిర్మాణంలో కీలకమైన గ్యాప్-1, గ్యాప్-2 పనులతో పాటు, భూసేకరణ, సహాయ, పునరావాస (ఆర్ అండ్ ఆర్) పనులను 2027 జూన్ నాటికల్లా పూర్తి చేస్తామన్నారు.నిధుల కేటాయింపు, విడుదల ఇలా : పోలవరం ప్రాజెక్టు ఫేజ్-1 (o41.15 మీటర్ల ఎలివేషన్ లెవెల్ వరకు నీటి నిల్వ) కు 2023 నాటి ధరల ప్రకారం కేంద్ర ప్రభుత్వం నిధులు ఆమోదించింది. ఇందుకుగాను రూ.30,436.95 కోట్ల నిధులు అందించడానికి అంగీకారం తెలిపింది. దీనిలో ఇంకా చెల్లిం చాల్సిన గ్రాంట్ రూ.12,157.53 కోట్లుగా ఉంది. అందులో 2024-25 ఆర్థిక సంవత్స రంలో రూ.5,512.40 కోట్లు ప్రభుత్వం విడుదల చేసింది. 2025-26 ఆర్థిక సంవత్సరంలో రూ.2,810.22 కోట్లు విడుదల చేసినట్లు కేంద్ర మంత్రి సభకు వివరించారు. విద్యుత్ కేంద్రం భారం రాష్ట్రానిదే : కేంద్ర ప్రభుత్వం ఇచ్చే గ్రాంట్ 41.15 మీటర్ల వరకు నీరు నిల్వ చేసే ఫేజ్-1 పనుల వరకే పరిమితమని కేంద్రం పునరుద్ఘాటించింది. అయితే, దాని పరిధిలోకి 45.72 మీటర్ల వరకు (ఫుల్ రిజర్వాయర్ లెవెల్) ప్రాజెక్ట్ సివిల్ పనులు వస్తాయని మంత్రి స్పష్టం చేశారు. అలాగే 41.15 మీటర్ల వరకు భూసేకరణ, ఆర్ అండ్ ఆర్ కార్యక్రమాలు, కుడి, ఎడమ ప్రధాన కాలువల పనులన్నీ కేంద్రం పరిధిలోకి వస్తాయని వివరించారు. కానీ, ప్రాజెక్టు వద్ద ఏర్పాటు చేసే విద్యుదుత్పత్తి కేంద్రం నిర్మాణ వ్యయాన్ని మాత్రం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమే స్వయంగా భరించాలని తేల్చి చెప్పారు.యూసీల సమర్పణలో ఏపీ భేష్ : ప్రాజెక్టు నిధుల విడుదలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన అన్ని రకాల టెక్నికల్ డాక్యుమె ంట్లను పక్కాగా అందజేస్తోందని కేంద్ర మంత్రి కితాబిచ్చారు. యుటిలైజేషన్ సర్టిఫికెట్లను (యూసీలు) ఏపీ సర్కారు సకాలంలో సమర్పి స్తోందని తెలిపారు. ఇలా రాష్ట్ర ప్రభుత్వం పంపి న యూసీలు, డాక్యుమెంట్లను నిధుల విడు దలకు ముందే కేంద్ర జలశక్తి శాఖ ఆధ్వ ర్యంలోని పోలవరం ప్రాజెక్టు అథారిటీ (పీపీఏ) క్షుణ్ణంగా పరిశీలిస్తోందని మంత్రి రాజ్ భూషణ్ చౌధరి తన సమాధానంలో పేర్కొన్నారు.

## బ్లూ ఎకానమీకి ఊతం - తీరప్రాంతాన్ని ఆర్థికాభివృద్ధికి ప్రధాన కేంద్రంగా తీర్చిదిద్దేలా కార్యాచరణ


**అమరావతి, ఆగస్టు 7:** రాష్ట్రంలోని తీరప్రాంతాన్ని ఏపీ ఆర్థికాభివృద్ధికి ప్రధాన చోదకశక్తిగా మార్చేందుకు అడుగులు వేగంగా పడుతున్నాయి. ఇందులో భాగంగా హిందుస్థాన్ షిప్‌యార్డ్ లిమిటెడ్ సీఎండీ రియర్ అడ్మిరల్ చంద్రశేఖరన్ రఘురాం సీఎం చంద్రబాబుతో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ క్రమంలో రాష్ట్ర తీర ప్రాంతం ఆర్థికాభివృద్ధికి ప్రధాన కేంద్రంగా తీర్చిదిద్దే లక్ష్యంపై విస్తృత చర్చలు జరిపారు. ఈ సంద ర్భంగా రాష్ట్ర సముద్ర రంగ అభివృద్ధికి సంబం ధించిన పలు కీలక అంశాల గురించి చర్చించి నట్లు తెలుస్తుంది.గ్రీన్‌ఫీల్డ్ షిప్‌యార్డులకు ప్రాధాన్యం: మచిలీపట్నం, దుగరాజపట్నంలో ప్రతిపాదిత గ్రీన్‌ఫీల్డ్ షిప్‌యార్డులు హెచ్ఎస్ఎల్ భవిష్యత్ విస్తరణకు కీలకం కానున్నాయి. వీటి ద్వారా దేశ నౌకా నిర్మాణ సామర్థ్యం పెరగడంతో పాటు, సముద్ర రంగంలో ఆత్మనిర్భర్ భారత్ లక్ష్య సాధనకు ఈ ప్రాజెక్టులు మైలురాయిగా నిలవనున్నాయి. ఈ ప్రతిపాదనల ద్వారా



రాష్ట్రంలో నౌకా నిర్మాణం, నౌకల మరమ్మతులు, అనుబంధ పరిశ్రమలు, లాజిస్టిక్స్ రంగాల్లో ఏకంగా సుమారు 18 లక్షల పనిదినాలకు తగిన ఉపాధి అవకాశాలు లభించనున్నట్లు సంబంధిత అధికారులు తెలుపుతున్నారు. రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు సముద్ర రంగంలో అంతర్జాతీయ స్థాయి నైపుణ్యాలను పెంపొందించి, ఉపాధి అవకాశాలను విస్తరించే దిశగా ఈ ప్రాజెక్టులు దోహదపడనున్నాయి. ఎంఎస్ఎంఈలకు రూ.2,000 కోట్లు: ఫ్యాబ్రికేషన్, విడిభాగాల తయారీ, అవుట్‌ఫిట్టింగ్, సరఫరా వ్యవస్థలకు చెందిన సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల కు రూ.2,000 కోట్లకు పైగా వ్యాపార అవకా శాలు లభించనున్నట్లు సంబంధిత అధికారులు తెలుపుతున్నారు. దీంతో రాష్ట్రంలోని స్థానిక పరిశ్రమలు భారత నౌకా నిర్మాణ సరఫరా వ్యవస్థలో భాగస్వామ్యం కానున్నాయి. రాష్ట్రంలో సమగ్ర సముద్ర పారిశ్రామిక వ్యవస్థను అభివృద్ధి చేసి వ్యూహాత్మక పెట్టుబడులను ఆకర్షించడం ద్వారా ఆంధ్రప్రదేశ్‌ను దేశంలో ప్రముఖ సముద్ర ఆర్థిక కేంద్రంగా తీర్చిదిద్దేం దుకు హెచ్ఎస్ఎల్ కార్యాచరణ చేపట్టనున్నట్లు సమావేశంలో చర్చించారు. రాష్ట్ర ఆర్థికాభివృద్ధి, ఉపాధి కల్పన, పారిశ్రామిక వృద్ధితో పాటు దేశ స్వావలంబన లక్ష్యాలకు హెచ్ఎస్ఎల్ చేపడుతున్న చర్యలు దోహదప డనున్నాయని ముఖ్యమంత్రి వ్యక్తం చేశారు.

## ప్రతి భారతీయుడూ.. చేనేతకు అండగా నిలవాలి

**అమరావతి, ఆగస్టు 7:** జాతీయ చేనేత దినోత్స వం సందర్భంగా నేత కార్మికులు, కళాకా రులందరికీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ శుభాకాంక్షలు తెలియజేశ ారు. భారతదేశపు గొప్ప నేత వారసత్వాన్ని సజీవంగా ఉంచుతున్న నైపుణ్యం గల చేతులను గౌరవిద్దామని అన్నారు. ప్రతి చేనేత వస్త్రం మన సంస్కృతిని, చేతిపనితనాన్ని, స్వావలంబన స్ఫూర్తిని ప్రతిబింబిస్తుందన్నారు. చేనేతను ఎంచుకోవడం ద్వారా, దేశ సంప్రదాయాలను పరిరక్షించు కోవడంతో పాటు నేత కార్మికుల జీవనోపాధిని బలోపేతం చేస్తామని చెప్పుకొచ్చారు. తాను చేనేతకు బ్రాండ్ అంబాసిడర్‌గా ఉండటం గర్వకారణమన్నా రు.చేనేత రంగాన్ని ప్రోత్సహిం చడానికి, పరిరక్షించడానికి, సాధికారత కల్పించడానికి జనసేన పార్టీ తన సంస్థాగత నిర్మాణంలో




ప్రత్యేకంగా నేత కార్మికుల అభివృద్ధి విభాగాన్ని ఏర్పాటు చేసినట్లు పవన్ తెలిపారు. ఎన్డీఏ ప్రభుత్వం చేనేత కార్మికుల సంక్షేమానికి కట్టుబడి ఉందని పవన్ పేర్కొన్నారు. అర్హులైన నేత కార్మికులకు ఉచిత విద్యుత్, రూ.25,000 సహాయం అందించే 'నేతన్న సేవలో' పథకంతో సహా అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. భారతదేశపు అమూల్యమైన చేనేత వారసత్వాన్ని పరిరక్షించేందుకు ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలను చేపడుతోందని వివరించారు.

## రాజమండ్రి కారు ప్రమాదంలో డాక్టర్ ప్రియాంక మృతి

**తూర్పు గోదావరి జిల్లా:** రాజమండ్రిలో చోటుచేసుకున్న కారు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన డాక్టర్ ప్రియాంక మృతి చెందారు. హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆమె తుదిశ్వాస విడిచారు. ప్రమాదం తర్వాత ఐదు రోజుల పాటు వెంటిలేటర్‌పై చికిత్స పొందిన ఆమెను వైద్యులు కాపాడేందుకు ప్రయత్నించినా ఫలితం లేకపోయింది.ఈ నెల 3వ తేదీన రాజమండ్రిలోని ప్రసాదిత్యమాల్ ప్రాంతంలో డాక్టర్ ప్రియాంకను కారు



ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆమె తీవ్రంగా గాయపడగా, కుటుంబ సభ్యులు ఆమెను మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌కు తరలించారు. ఘటనకు సంబంధించి రాజమండ్రికి చెందిన సూరవరపు దస్వంత్, ఆంద్రూ జోసెఫ్ అద్వర్డ్‌లను పోలీసులు అరెస్టు చేశారు. అనంతరం వారిని కోర్టులో హాజరుపరిచారు.డాక్టర్ ప్రియాంకకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ విద్యార్థులు నిరసన చేపట్టారు. ప్రమాదానికి కారణమైన నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేపట్టారు. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## పెయిడ్ ఆర్టిస్టులతో నిరసనలపై టీడీపీ శ్రేణుల ఆగ్రహం

**విజయవాడ:** డీఎస్సీలో అక్రమాలు జరిగాయం టూ రాష్ట్రంలో పలుచోట్ల వైఎస్సార్సీపీ చేపట్టిన నిరసనలు ఉద్రిక్తతలకు దారి తీశాయి. అనుమతుల్లేకుండా దీక్షలేంటని టీడీపీ నేతలూ ఆందోళనకు దిగారు. డీఎస్సీపై చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలుగుదేశం నేతలు తేల్చిచెప్పారు. వైఎస్సార్సీపీ హయాంలోనే గ్రూప్-1 పరీక్షల్లో అక్రమాలు చోటు చేసుకున్నాయని ఆరోపించారు.వైఎస్సార్సీపీ చేస్తున్న దీక్షలకు వ్యతిరేకంగా విజయవాడలో రెండోరోజూ ఉద్రిక్తత నెలకొంది. నిన్న (గురువారం) సెంట్రల్ నియోజకవర్గంలో టీడీపీ, వైఎస్సార్సీపీ శ్రేణులు బాహాబాహీకి దిగగా ఇవాళ పశ్చిమ నియోజకవర్గంలో పూర్ణనందపేట బాప్టిస్ట్ నగర్‌లో వైఎస్సార్సీపీ దీక్షశిబిరం వద్ద ఉద్రిక్తత నెలకొంది. ప్రజల్ని ఇబ్బంది పెట్టేలా దీక్ష శిబిరం ఏంటంటూ తెలుగుదేశం ఆందోళన చేపట్టింది.నిరుద్యో గులు, బాధితులు ఎవ్వరూ లేకుండా పెయిడ్ ఆర్టిస్టులతో దొంగ శిబిరాలు నడుపుతున్నార ంటూ టీడీపీ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేశారు.



పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ బుద్దా వెంకన్న నేతృత్వంలో వైఎస్సార్సీపీ దీక్షా శిబిరం వద్దకు తెలుగుదేశం శ్రేణులు పెద్దఎత్తున బయల్దేరి వెళ్లారు. అయితే మార్గ మధ్యలో బుద్దా వెంకన్నను పోలీసులు అడ్డుకుని ఆయన ఇంటికి తరలించారు.సొమ్మసిల్లి పడిపోయిన టీడీపీ మహిళా కార్యకర్త : నిన్న విజయవాడలోని ముత్యాలంపాడు ప్రింటింగ్ ప్రెస్ వద్ద వైఎస్సార్సీపీ నిరసనకు యత్నించింది. ఆందోళనలకు ధర్నా చౌక్ ఉందని, ఎక్కడపడితే బైఠాయించి ప్రజల్ని ఇబ్బందులకు గురి చేయడం ఏంటని స్థానిక ఎమ్మెల్యే బొండా ఉమా అక్కడికి వెళ్లారు. అనుమతి లేదంటూ శిబిరాన్ని తొలగించారు. ఈ క్రమంలో ఇరువర్గాల మధ్య తోపులాట చోటు చేసుకుంది. వైఎస్సార్సీపీ శ్రేణుల దాడిలో టీడీపీ మహిళా కార్యకర్త సొమ్మసిల్లి పడిపోయారు. టీడీపీ ఎమ్మెల్యే బొండా ఉమా, వైఎస్సార్సీపీ మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు కాసేపు బైఠాయించారు. పోలీసులు మల్లాది విష్ణును అదుపులోకి తీసుకుని పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. బుద్దా వెంకన్నను పోలీసులు అడ్డుకుని ఆయన నిరసనల ముసుగులో చంద్రబాబు, లోకేశ్‌ను దుర్భాషలాడటం వల్లే తాను రంగంలోకి దిగినట్లు బొండా ఉమా తెలిపారు.ఒకే చోట పోటాపోటీగా నిరసనలు : అనంతపురం జిల్లా యాడికిలోనూ ఇలాంటి ఉద్రిక్తతే తలెత్తింది. వైఎస్సార్సీపీ, టీడీపీ శ్రేణులు ఒకే చోట పోటాపోటీగా నిరసనలు దిగారు. నినాదాలతో హోరెత్తించారు. పోలీసులు ఇరువర్గాలకు సర్ది చెప్పి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల్లోనూ వైఎస్సార్సీపీ శ్రేణులు దీక్షాశిబిరాలు నిర్వహించారు. నియోజకవర్గ ఇంఛార్జీలు, ముఖ్య నేతలు నిరసనల్లో పాల్గొన్నారు. విద్యాశాఖ మంత్రి లోకేశ్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.వైఎస్సార్సీపీ ప్రాయశ్చిత్త దీక్ష చేయాలి : వైఎస్సార్సీపీ నిరసనలపై ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. వైఎస్సార్సీపీ నిరసన దీక్షలు కాదు, ప్రాయశ్చిత్త దీక్ష చేయాలని విమర్శించారు. గత ఐదేళ్లలో జగన్ రాష్ట్రాన్ని నాశనం చేస్తే సీఎం చంద్రబాబు అభివృద్ధి చేస్తున్నారన్నారు. రాజధానితో మూడు ముక్కలు ఆట ఆడిన చరిత్ర వైఎస్సార్సీపీదన్నారు. రాష్ట్రంలో జరుగుతోన్న అభివృద్ధి చూసి ఓర్వలేక జగన్ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారన్నారు.

## గుంటూరులో "అమరావతి చిత్రకళా వీధి" - పాల్గొననున్న 10 రాష్ట్రాల చిత్రకారులు

**గుంటూరు:** కళలకు కాణాచీ అయిన ఆంధ్రప్రదే శ్‌లో చిత్ర కళా రంగానికి పూర్వవైభవం తెచ్చేందుకు ప్రభు త్వం అడుగులు వేస్తోంది. దామెర్ల రామారావు, వడ్డాది పాపయ్య, బాపు, అడవి బాపిరాజు, ఎస్వీ రామారావు లాంటి ఎందరో మహా నుభావులు వన్నెలద్దారు. ఈ గడ్డపై నేటికీ ఈ కళలో చేయి తిరిగిన ఎందరో కళా కారులు న్నారు. కానీ వారి సృజనాత్మకతను ప్రదర్శిం చేందుకు తగిన వేదిక లేకపోడవం వల్ల ఎందరో ప్రతిభావంతులు తెర మరుగవుతు న్నారు.దీనికి శాశ్వత పరిష్కారం చూపుతూ స్థానిక చిత్రకారు ల నైపుణ్యాన్ని వెలుగులోకి తెచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం సరికొత్త ప్రణాళికతో ముందుకు వచ్చింది. ఇందులో భాగంగా 'అమరావతి చిత్ర కళా వీధి' పేరుతో ఒక వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. రాష్ట్రానికి చెందిన కళాకా రులతో



పాటు ఇతర రాష్ట్రాల చిత్రకారులనూ ఒకే వేదిక పైకి తీసుకురావడమే లక్ష్యంగా ఈ ప్రదర్శనను సిద్ధం చేశారు.ఏపీ సాంస్కృతిక, సృజనాత్మక సమితి ఆధ్వర్యంలో గుంటూరు నగరంలో శని, ఆదివారాల్లో (8, 9వ తేదీ) ఈ ప్రతిష్ఠాత్మక 'అమరావతి చిత్రకళా వీధి' ప్రదర్శన ఘనంగా జరగనుంది. ఈ ఉత్సవం ద్వారా ఔత్సాహిక చిత్రకారులకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభించడమే కాకుండా, వారి కళారూపాలను ప్రపంచానికి పరిచయం చేసే అద్భుత అవకాశం దక్కనుంది.బెంగళూరు 'చిత్ర సంతే' స్ఫూర్తి: బెంగళూరులో ప్రతి ఏటా నిర్వహించే ప్రసిద్ధ 'చిత్ర సంతే' స్ఫూర్తితో ఈ వినూత్న ప్రదర్శనను రూపొందించారు. ఆంధ్రప్రదేశ్‌తో పాటు దేశంలోని మరో 10 రాష్ట్రాలకు చెందిన చిత్రకారులు ఈ ఉత్సవానికి హాజరుకానున్నా రు. ఇందుకోసం ఇప్పటికే దాదాపు 700 మంది కళాకారులు తమ పేర్లను నమోదు చేసుకు న్నారు. రెండు రోజుల పాటు జరిగే ఈ ఉత్సవం లో 700 ప్రత్యేక స్టాళ్లను ఏర్పాటు చేయనుం న్నారు. వీటిలో రూ.500 మొదలుకొని లక్షల రూపాయల విలువచేసే అపురూప చిత్రకళా రూపాలను ప్రదర్శించడంతో పాటు విక్రయాలు కూడా జరుపుతారు.లైవ్ పెయింటింగ్స్ - ఉచిత ప్రవేశం: చిత్రాల ప్రదర్శనతో పాటు సందర్శకులను అలరించేందుకు లైవ్ పెయింటింగ్ ప్రదర్శనలు, సంగీత, సాంస్కృతిక కార్యక్రమాలను కూడా ఏర్పాటు చేశారు. ఈ ప్రదర్శనకు వచ్చే సందర్శకులకు ప్రవేశం పూర్తిగా ఉచితం. సామాజిక బాధ్యతలో భాగంగా ఈ వేదిక నుంచే ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఉచితంగా పెయింటింగ్ కిట్లను అందజేయనున్నారు. ఔత్సాహిక కళాకారులు .'అమరావతి చిత్రకళా వీధి' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఏపీ సృజనాత్మక, సాంస్కృతిక సమితి ఛైర్‌పర్సన్ తేజస్వి పొడపాటి కోరారు. ఈ మేరకు ఆమె గుంటూరులో గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడా రు. శనివారం జరగనున్న ప్రారంభోత్సవ కార్యక్రమంలో కేంద్ర సహాయమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, నటుడు సోనూసూద్ తదితరులు పాల్గొంటారని ఆమె తెలిపారు.

## గ్రామీణ ప్రాంతాల్లోని 'అన్న క్యాంటీన్ల'కు నిధులు మంజూరు

**అమరావతి, ఆగస్టు 7:** **అన్న** క్యాంటీన్' దీనికి పేద, ధనిక తేడా లేదు. ఆకలి మాత్రమే చూస్తుంది. అల్పాహారమైనా, భోజనమైనా రూ.5కే అందిస్తుంది. "రోడ్డు పక్క బంకులో టీ తాగాలన్నా రూ.10కి తక్కువ తీసుకోవడం లేదు, అన్న క్యాంటీన్లలో ఉదయం అల్పాహారమైనా మధ్యాహ్నం, రాత్రికి భోజనమైనా రూ.5కే ఇస్తున్నారు. నాణ్యమైన ఆహారం ఇంత తక్కువకు ఎక్కడ దొరుకుతుంది?" అని అక్కడికొచ్చే వారంతా ముక్తకంఠంతో జై



కొడుతున్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే తిరిగి ప్రారంభించిన అన్న క్యాంటీన్లు కొద్ది రోజుల్లోనే వారందరి ఆదరణ చూరగొన్నాయి. వీటి పుణ్యమా అని వివిధ ప్రాంతాల నుంచి ఆసుపత్రులకు వచ్చేవారు, చిరు వ్యాపారులు, కార్మికులు, నిరుద్యోగులు, వలస కూలీలు ఇలా ఎందరో సంతృప్తిగా ఆరగిస్తున్నారు. అంతేగాక సుదూర ప్రాంతాల నుంచి వచ్చి చదువుకొనే విద్యార్థులకూ రూ.5కే కడుపు నిండుతోంది.తాజాగా నిర్వహిస్తున్న 'అన్న క్యాంటీన్ల'కు మరో శు భవార్త అందింది. రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాలలో 70 అన్న క్యాంటీన్ల నిర్వహణ కోసం రాష్ట్ర ప్రభుత్వం మూడేళ్ల కాలానికి నిధులను మంజూరు చేసింది. పేదలకు రాయితీతో కూడిన ఆహార సరఫరా మూడేళ్ల ఒప్పంద కాలానికి రూ.181.91 కోట్ల విడుదలకు అనుమతించింది. ఫిబ్రవరి, 2026 నుంచి మార్చి, 2029 వరకు ఈ మొత్తానికి పరిపాలనాపరమైన ఆమోదం లభించింది.

# దేశ ప్రజలంతా చేనేత వస్త్రాలను ప్రోత్సహించాలని కోరిన ప్రధాని మోదీ

ఇన్‌స్టాగ్రామ్‌లో వరుస వీడియోస్?తో ఫుల్ యాక్టివ్‌గా ఉంటున్న ప్రధాని నరేంద్ర మోదీ, తాజాగా మరో వీడియో పోస్ట్ చేశారు. ఇప్పటికే పోస్ట్ చేసిన వీడియోలకు భిన్నంగా ఈసారి స్పెషల్‌గా నడుస్తూ మాట్లాడుతూ కనిపించారు. ఆగస్టు 7వ తేదీన జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా, గురువారం రాత్రి స్పెషల్ వీడియో పోస్ట్ చేశారు. దేశ ప్రజలంతా చేనేత వస్త్రాలను ప్రోత్సహించాలని మోదీ పిలుపునిచ్చారు. అంతే కాదు, నెటిజన్లు గెట్ రెడీ విత్ మీ వీడియోలను షేర్ చేయాలని కోరారు. ఆ సమయంలో జెన్ జీ లాంగ్వేజ్?ను ఉపయోగించడం గమనార్హం.జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా, ప్రధాని మోదీ దేశంలోని సాంప్రదాయ కళానైపుణ్యాన్ని, స్థానిక నేతలను ప్రోత్సహించడానికి డిజిటల్ ప్లాట్‌ఫారమ్స్? ఉపయోగించుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. భారతదేశ చేనేత ఉత్పత్తుల వైవిధ్యాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలనే ఉద్దేశంతో, మోదీ గురువారం ఎక్స్ (ట్విట్టర్) వేదికగా ఈ క్రియేటివ్ ఆన్‌లైన్ క్యాంపెయిన్ ప్రారంభించారు."ఆగస్టు 7న జాతీయ చేనేత దినోత్సవం.



మన దేశ చేనేత ఉత్పత్తుల వైవిధ్యాన్ని పాపులర్ చేద్దాం. మీకు నచ్చిన చేనేత ఉత్పత్తులతో చేసిన జీఆర్?డబ్ల్యూఎం వీడియోలను సోషల్ మీడియాలో షేర్?చేయండి. హ్యాష్‌ట్యాగ్‌ని ఉపయోగించడం మర్చిపోకండి" అని మోదీ అన్నారు. తన టేబుల్‌పై ఉంచిన కండువాల్లోంచి కాషాయ రంగు కండువా తీసుకొని తన భుజంపై వేసుకుంటూ మాట్లాడారు. ప్రస్తుతం సోషల్ మీడియాలో మోదీ చేసిన ఈ వీడియో వైరల్ అవుతోంది.రాష్ట్రపతి భవన్‌లో వేడుకలు కేంద్ర జౌళి శాఖ (మినిస్ట్రీ ఆఫ్ టెక్స్‌టైల్స్) ఆగస్టు 7న ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్ సాంస్కృతిక కేంద్రంలో 12వ జాతీయ చేనేత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తోంది. దీని ప్రధాన గుర్తించడం, భారత చేనేత వారసత్వాన్ని ప్రదర్శించడం. జౌళి శాఖ అధికారిక ప్రకటన ప్రకారం, ఈ వేడుకలకు భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ముఖ్య అతిథిగా హాజరవుతారు. కేంద్ర జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్, సహాయ మంత్రి పబిత్రా మార్గరీటా ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. ఈ కార్యక్రమానికి సంత్ కబీర్ హ్యాండ్లూమ్ అవార్డు గ్రహీతలు, జాతీయ చేనేత అవార్డు గ్రహీతలు వారి కుటుంబ సభ్యులతో కలిసి హాజరవుతారు. అవార్డుల ప్రదానం2025 సంవత్సరానికిగాను 3 సంత్ కబీర్ హ్యాండ్లూమ్ అవార్డులు, 19 నేషనల్ హ్యాండ్లూమ్ అవార్డులతో కలిపి మొత్తం 22 అవార్డులను చేనేత కార్మికులకు అందజేస్తారు. అవార్డు గెలుచుకున్న చేనేత వస్త్రాల ప్రదర్శనతో పాటు, సాంప్రదాయ 'కాని', వాల్ హ్యాంగింగ్ నేత ప్రక్రియలను ఇక్కడ ప్రత్యక్షంగా ప్రదర్శిస్తారు. అలాగే భారతదేశ విభిన్న చేనేత సంప్ర దాయాలను ప్రతిబింబించే నాలుగు ప్రత్యేక స్మారక తపాలా స్టాంపులను ఈ సందర్భంగా విడుదల చేయనున్నారు. "ఎర్త్?. రూట్?.థ్రెడ్- ఆల్? డైయిడ్ హ్యాండ్లూమ్ టెక్స్?టైల్స్? ఆఫ్ సెంట్రల్ ఇండియా", "హ్యాండ్లూమ్ అవార్డ్స్ బుక్ 2025" అనే రెండు ముఖ్యమైన పుస్తకాలను ఆవిష్కరించనున్నారు. ఈ ప్రధాన వేడుకలతో పాటు దేశవ్యాప్తంగా ప్రదర్శనలు, డిజైనర్ సదస్సులు (కాన్క్లేవ్‌లు) కూడా నిర్వహించనున్నారు.

# మంత్రి లోకేశ్‌పై ప్రధాని మోదీ ప్రశంసలు.

**న్యూఢిల్లీ:** జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. విజయనగరం చేనేత కార్మికులు రూపొందించిన ప్రత్యేక వస్త్రాలను ప్రధానికి కానుకగా ఆయన అందజేశారు. ఈ సందర్భంగా చేనేత కళాకారుల నైపుణ్యాన్ని, వారి సేవలను మోదీ అభినందించారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్‌లోని భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ ప్రారంభోత్సవ కార్యక్రమం ప్రస్తావనకు వచ్చింది. ఆ కార్యక్రమం ఎంతో అద్భుతంగా నిర్వహించారని ప్రధాని ప్రశంసించారు.అలాగే ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌ను ప్రత్యేకంగా అభినందించారు ప్రధాని. మంత్రి లోకేశ్‌కు ఆర్గనైజేషన్ స్కిల్స్ బాగున్నాయని ఆయన కితాబిచ్చారు. ఈ సందర్భంగా ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు క్రమశిక్షణను కూడా మోదీ కొనియాడారు. సమావేశాల సమయంలో ఎంపీ కలిశెట్టి రోజూ పార్లమెంట్‌కు సైకిల్‌పై వస్తుండటాన్ని తాను గమనించానని, ప్రజాప్రతినిధిగా ఆయన క్రమశిక్షణ కలిగిన నాయకుడని



అభినందించారు. ఈ భేటీలో ఎంపీ కుమార్తె కలిశెట్టి నిఖిల కూడా పాల్గొన్నారు. ప్రధాని పాలనను భారత్‌తో పాటు విదేశాల్లోని జెన్-జీ) తరం గర్వంగా భావిస్తోందని ఆమె తెలిపారు. మరోవైపు, ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు పాలన పట్ల ప్రజలు ఎంతో సంతృప్తిగా ఉన్నారని నిఖిల చెప్పగా.. ఆమె మాటలతో ప్రధాని మోదీ ఏకీభవించారు. వారి భేటీ సందర్భంగా జాతీయ చేనేత దినోత్సవం నేపథ్యంలో దేశ ప్రజలు, చేనేత కార్మికులకు ప్రధాని నరేంద్ర మోదీ మరోసారి శుభాకాంక్షలు తెలిపారు.

# నీట్ యూజీ-2026 పేపర్ లీక్ కేసు.. సీబీఐ చార్జ్‌షీట్‌లో సంచలన విషయాలు

**న్యూఢిల్లీ, ఆగస్టు 7:** నీట్ యూజీ-2026 పేపర్ లీక్ కేసుకు సంబంధించి సీబీఐ దాఖలు చేసిన చార్జ్‌షీట్‌లో సంచలన విషయాలు వెల్లడయ్యాయి. చార్జ్‌షీట్‌లోని వివరాల మేరకు.. నీట్ పేపర్ లీకేజీ వెనుక 'యాష్ యాదవ్' కీలక పాత్ర పోషించినట్లు సీబీఐకి ఆధారాలు లభ్యమయ్యాయి. యాష్ యాదవ్ విద్యార్థుల నుంచి సెక్యూరిటీగా ఒరిజినల్ సర్టిఫికెట్లు, సైన్ చేసిన ఖాళీ చెక్కులు వసూలు చేశాడు. జైపూర్ హాస్టల్ గది నుంచి ఒరిజినల్ సర్టిఫికెట్లు, సైన్ చేసిన చెక్కులను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. పరీక్ష జరగడానికి ముందే బయాలజీ, కెమిస్ట్రీ, ఫిజిక్స్ ప్రశ్నపత్రాలు లీకయ్యాయి. యాష్ యాదవ్ ఫోన్‌లోని వాట్సాప్‌లో పీడీఎఫ్ ఫైళ్లు, ఫోరెన్సిక్ ఆధారాలు లభ్యమయ్యాయి. నిందితులు 'శుభమ్ మహారాష్ట్ర', 'ఏపీ బ్రోకర్' పేర్లతో సంభాషణలు సాగించారు. గురుగ్రామ్‌లోని యాష్ యాదవ్ ఇంట్లో లీకైన కెమిస్ట్రీ, బయాలజీ ప్రశ్నల ప్రింటౌట్లను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. నాసిక్‌కు చెందిన శుభమ్ ఖైర్నార్ ద్వారా విద్యార్థులకు లీకైన మెటీరియల్ పంపిణీ చేసినట్లు





తేలింది.నిందితులు నాసిక్ వద్ద విద్యార్థులకు వసతి ఏర్పాటు చేసి, లీకైన పేపర్లను చదివించారు. యాష్ యాదవ్ నెట్‌వర్క్.. ఫరీదాబాద్, జమ్మూ ప్రాంతాల్లో అభ్యర్థులకు వల వేశారు. ఆడియో రికార్డింగ్స్, వాట్సాప్ చాట్లు, సీడీఆర్ (జణ=) డేటాతో పక్కా ఆధారాలను సీబీఐ అధికారులు సేకరించారు. కాగా, సీబీఐ జూలై 28వ తేదీన రౌస్ ఎవెన్యూ కోర్టులో చార్జ్‌షీట్ దాఖలు చేసింది. కోర్టు నిన్న (గురువారం) చార్జ్‌షీట్‌పై పరిశీలనను పూర్తి చేసి, నిర్ణయాన్ని రిజర్వ్‌లో ఉంచింది.

# 'నేను, బ్యాట్‌మ్యాన్ ఒకే రూమ్‌లో కనిపించలేదు కదా'

: యువతతో మరింత చేరువయ్యే ప్రయత్నంలో లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఇన్‌స్టాగ్రామ్ వేదికగా 'ఆస్క్ మీ ఎనీథింగ్' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల ఉద్యమాల నుంచి వ్యక్తిగత అభిరుచుల వరకు నెటిజన్లు అడిగిన పలు ప్రశ్నలకు ఆయన సమాధానాలు ఇచ్చారు. కొన్నింటికి హాస్యంగా, మరికొన్నింటికి రాజకీయంగా స్పందించారు. ఇన్‌స్టాగ్రామ్ లైవ్‌లో ఒక నెటిజన్ "మీరు బ్యాట్‌మ్యానా?" అని ప్రశ్నించగా రాహుల్ గాంధీ ఆసక్తికరంగా స్పందించారు. "నన్ను, బ్యాట్‌మ్యాన్?ను ఇద్దరినీ ఒకే గదిలో ఎవరూ చూడలేదు కదా" అంటూ చమత్కరించారు. ఆ కామెంట్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. విద్యార్థుల నిరసనల గురించి అడిగిన ప్రశ్నకు స్పందించిన రాహుల్ గాంధీ, విద్యార్థులు ఏమి చెబుతున్నారో ప్రతి ప్రభుత్వం వినాల్సిన బాధ్యత ఉందన్నారు.'కొత్త ప్రధానిని చూపించిన మిడ్ నైట్ వీడియోస్'ఇటీవల జరిగిన విద్యార్థుల ఆందోళనల్లో తనకు నచ్చిన మీమ్ ఏదన్న ప్రశ్నకు ప్రధాని నరేంద్ర మోదీపై వ్యంగ్యంగా స్పందించారు. "అర్ధరాత్రి ప్రధానమంత్రి నివాసం నుంచి వచ్చిన



వీడియోలే ఉత్తమమైనవి. అవి ఆందోళనలో ఉన్న కొత్త ప్రధానమంత్రిని చూపించాయి" అని వ్యాఖ్యానించారు. లైవ్ సెషన్‌లో ఆయన తన తల్లి సోనియా గాంధీ పెంపుడు కుక్క 'నూరీ'ని కూడా ప్రేక్షకులకు పరిచయం చేశారు. "నేను డాగ్ పేరెంట్‌ను కాదు. మనం జంతువులను సొంతం చేసుకోం. అవి కూడా మనతో పాటు భూమిపై జీవించే ప్రాణులు. వాటికి ప్రేమ, గౌరవం ఇవ్వాలి" అని చెప్పారు. అనంతరం "ఇది మా అమ్మ కుక్క నూరీ. వీడియోలో చూపించినందుకు మా అమ్మ కోపపడవచ్చు. కానీ ఆ సమస్య వచ్చినప్పుడు చూసుకుంటా" అంటూ సరదాగా వ్యాఖ్యానించారు.బీజేపీలో రాహుల్ ఫేవరెట్ ఎవరంటే?"బీజేపీలో మీకు ఇష్టమైన నాయకుడు ఎవరు?" అనే ప్రశ్నకు రాహుల్ గాంధీ పంజాబ్ మాజీ ముఖ్యమంత్రి కెప్టెన్ అమరీందర్ సింగ్ పేరును చెప్పారు. "ఆయనతో నాకు మంచి అనుబంధం ఉంది. ఆయన చాలా కూల్. సైనిక చరిత్రపై మంచి అవగాహన ఉంది. హాలో అంకుల్ అమరీందర్" అని అన్నారు. ఈ వ్యాఖ్యలు పంజాబ్ రాజకీయాల్లో కొత్త చర్చకు దారితీశాయి. తనకు ఏ తత్వశాస్త్రం ఎక్కువగా ఇష్టమన్న ప్రశ్నకు భారత రాజ్యాంగాన్ని ప్రభావితం చేసిన మహనీయుల ఆలోచనలే తనకు ప్రేరణ అని రాహుల్ గాంధీ తెలిపారు.గౌతమ బుద్ధుడు, గురు నానక్ దేవ్, బసవన్న, శంకరదేవ్, బిర్సా ముండా, పెరియార్, మహాత్మా ఫూలే, నారాయణ గురు, డాక్టర్ బీఆర్ అంబేద్కర్, మహాత్మా గాంధీ తదితరుల పేర్లను ఆయన ప్రస్తావించారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన సమాచారాన్ని రాహుల్ గాంధీ తన ఎక్స్?లోనూ పంచుకున్నారు. "విద్యార్థులు, జెన్-జెడ్ యువత కోసం నేను సిద్ధంగా ఉన్నాను. ఇన్‌స్టాగ్రామ్‌లో ఏదైనా అడగండి. వీలైనన్ని ప్రశ్నలకు సమాధానాలు ఇస్తాను" అని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ కూడా ఆయన సమాధానాలకు సంబంధించిన వీడియోలను సామాజిక మాధ్యమాల్లో విడుదల చేసింది. మరోవైపు, ఆగస్ట్ 8న ప్రయాగ్‌రాజ్‌లో నిర్వహించనున్న 'ఛాత్రోన్ కీ గూంజ్' కార్యక్రమానికి ముందు రాహుల్ గాంధీ కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. "ప్రజల గొంతుకలు ఒక్కటైనప్పుడే ఈ ప్రభుత్వం వంగుతుంది" అని అన్నారు. పేపర్ లీకులు, ఉద్యోగ నియామకాల ఆలస్యం, యువత ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావిస్తూ ప్రభుత్వం బాధ్యత వహించలేదని ఆరోపించారు. "దేశంలో అత్యధికంగా యువత పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే నగరాల్లో ప్రయాగ్‌రాజ్ ఒకటి. ఇక్కడి ప్రతి విద్యార్థికి వ్యవస్థ నిజాయితీ కోల్పోయిందనే భావన ఉంది. మీ కష్టంలో లోపం లేదు. మీ శ్రమకు తగిన ఫలితం ఇవ్వని వ్యవస్థలోనే సమస్య ఉంది. పేపర్ లీకులు, నిలిచిపోయిన నియామకాలు, ఏళ్ల తరబడి ఎదురుచూపులు, కానీ ఎవరిపైనా చర్యలు లేవు. కోటాలో విద్యార్థులు గొంతెత్తారు. నిరసనలు జరిగాయి.

# 'నిజాయితీ ఉంటే అమిత్ షాతో రాజీనామా చేయించండి'

రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్‌ఎస్‌ఎస్) చీఫ్ మోహన్ భాగవత్ గురువారం జెన్-జీపై చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ ఎంపీ కేసీ వేణుగోపాల్ శుక్రవారం తీవ్రంగా స్పందించారు. యువత పట్ల ఆయనకు నిజంగా నిజాయితీ ఉంటే, కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేత రాజీనామా చేయించాలని సవాల్ విసిరారు. అంతేకాదు ప్రస్తుతం ప్రభుత్వాన్ని ఆర్‌ఎస్‌ఎస్ నడిపిస్తోందని, కనుక నిరసనలు తెలుపుతున్న విద్యార్థులపై ఇటీవల జరిగిన పోలీసు చర్యకు ఆ సంస్థే బాధ్యత వహించాలని అన్నారు."ప్రభుత్వాన్ని ఆర్‌ఎస్‌ఎస్ నియంత్రిస్తోంది. వారికి జెన్ జీ యువతపై నిజంగానే శ్రద్ధ ఉంటే, కేంద్ర హోంమంత్రిని రాజీనామా చేయమని మోహన్ భాగవత్ అడగాలి. లేదంటే కనీసం పార్లమెంట్?కు వచ్చి విద్యార్థులకు, అలాగే ప్రధానమంత్రికి క్షమాపణలు చెప్పాలి. విద్యార్థుల పట్ల ఆయనకు ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా, పెల్లెట్‌గన్?, లాఠీఛార్జ్ రూపంలో విద్యార్థులపై జరిగిన అణచివేతను ఆయన ఖండించాలి. కానీ దీనిపై ఆయన ఎందుకు మౌనంగా ఉన్నారు ఇవన్నీ కేవలం కంటితుడుపు చర్యలు మాత్రమే."- కేసీ వేణుగోపాల్, కాంగ్రెస్ ఎంపీయువతకు అండగా కాంగ్రెస్ పార్టీ!కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ యువతకు మద్దతుగా నిలుస్తుందని కేసీ వేణుగోపాల్ పునరుద్ఘాటించారు. "న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం విద్యార్థులు ఎక్కడ నిజాయితీగా పోరాడినా, మేము వారికి అండగా ఉంటాం" అని అన్నారు. మోహన్ భాగవత సర్టిఫికెట్ అవసరంలేదు!ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్? గురువారం జెన్ జీ, జెన్ ఆల్ఫా యువతతో జరిపిన ముఖాముఖిపై కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ శుక్రవారం స్పందించారు. దేశంలోని యువతకు ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ నుంచి ఎలాంటి సర్టిఫికెట్





అవసరం లేదని అన్నారు.ఇంతకు ముందు, కర్ణాటక మంత్రి, కాంగ్రెస్ నేత ప్రియాంక్ ఖర్గే కూడా ఆర్ఎస్ఎస్, బీజేపీలపై విమర్శలు గుప్పించారు. వారు మాట్లాడే భాష మార్చినంత మాత్రాన, వారి భావజాలం మారదని ఎక్స్ వేదికగా అన్నారు. "ఆర్ఎస్ఎస్, బీజేపీలు తమ పదజాలాన్ని అప్?డేట్ చేసుకోవడానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయి. కానీ దురదృష్టవశాత్తు అది వారి భావజాలాన్ని మార్చలేదు. ప్రజలను విభజించడం, యువతను తప్పుదోవ పట్టించడం, ద్వేషాన్ని కొత్త ప్యాకేజింగ్?లో చూపించడం అనే అసలు నిజం మారదు" అని విమర్శించారు.ఎఫ్‌సీఆర్ఏ బిల్లును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం!మరోవైపు విదేశీ విరాళాలను నియంత్రించే (ఎఫ్‌సీఆర్ఏ) బిల్లును కాంగ్రెస్ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు కేసీ వేణుగోపాల్ స్పష్టం చేశారు. అయితే పార్లమెంటరీ నిబంధనలను పక్కనపెట్టి ప్రభుత్వం ఈ బిల్లును ఆమోదింపజేసుకోవాలని చూస్తోందని ఆయన ఆరోపించారు. విదేశీ విరాళాల నియంత్రణ సవరణ బిల్లు, 2026ను ఈ వర్షాకాల సమావేశాల సందర్భంగా లోక్?సభలో మళ్లీ ప్రవేశపెట్టారు. విదేశాల నుంచి వచ్చే విరాళాల్లో పారదర్శకత, జవాబుదారీతనం పెంచే లక్ష్యంతో 2010 నాటి ఎఫ్?సీఆర్?ఏ చట్టాన్ని సవరించేందుకు ఈ బిల్లును తీసుకొచ్చారు.

# రాష్ట్ర ప్రజల కోసం వ్యక్తిగత అవమానాలైనా ఎదుర్కొంటా:

**చెన్నై:** తమిళనాడు సీఎం విజయ్‌రాష్ట్ర అసెంబ్లీలో మాట్లాడారు. కావేరి జల వివాదం నేపథ్యంలో.. తమిళనాడు ప్రయోజనాల కోసం వ్యక్తిగత అవమానాలైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నట్లు సీఎం విజయ్ పేర్కొన్నారు. కావేరి అంశంలో రాజకీయం చేసే ఉద్దేశం తమ ప్రభుత్వానికి లేదన్నారు. మేకదాతు డ్యామ్ అంశంలో రాష్ట్రం తమ హక్కులను ఎప్పటికీ వదులుకోదన్నారు. ప్రస్తుతం తమిళనాడు రాష్ట్ర బడ్జెట్ సమావేశాలు జరుగుతున్న విషయం తెలిసిందే. అయితే



ప్రతిపక్ష నేత ఉదయనిధి స్టాలిన్ మాట్లాడుతూ.. కావేరి జల వివాదంపై చర్చించేందుకు ప్రభుత్వం అఖిల పక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయడంలో విఫలమైందన్నారు. కానీ మేకదాతు డ్యామ్ అంశంలో కర్నాటక సర్కారు మాత్రం దూసుకెళ్తున్నట్లు చెప్పారు.టీవీకే సర్కారుపై వస్తున్న విమర్శలకు విజయ్ కౌంటర్ ఇచ్చారు. తమిళనాడు జీవాధారం కావేది నది అన్నారు. ఈ అంశాన్ని రాజకీయం చేసే ఆలోచన తనకు లేదన్నారు. తమిళనాడు జలహక్కుల కోసం కావేరి అంశంలో కర్నాటక సర్కారుతో చర్చలు నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని సీఎం విజయ్ అన్నారు. అంశంలో సభ్యులందరూ ఏకాభిప్రాయంతో తీర్మానాన్ని సపోర్టు చేశారన్నారు.

# ఆందోళన వద్దు నేను మీతోనే ఉన్నా



**న్యూఢిల్లీ:** ప్రజాస్వామ్యానికి పార్లమెంట్ అత్యున్నత దేవాలయమని ప్రధాని నరేంద్ర మోదీ కొనియాడారు. పార్లమెంట్ సమావేశాల్లో ఇటీవల జరుగుతున్న ఆందోళనలు, అంతరాయాలతో కొత్తగా ఎన్నికైన ఎంపీలకు మాట్లాడే అవకాశం దక్కడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సభ సజావుగా సాగాలని, ప్రతి సభ్యుడూ తన అభిప్రాయాలను వెల్లడించేందుకు అవకాశమివ్వాలన్నారు.
పార్లమెంట్ వర్షాకాల సమావేశాల సందర్భంగా కొత్తగా ఎన్నికైన ఎన్‌డీఏ ఎంపీలతో శుక్రవారం నిర్వహించిన అల్పాహారం కార్యక్రమంలో మోదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. పార్లమెంట్ చరిత్రను అధ్యయనం చేయాలని సూచించారు. అందులోని చర్చలు, సమాచారాన్ని తెలుసుకుని తమ ప్రసంగాలను ప్రభావవంతంగా కొనసాగించాలని కోరారు. దేశాభివృద్ధి అనేది రాష్ట్రాల ప్రగతిపైనే ఆధారపడి ఉంటుందన్న ప్రధాని.. ప్రతీ ఎంపీ తన నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ఆయా పురోగతి పనులకు సంబంధించి అవసరమైతే నేరుగా తన కార్యాలయాన్ని(పీఎంఓ) సంప్రదించవచ్చు ని ఆయన చెప్పారు. పేదలు, కార్మికులు, రైతులు సహా అన్ని వర్గాల ప్రజలతో ఎంపీలు కలుసుకుని వారి సమస్యలను తెలుసుకోవాలన్నారు.ఈ సమావేశానికి శివసేన నుంచి ఏడుగురు, ఎన్‌సీపీఐ తరఫున 20 మంది, ఎన్‌సీపీ(అజిత్ పవార్ వర్గం) నుంచి ఇద్దరు సహా మొత్తం సుమారు 45 మంది ఎంపీలు హాజరయ్యారు. ఇటీవల టీఎంసీని వీడి ఎన్‌డీఏలో చేరిన ఎంపీలు, అలాగే ఉద్ధవ్ ఠాక్రే వర్గం నుంచి బయటకు వచ్చి ఏక్‌నాథ్ షిండే శివసేనలో చేరిన మాజీ శివసేన ఎంపీలకు ప్రధాని ప్రత్యేక భరోసానిచ్చారు. 'ఎన్‌డీఏ అనేది ఓ కుటుంబం. ఈ కూటమిలోని ప్రతి పార్టీకి చెందిన ఎంపీకి సమానమైన గౌరవం ఉంటుంది. నేను ఒక పార్టీకి మాత్రమే కాదు.. ప్రతి ఎంపీకి అండగా ఉంటాను. ఇందులో ఎలాంటి ఆందోళనా అవసరం లేదు' అని మోదీ చెప్పుకొచ్చారు. భేటీ అనంతరం ఒక్కో ఎంపీతో విడివిడిగా మాట్లాడిన మోదీ.. వారి వారి నియోజకవర్గాల పరిస్థితులు, అక్కడి ప్రజా , అభివృద్ధి కార్యక్రమాలపై ఆరా తీశారు.

# ఢిల్లీ జంతర్ మంతర్ ప్రాంతాన్ని ఎందుకు మూసివేయకూడదు:

**న్యూఢిల్లీ:** దేశ రాజధానిలో నిరసనలకు ప్రధాన వేదికగా ఉన్న జంతర్‌మంతర్ ప్రాంతాన్ని పూర్తిగా మూసివేయాలని ఎందుకు ఆలోచించడం లేదని కేంద్ర ప్రభుత్వాన్ని ఢిల్లీ హైకోర్టు ప్రశ్నించింది. నగరం నడిబొడ్డున జరిగే ఆందోళనలతో సాధారణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, మొత్తం నగరాన్ని అనవసరంగా బందీగా మార్చే పరిస్థితి ఉండకూడదని జస్టిస్ అమిత్ మహాజన్ వ్యాఖ్యానించారు. జంతర్‌మంతర్‌ను నిరసనల కోసం కొనసాగించాలా, వద్దా? అనేది ప్రభుత్వ నిర్ణయమే అయినప్పటికీ, తన వ్యక్తిగత అభిప్రాయం ప్రకారం ఇలాంటి కార్యక్రమాలు జరగకూడదని ఆయన స్పష్టం చేశారు.ఆల్ ఇండియా దళిత్ క్రిస్టియన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిటీ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ సందర్భంగా జస్టిస్ అమిత్ మహాజన్ ఈ వ్యాఖ్యలు చేశారు. జంతర్‌మంతర్ వద్ద శాంతియుత నిరసనకు అనుమతి కోరుతూ జులైలోనే దరఖాస్తు చేసుకున్నప్పటికీ.. ఢిల్లీ పోలీసులు ఇప్పటి వరకు అనుమతి ఇవ్వడం కానీ, తిరస్కరించడం కానీ చేయలేదని కోర్టుకు పిటిషనర్ తరఫు





న్యాయవాది సంజయ్ ఘోష్ తెలిపారు. నిరసనకు గరిష్ఠంగా 75 మంది మాత్రమే హాజరవుతారని, అయినప్పటికీ పోలీసులు దరఖాస్తుపై ఎలాంటి నిర్ణయం తీసుకోవడం లేదని ఆయన వాదించారు. ఈ సందర్భంగా జంతర్‌మంతర్‌ను ఎందుకు మూసివేయకూడదని జస్టిస్ మహాజన్ ప్రశ్నించారు. నగరంలో ఇలాంటి నిరసనలు జరగకూడదనేది తన అభిప్రాయమన్నారు. అది ప్రభుత్వ నిర్ణయమే అయినప్పటికీ.. నగర ప్రజలం దరినీ ఎందుకు ఇబ్బందులకు గురిచేయాలని న్యాయమూర్తి ప్రశ్నించారు. జంతర్‌మంతర్‌ను నిరసనల కోసం ప్రత్యేక ప్రదేశంగా కొనసాగించాలా, లేదా? అనే అంశాన్ని సుప్రీంకోర్టు ఇప్పటికే పరిశీలిస్తోందని కేంద్రం తరఫున హాజరైన అదనపు సొలిసిటర్ జనరల్ చేతన్ శర్మ కోర్టుకు తెలిపారు. దీనిపై జస్టిస్ మహాజన్ స్పందిస్తూ తన వ్యక్తిగత అభిప్రాయం ప్రకారం అక్కడ నిరసనలు ఉండకూడదని మరోసారి స్పష్టం చేశారు. అయితే, ఢిల్లీలో శాంతియుత, ప్రజాస్వామ్యబద్ధమైన నిరసనలకు అవకాశం ఉండదా? అని సంజయ్ ఘోష్ ప్రశ్నించారు. అది పోలీసులు నిర్ణయించాల్సిన విషయమని, నగరంలో నిరసనలకు అవకాశం కల్పించడం సాధ్యం కాకపోతే వారు తగిన నిర్ణయం తీసుకుంటారని జస్టిస్ మహాజన్ సమాధానమిచ్చారు. అయితే ఢిల్లీలో ప్రజాస్వామ్య నిరసనలకు అవకాశం లేదని ప్రభుత్వం బహిరంగంగా చెప్పాలని, తాము దానిని అంగీకరిస్తామని ఘోష్ అన్నారు.తాను ప్రజాస్వామ్య నిరసనలకు వ్యతిరేకం కాదని, అయితే వాటి వల్ల సాధారణ ప్రజల జీవనం స్తంభించకూడదనే అంశాన్నే ప్రస్తావిస్తున్నానని జస్టిస్ మహాజన్ చెప్పారు. షాహీన్‌బాగ్ కేసులో సుప్రీంకోర్టు శాంతియుత నిరసన హక్కును అదనపు సొలిసిటర్ జనరల్ చేతన్ శర్మ కోర్టుకు గుర్తించిందని సంజయ్ ఘోష్ గుర్తు చేయగా.. 'అవును.. కానీ నగరాన్ని బందీగా మార్చకూడదు కదా' అని న్యాయమూర్తి వ్యాఖ్యానించారు. అనంతరం ఆల్ ఇండియా దళిత్ క్రిస్టియన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిటీ దాఖలు చేసిన నిరసన అనుమతి దరఖాస్తుపై ఆగస్టు 8లోగా నిర్ణయం తీసుకోవాలని ఢిల్లీ పోలీసులను హైకోర్టు ఆదేశించింది.

# సంపాదకీయం

## హిందూజా సోదరులకు ఊరట

- బోఫోర్స్ కేసును కొట్టేసిన సుప్రీం
- 40 ఏళ్ల బోఫోర్స్ కేసుకు పడిన తెర

**న్యూఢిల్లీ,ఆగస్ట్ 07:** దాదాపు నాలుగు దశాబ్దాలుగా దేశ రాజకీయాల్లో చర్చనీయాంశంగా నిలిచిన బోఫోర్స్ కుంభకోణం కేసుకు తెరపడింది. దీని నుంచి హిందూజా సోదరులకు ఊరట కల్పిస్తూ ఢిల్లీ హైకోర్టు 2005లో ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ దాఖలైన చివరి పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. దీంతో ఈ కేసుకు సంబంధించిన న్యాయపరమైన ప్రక్రియ పూర్తిగా ముగిసింది. జస్టిస్ జేబీ పార్దీవాలా, జస్టిస్ వినోద్ కె. చంద్రన్‌తో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌ను విచారించింది. విచారణ వాయిదా వేయాలని పిటిషనర్ తరఫు న్యాయవాది కోరినా, కోర్టు అంగీకరించలేదు. ఇప్పటికే చాలా కాలం గడిచిందని పేర్కొంటూ పిటిషన్‌ను తిరస్కరించింది. విచారణ సందర్భంగా "హిందూజా సోదరులు, సీబీఐ వ్యవహారం ఇంకా ఎందుకు కొనసాగుతోంది? అన్ని కేసులను హైకోర్టు కొట్టేసింది కదా. ఇంకా ఎంతకాలం ఈ వ్యవహారం కొనసాగుతుంది?" అని జస్టిస్ పార్దీవాలా వ్యాఖ్యానించారు. దీనికి పిటిషనర్ తరఫు న్యాయవాది 1986లో ఈ ఒప్పందం జరిగిందని వివరించే ప్రయత్నం చేసినా, ధర్మాసనం మరిన్ని వాదనలు వినేందుకు నిరాకరించింది. 2005 మే 31న ఢిల్లీ హైకోర్టు హిందూజా సోదరులు శ్రీచంద్, గోపీచంద్, ప్రకాశ్ హిందూజాలతో పాటు స్వీడన్‌కు చెందిన ఏబీ బోఫోర్స్ కంపెనీపై ఉన్న క్రిమినల్ కేసులను కొట్టివేసింది. అప్పట్లో దర్యాప్తు తీరుపై కూడా సీబీఐని హైకోర్టు తీవ్రంగా తప్పుబట్టింది. ఆ తీర్పును సవాలు చేస్తూ సీబీఐ దాఖలు చేసిన అప్పీల్‌ను కూడా సుప్రీంకోర్టు 2018లో తిరస్కరించింది. అప్పీల్ దాఖలులో 4,522 రోజుల ఆలస్యం జరిగిందని పేర్కొంటూ దానిని స్వీకరించలేదు. 1986లో భారత ప్రభుత్వం స్వీడన్‌కు చెందిన ఏబీ బోఫోర్స్ సంస్థతో రూ.1,437 కోట్ల విలువైన 400 హోవిట్జర్ గన్‌ల కొనుగోలు ఒప్పందం చేసుకుంది. 1987లో ఈ ఒప్పందంలో అక్రమ కమీషన్లు చెల్లించారనే ఆరోపణలు వెలుగులోకి రావడంతో దేశవ్యాప్తంగా రాజకీయ దుమారం చెలరేగింది. అనంతరం సీబీఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టింది. తాజాగా సుప్రీంకోర్టు చివరి పిటిషన్‌ను కూడా కొట్టివేయడంతో బోఫోర్స్ కేసు చట్టపరంగా ముగిసినట్లైంది.

## రూ.వేల కోట్ల జరిమానా

- మెటాకు అమెరికా కోర్టు భారీ షాక్..

**న్యూఢిల్లీ,ఆగస్ట్07:** సోషల్ మీడియా దిగ్గజం మెటాకు అమెరికా కోర్టులో భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ ప్లాట్‌ఫామ్‌ల వల్ల యువత మానసిక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతోందని నిర్ధారించిన న్యూ మెక్సికో కోర్టు, కంపెనీకి 567 మిలియన్ డాలర్ల (సుమారు రూ. 5,400 కోట్లకు పైగా) జరిమానా విధిస్తూ సంచలన తీర్పు ఇచ్చింది. ఈ కేసు విచారణలో భాగంగా రెండో దశలో జడ్జి బ్రయాన్ బీడ్‌షీడ్ ఈ ఆదేశాలు జారీ చేశారు. తీర్పు ప్రకారం జరిమానా మొత్తంలో 420 మిలియన్ డాలర్లు సోషల్ మీడియా వల్ల ప్రభావితమైన యువతకు చికిత్సా సేవల కోసం కేటాయించాలని న్యాయస్థానం స్పష్టం చేసింది. మిగిలిన నిధులను రాబోయే ఐదేళ్లలో అవగాహన, నివారణ కార్యక్రమాలు, స్క్రీనింగ్ సేవలు, ఇతర సంబంధిత ఖర్చుల కోసం వినియోగించాలని ఆదేశించింది. ఈ కేసులో గత మార్చి నెలలో వెలువడిన తీర్పునకు ఇది కొనసాగింపు కావడం గమనార్హం. ఆ సమయంలో మెటా ఉద్దేశపూర్వకంగానే పిల్లల మానసిక ఆరోగ్యానికి హాని కలిగించిందని, లైంగిక దోపిడీకి సంబంధించిన సమాచారాన్ని దాచిపెట్టిందని నిర్ధారించిన జ్యూరీ, కంపెనీకి 375 మిలియన్ డాలర్ల సివిల్ పెనాల్టీ విధించింది. ఈ కేసు విచారణలో ప్రాసిక్యూటర్లు మెటా ప్లాట్‌ఫామ్‌లలో కీలక మార్పులు చేయాలని కోరారు. ముఖ్యంగా యువతను వ్యసనపరులుగా మార్చే ఫీచర్లను నియంత్రించాలని, వయసు నిర్ధారణ పద్ధతులను కఠినతరం చేయాలని, పిల్లల లైంగిక దోపిడీని అరికట్టేందుకు డిఫాల్ట్ ప్రైవసీ సెట్టింగులను మెరుగుపరచాలని వాదించారు. అయితే, ప్రాసిక్యూటర్ల అభ్యర్థనలను కోర్టు పాక్షికంగానే అంగీకరించింది. 13 ఏళ్లలోపు పిల్లలకు వయసు నిర్ధారణను తప్పనిసరి చేయాలన్న వాదనను తోసిపుచ్చింది. అమెరికాలోని 'చిల్డ్రన్స్ ఆన్‌లైన్ ప్రైవసీ ప్రొటెక్షన్ యాక్ట్' (సీఓపీపీఏ) ప్రకారం కేవలం వయసు నిర్ధారణ కోసం పిల్లల నుంచి వ్యక్తిగత సమాచారం సేకరించడం కుదరదని కోర్టు స్పష్టం చేసింది. అంతేగాక ఇతర సోషల్ మీడియా కంపెనీలకు లేని నిబంధనలను కేవలం మెటాపై మాత్రమే విధించడం సరికాదని, అది కంపెనీపై అనవసర భారం మోపుతుందని అభిప్రాయపడింది. ఈ తీర్పుపై మెటా ఇంకా స్పందించలేదు. ఇదిలా ఉంటే.. ఇటీవల మెటాకు చెందిన ఏఐ మోడల్ సైబర్ సెక్యూరిటీ పరీక్షల్లో భాగంగా బయటి సర్వీస్‌లోకి హ్యాక్ చేయడం, టెక్నాలజీపై నియంత్రణకు సంబంధించి కొత్త ఆందోళనలను రేకెత్తించింది.

## రాహుల్ ప్రయాగ్‌రాజ్ సభకు అనుమతి



**న్యూఢిల్లీ,ఆగస్ట్7:** ఆగస్టు 8న ప్రయాగ్‌రాజ్‌లో రాహుల్ గాంధీ తలపెట్టిన 'ఛాత్రోన్ కీ గూంజ్' (విద్యార్థుల గళం)సభకు యోగీ సర్కారు అనుమతిచ్చింది. పేపర్ లీకులు, నిరుద్యోగంపై విద్యార్థులతో రాహుల్ గాంధీ ఈసభలో ముఖాముఖి చర్చించనున్నారు.అయితే ముందుగా సభా వేదిక అయిన కేపీ గ్రౌండ్‌కు గతంలో ఇచ్చిన అనుమతిని రద్దు చేసి తీవ్ర ఉత్కంఠకు కారణమైన కాయస్థ పాఠశాల (కేపీ) ట్రస్ట్.. గురువారం అర్ధరాత్రి వెనక్కి తగ్గింది. కొన్ని షరతులతో సభ నిర్వహణకు మళ్లీ అనుమతి ఇస్తున్నట్లు ప్రకటించింది. సదస్సుకు పర్మిషన్ రావడంతో కాంగ్రెస్ శ్రేణులు సభా ఏర్పాట్లు చేస్తున్నారు.

# కొనసాగుతున్న అమెరికా కుట్రలు!



పశ్చిమాసియాలో ఎప్పుడు ఏం జరగనుందో, శాంతి ఎప్పుడు నెలకొంటుందో ఎవరికీ తెలియని స్థితి. సంక్షోభపు తొలి రోజుల్లో తాపీగా అసలేమీ జరగనట్లు, జరిగినా మనకేమీ కాదన్నట్లు నిమ్మకు నీరెత్తినట్లు ఉన్న మన ప్రధాని నరేంద్రమోడీ ఇటీవల మనకు అవసరమైన ఎరువులు, ఇంధనం, గ్యాస్ దిగుమతుల గురించి సమీక్ష జరపాల్సి వచ్చింది. అఫ్ కోర్స్, పార్లమెంటుకు వచ్చి ఇరాన్‌పై దాడులతో దేశం ఎదుర్కొంటున్న సమస్యల గురించి ఇంతవరకు చర్చించాలన్న ఆలోచన రాలేదనుకోండి. ఇక మోడీ జిగినీ దోస్తు డోనాల్డ్ ట్రంప్ నాయకత్వంలోని అమెరికాకు దెబ్బమీద దెబ్బ తగులుతున్నా బుద్ధిరావటం లేదు. ఫిబ్రవరి 28న ఇజ్రాయిల్‌తో కలసి ఇరాన్ మీద ఉత్తి పుణ్యానికి చేసిన దాడులతో స్వయంగా సష్టించిన సంక్షోభం నుంచి బయటపడేందుకు దిక్కుతోచటం లేదు. ఇరాన్‌తో ఒక రోజు యుద్ధం అంటాడు మరోరోజు శాంతి ఒప్పందం అని చెబుతాడు. మరుసటిరోజే ఉల్లంఘించి ఇరాన్‌ను చావు దెబ్బతీస్తా అంటూ దాడు లకు తెగబడతాడు. కొద్ది రోజుల తరువాత ఇరాన్ దిగివచ్చింది గనుక నిలిపివేశా నంటాడు. ప్రారంభం నుంచీ ఇదే తంతు. ఇప్పుడు మరోసారి ఒప్పందం గురించి మాట్లాడుతున్నాడు. 'క్షణక్షణముల్ జవరాండ్ర చిత్తముల్' అని కవి ఆడవారిని ఆడిపోసుకున్నాడు గానీ ట్రంప్‌ను చూస్తే కచ్చితంగా తిరగరాసి ఉండేవాడు. నవంబరు మూడవ తేదీన జరిగే మధ్యంతర ఎన్నికల్లో ఏదోవిధంగా గట్టేందుకు పశ్చిమా సియాలో ట్రంప్ ఇంకా కుట్రలను కొనసాగిస్తూనే ఉన్నాడు.ఎక్కడో జరిగిన పేలుడులో ఇద్దరు తమ సైనికులు మరణించారనే సాకుతో ఒప్పందాన్ని పక్కన పెట్టి లెబనాన్‌పై మరోసారి దాడులకు ఇజ్రాయిల్ పూనుకుంది. ఐక్య అరబ్ ఎమిరేట్స్(యుఏయి) గల్ఫ్ దేశాల్లో ఇరాన్‌కు వ్యతిరేకంగా ఇజ్రాయిల్‌తో నేరుగా జట్టుకట్టింది, విభీష ణుడి పాత్ర పోషిస్తున్నది. దానికి అమెరికా మద్దతు సరేసరి. లెబనాన్‌లో సమాంతర ప్రభుత్వాన్ని నడుపుతున్న ఇరాన్ అనుకూల హిజబుల్లా నాయకత్వాన్ని హతమార్చేందుకు, దానికి పట్టున్న దక్షిణ లెబనాన్ ప్రాంతాలపై ఇజ్రాయిల్ దాడులు చేయటమే కాదు, అనేక ప్రాంతాలను ఆక్రమించుకున్నది. యుఏయి నగరమైన దుబాయ్‌లో ఏడు చోట్ల పేలుళ్లు జరిగా యంటే ఎందుకు అన్నది వేరే చెప్పనవసరం లేదు. ఇరాన్ మద్దతు ఉన్న ఎమెన్‌లోని హౌతీలు ఎర్ర సముద్రం-అరేబియా సముద్రాలను కలిపే బాబ్ ఎల్ మండాబ్ జల సంధిలో ఆంక్షలు విధించి ఉల్లంఘించిన సౌదీ అరే బియా నౌకలపై దాడి చేశారు. దానికి ప్రతిగా ఇరాక్‌లోని ఇరాన్ అనుకూల సాయుధ శక్తులపై అమెరికాతో కలసి సౌదీ వైమానిక దాడులు చేసింది. వీటన్నింటినీ చూసినపుడు నేరుగా దాడులు చేస్తే జరిగేదేమీ లేకపోగా పరువు పోగొట్టుకోవాల్సి వస్తుందనే ఎత్తుగడతో అమెరికా తన తొత్తులతో ఆ పని చేయిస్తున్నది.అమెరికా అతి తెలివితేటలను గమనించి ఇరాన్ కూడా తన వ్యూహాన్ని మార్చుకున్నది.ట్రంప్‌ను ఒక మూలకు నెట్టేందుకు పశ్చిమాసియాలో తనకు అనుకూలంగా పనిచేసే సాయుధ శక్తులన్నింటిని రంగంలోకి దించింది. ప్రాంతీయ రంగాలను విస్తరిస్తామని, ఉక్కిరిబిక్కిరి చేసే ఎత్తుగడలను అనుసరిస్తామని పరోక్షంగా ప్రత్యక్షంగా చెబుతూనే ఉంది. అమెరికా మాదిరే తాను కూడా మద్దతుదార్లతో కాగల కార్యాలను నడిపిస్తామని చెబుతోంది. పాకిస్థాన్ ద్వారా భుజాలపై పెట్టుకొని విమానాలు, క్షిపణులను కూల్చివేసే ఆయుధాలను టెహరాన్‌కు చైనా అందించిందనే వార్తలు వచ్చాయి. అవి నిజమో కాదో గానీ తన మిత్రదేశాలకు అమెరికా ఎలా ఆయుధాలు పంపుతున్నదో ఇరాన్ కూడా తన శ్రేయోభిలాషుల నుంచి అలాంటి సాయం పొందితే తప్పేమిటి! ఇరాన్‌పై దాడుల ప్రారంభంలో సంయమనం పాటించిన హౌతీ సాయుధులు తొమ్మిది నెలల విరామం తరువాత గతనెల మూడో వారంలో ఎర్ర సముద్రంలో దాడులకు ఉపక్రమించారు. హోర్ముజ్ జలసంధిపై అమెరికా కేంద్రీకరణను దెబ్బతీసేందుకే ఇది అన్నది స్పష్టం. కీలకమైన ఎర్ర సముద్రం, ఏడెన్ జలసంధిపై పట్టు కోసం సౌదీని ప్రోత్సహించిన అమెరికా ఎమెన్ మీద దీర్ఘకాలం దాడులు చేయించింది. ఆక్రమంలో ఇరాన్‌కు మద్దతిచ్చే హౌతీలు రాజధాని సనాతో సహా అనేక ప్రాంతాలపై పట్టు సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. ప్రస్తుతం సౌదీ అరేబియా ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా చమురు ఎగుమతి చేస్తున్నది. దాన్ని దెబ్బతీసే ఎత్తుగడ కూడా హౌతీల దాడుల వెనుక ఉందని చెబుతున్నారు. గతేడాది అమెరికా వైమానిక దాడులను తట్టుకొని నిలిచిన హౌతీల బలాన్ని తక్కువ అంచనా వేయకూడదు. పెంటగన్ దాడుల్లో దాని ప్రభుత్వ ప్రధాని, తొమ్మిది మంత్రులు మరణించిన తరువాత కూడా అది తట్టుకొని నిలవటంతో అమెరికా రాజీకీ వచ్చి దాడులు నిలిపింది. 2015 తరువాత తొలిసారిగా హౌతీల ప్రతినిధులు తమ ఆధీనంలోని సనా నగరం నుంచి ప్రత్యేక విమానంలో ఇరాన్ సుప్రీం లీడర్ అయాతుల్లా అలీ ఖమేనీ అంత్యక్రియలకు హాజరై సురక్షితంగా తిరిగి రావటమే కాదు ఇరాన్ రివల్యూషనరీ గార్డులు, క్షిపణులు, డ్రోన్ల తయారీకి అవసరమైన విడిభాగాలను కూడా వెంట తీసుకువచ్చినట్లు వార్తలొచాయి. ఇరాన్‌తో సంప్రదింపులలో ఉన్నట్లు ట్రంప్ చెప్పాడు. ఓమన్‌తో కలసి హోర్ముజ్ జలసంధి మార్గాలను సమన్వయ పరుచు కొనేందుకు దాదాపు ఒక అవగా హనకు వచ్చినట్లు ఇరాన్ చెబుతోంది. అదే జరిగితే, దానికి అమెరికా అడ్డుకాలు పెట్టకపోతే మంచిదే, వాషింగ్టన్ నుంచి అలాంటి పరిణామాన్ని ఆశించవచ్చా! ?

# ప్రాజెక్టులు నిండగానే పండగకాదు...



ఎల్‌నినో ప్రభావం వల్ల మొన్నటిదాకా ముఖం చాటేసిన వానలు.. ఇప్పుడు రాష్ట్రాన్ని తడిసి ముద్ద చేస్తున్నాయి. రిజర్వాయర్లలోకి నీటి ప్రవాహం పెరుగుతుండటంతో రైతుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. దీంతో ప్రభుత్వాధినేతలు మోముల్లో సంతోషం వెల్లివిరుస్తోంది. రాష్ట్రంలో వర్షాలు కురవకుండా ఉండాలి.. తద్వారా సర్కారు బదనాం కావాలని ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ కోరుకున్నట్టు, అందుకోసం తమిళనాడు వెళ్లి మళ్లీ తాంత్రిక, క్షుద్రపూజలు చేసినట్టు కాంగ్రెస్ నేతలు దుయ్యబట్టారు. ఈ అంశం రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపింది. సరే... ఈ అంశాన్ని కాసేపు పక్కనబెడితే, ఇప్పుడు తెలంగాణలో ముమ్మరంగా వర్షాలు పడుతున్న నేపథ్యంలో రైతుల సమస్యలు పూర్తిగా తీరినట్టేనా? సాగు పరిస్థితి బాగైనట్టేనా? అంటే ఎట్టి పరిస్థితుల్లోనూ కాదంటున్నారు వ్యవసాయ నిపుణలు, రైతు నేతలు. వాస్తవ పరిస్థితులు, గణాంకాలు ఇదే విషయా న్ని తేటతెల్లం చేస్తున్నాయి. ప్రకృతి కరుణిం చక పోవటంతోపాటు కల్తీ విత్తనాలు, ఎరువులు, మద్దతు ధరలు లేకపోవటం, మధ్య దళారీలు రాజ్యమేలటం తదితరాం శాలు అన్నదాతను కుదేలు చేస్తున్నాయి. ఎల్‌నినో కారణంగా ఇప్పటి వరకు రాష్ట్రంలోని పదహారు జిల్లాల్లో లోటు వర్షపాతం నమోదైంది. భూగర్భజలాలు 9.46 మీటర్లకు పడిపోయాయి. చెరువులు, కుంటలలోకి తగినంత నీరు రాలేదు.ప్రధాన ప్రాజెక్టు శ్రీరాంసాగర్, శ్రీశైలం, నాగార్జున సాగర్, కడెం ప్రాజెక్టుతోపాటు 38 మధ్య తరహా ప్రాజెక్టులకు నీరు రాలేదు. రాష్ట్ర ప్రభుత్వం ఎల్‌నినో కారణంగా మెట్ట పంటలు వేయాలని ప్రచారం చేస్తోంది. కాళేశ్వరం ప్రాజెక్టులోకి వస్తున్న వరద నీటిని ఎత్తిపోయాలని ప్రతిపక్షపార్టీలు ఆందోళన చేస్తున్నాయి. ప్రభుత్వం దెబ్బతిన్న కాళేశ్వరం ప్రాజెక్టులో తగినంత నీటి నిల్వ లేనందున (94మీటర్లు) కన్నెపల్లి, అన్నారం, సుందిళ్ల పంపులు పనిచేయవని ప్రభుత్వం చెబుతోంది. అవకాశం ఉన్న మేరకు కాళేశ్వరం నీటిని వాడుకోవాలి. 2015 నుండి 2018 వరకు కరువుల వల్ల యేటా ఆరు వేలకోట్ల రూపాయల పంటనష్టం వాటిల్లిం దన్నని నిపుణుల అంచనా. వాస్తవానికి 2018 నుండి 2025 వరకు అతివర్షాలతో పంటలు దెబ్బతిన్నప్పటికీ వరి పంట విస్తారంగా పడింది. యాసంగి వానాకాలం కలిపి వరి పంట 140 లక్షల ఎకరాలు సాగుచేయగా 2.85 కోట్ల టన్నుల వరిధాన్యం ఉత్పత్తి అయ్యింది. కానీ, 2026 ఎల్‌నినో కారణం గా వరి పంటలకు తగినంత నీరు లేదని వాతావరణ శాఖ చెబుతున్నది. మహారాష్ట్రలో కురిసిన వర్షాలకు శ్రీశైలం లోకి, శ్రీరాం సాగర్‌లోకి కొంత నీరు వచ్చిన మాట నిజమే అయినా వర్షాల కోసం ఇంకా రైతులు ఎదురు చూస్తూనే ఉన్నారు. కాగా ప్రభుత్వం మాత్రం ముతకధాన్యాలు, చిరుధాన్యాలు వేయాలంటూ చెప్పటం గమనార్హం.మరోవైపు వానాకాలం తొలకరి సాగు కాకముందే కొన్ని విత్తన కంపెనీలు తప్పుడు బ్రాండ్‌లతో విత్తనాలను విస్తృత ప్రచారం చేసి అమ్మకాలు సాగిస్తున్నాయి. విత్తనాలపై ధృవీకరణ సర్టిఫికెట్ లేకుండానే విత్తనాలను అమ్మారు. ధరలు పెంచారు. వీటిపై ప్రభుత్వ నియంత్రణ లేదు. వ్యవసాయ కమిషనరేట్ గత దశాబ్ధకాలంగా విత్తనాల అమ్మకంలో జరుగుతున్న లోపాలపై చర్యలు తీసుకోవడం లేదు. వందల క్వింటాళ్లు కల్తీ విత్తనాలు పట్టుబడ్డా కమిషనరేట్ నిమ్మకు నీరెత్తినట్టుగా ఉండటం శోచనీయం. జిల్లా వ్యవసాయ శాఖాధికారులు తమ సిబ్బందితో మంచి విత్తనాలను సరఫరా చేయడానికి ఎలాంటి చర్యలు తీసుకోకపోవటం వారి నిర్లక్ష్యానికి పరాకాష్ట. కాగా కేంద్ర ప్రభుత్వం జూన్ చివరి వారంలో మద్దతు ధరలు ప్రకటించింది. కానీ, అవి 2026 అక్టోబర్ 1 నుండి అమల్లోకి వస్తాయి. అందువల్ల, ప్రస్తుతం పాత ధరలకే పంటలను కొనుగోలు చేస్తున్నారు. వ్యవసాయోత్పత్తుల నాణ్యతా ప్రమాణాలు సరిగా లేవనే సాకుతో మధ్య దళారులు ధరలను తగ్గించి కొనుగోలు చేస్తున్నారు.ఐకెపి, సహకార సంఘాలు, మిల్లర్లు, సివిల్ సప్లైశాఖ, మార్క్‌ఫెడ్ శాఖలు రైతుల నుండి కొనుగోలు చేసే సందర్భంలో మోసాలకు పాల్పడుతున్నాయి. మరో వైపు నాణ్యతా ప్రమాణాలు సరిగా లేవనే కారణంతో అన్నదాతకు నష్టం చేకూర్చటం పరిపాటిగా మారింది. వాస్తవానికి మధ్య దళారీలను తొలగించి కనీస మద్దతు ధరలకు కొనుగోలు చేయడానికి విధి విధానాలను రూపొం దించాల్సిన సర్కారు అందుకు భిన్నంగా మిన్నకుండి పోతోంది. ఇలాంటి పరిస్థితుల్లో కేవలం ప్రాజెక్టులు నిండాయని చెప్పి, సంబరపడిపోతే సరిపోతుందా? అనే ప్రశ్న ఉదయించకమానదు. అందువల్ల అన్నదాతను అన్ని రకాలుగా ఆదుకునేందుకు సర్కారు సన్నద్ధం కావాలి.

# సుబ్రహ్మణ్య స్వామికి ప్రీతికరమైన రోజు 'ఆడికృత్తిక'- ఈ పూజ చేస్తే కుజ, నాగ దోషాలు తొలగుతాయట!

జ్యోతిష్య శాస్త్రం ప్రకారం కుజ దోషం, నాగదోషం కారణంగా వివాహ సంబంధిత సమస్యలు, సంతానం కలగక పోవడం, జీవితంలో ఎదుగుదల లేకపోవడం వంటి సమస్యలు ఎదురవుతాయి. పురాణాల ప్రకారం కుజ గ్రహానికి అధిపతి సుబ్రహ్మణ్యుడు. ఈ స్వామిని పూజిస్తే ఎలాంటి దోషాలైనా తొలగుతాయని విశ్వాసం. సుబ్రహ్మణ్యుని ఆరాధనకు ప్రతి మంగళవారం శ్రేష్టమైనది. అలాగే చవితి తిథి, ఆషాఢ మాసంలో వచ్చే కృత్తికా నక్షత్రం రోజు, మార్గశిర మాసంలో వచ్చే సుబ్రహ్మణ్య షష్ఠి మరింత ప్రత్యేకం. ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యుని ఆరాధనకు విశిష్టమైన ఆడికృత్తిక గురించి ఈ కథనంలో తెలుసుకుందాం.



### ఆడికృత్తిక అంటే?

స్కంద పురాణం ప్రకారం సుబ్రహ్మణ్యుని జన్మ నక్షత్రం కృత్తికా నక్షత్రం. ప్రతి మాసంలో కృత్తికా నక్షత్రం వచ్చినప్పటికీ ఆషాఢ మాసంలో వచ్చే కృత్తికా నక్షత్రం మరింత ప్రత్యేకం. ద్రవిడ సంప్రదాయం ప్రకారం తమిళులకు ఆషాఢ మాసం అత్యంత పవిత్రమైనది. ఈ మాసంలో వచ్చే కృత్తికా నక్షత్రాన్ని ఆడికృత్తిక అంటారు. 'ఆడి' అంటే తమిళంలో ఆషాఢం అని అర్థం. ఆడికృత్తిక అంటే సుబ్రహ్మణ్య స్వామికి అత్యంత ప్రీతిపాత్రమైన ఆషాఢ మాసంలో వచ్చే పండు గ. ముఖ్యంగా తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ లలో ఈ పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారు. ఆషాఢ మాసంలో వచ్చే ఈ నక్షత్రం రోజు స్వామిని పూజిస్తే విశేష ఫలితాలు ఉంటాయని శాస్త్రం చెబుతోంది. ఆడికృత్తిక గురించి మరిన్ని విశేషాలు తెలుసుకుందాం.

### ఆడికృత్తిక ఎప్పుడు?

తెలుగు పంచాంగం ప్రకారం ఆగస్టు 7, శుక్రవారం ఆషాఢ మాసంలో వచ్చే కృత్తిక నక్షత్రం సందర్భంగా ఈ రోజునే ఆడికృత్తిక పర్వదినాన్ని జరుపుకోవాలని పంచాంగ కర్తలు సూచిస్తున్నారు.

### ఆడికృత్తిక విశిష్టత

వివాహం ఆలస్యం అవుతున్న వారు, సంతానం లేనివారు, జీవితంలో స్థిరత్వం లేక కష్టాలు ఎదుర్కొంటున్న వారు ఆడికృత్తిక రోజున ఉపవాసం ఉండి సుబ్రహ్మణ్యుడిని పూజిస్తే శుభ ఫలితాలు కలుగుతాయని భక్తుల నమ్మకం.

### ఆరుపడై వీడులలో ప్రత్యేక పూజలు

తమిళనాడులోని సుప్రసిద్ధ సుబ్రహ్మణ్యస్వామి ఆలయాలైన ఆరుపడై వీడు పళని, తిరుత్తణి, స్వామిమలై, తిరుచెందూర్, పాజమలై, తిరుప్పరంకుండ్రం మొదలైన ఆరు సుబ్రహ్మణ్య క్షేత్రాలు సుబ్రహ్మణ్య స్వామి నివసించే 6 ఇళ్లుగా చెబుతారు. తమిళంలో 'వీడు' అంటే ఇల్లు అని అర్థం. ఈ ఆరు సుబ్రహ్మణ్య క్షేత్రాలలో ఆడికృత్తిక పండుగను ఘనంగా నిర్వహిస్తారు.

### ఆడికృత్తిక పూజ విధానం

ఆడికృత్తిక పర్వదినం రోజు సంతానం కోరుకునే వారు నియమ నిష్టలతో ఉపవాసం ఉండాలి. సూర్యోదయానికి ముందే నిద్ర లేచి శుచియై ముందుగా పూజామందిరాన్ని శుభ్రం చేసుకొని వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి పటాన్ని గంధం కుంకుమలతో అలంకరించాలి. అలాగే వినాయకుడు, శివపార్వతుల చిత్రపటాలను కూడా ప్రతిష్ఠించుకోవాలి. సుబ్రహ్మణ్యుని ఎరుపు రంగు పూలతో పూజించాలి. ఎర్ర చందనం సమర్పించాలి.

### పిండి దీపాలు

ముందురోజు రాత్రే బియ్యాన్ని నీటిలో నానబెట్టి ఉంచుకోవాలి. పండుగ రోజు ఉదయాన ఈ బియ్యాన్ని ఇంట్లోనే పిండిగా తయారుచేసి అందులో బెల్లం, ఆవు నెయ్యి కలిపి, ఆ మిశ్రమంతో 5, 9 లేదా 11 ప్రమిదలు తయారు చేసుకోవాలి. ఈ ప్రమిదల్లో ఆవునెయ్యి పోసి వత్తులు వేసి దీపారాధన చేయాలి. ఈ దీపాలను సుబ్రహ్మణ్యస్వామి ఎదుట ఉంచి అక్షింతలతో దీపపూజ చేయాలి.

### ఈ పారాయణాలు చేయాలి

సుబ్రహ్మణ్య స్వామి అనుగ్రహం కోసం ఈ రోజు సుబ్రహ్మణ్య అష్టకం, సుబ్రహ్మణ్య భుజంగ స్తోత్రం, శ్రీ సుబ్రహ్మణ్యస్వామి చరిత్ర విధిగా పారాయణ చేయాలి.

### ఈ నైవేద్యాలు సమర్పించాలి

సుబ్రహ్మణ్యునికి నువ్వులు, బెల్లం, నెయ్యి కలిపి చేసిన చిమ్మిలి, పచ్చి పాలు, వడపప్పు, అరటి పండ్లు నివేదించాలి. చివరలో తాంబూలం సమర్పించి నమస్కరించుకోవాలి. ఈ విధంగా సాయంత్రం వరకు ఉపవాసం ఉండి సాయంత్రం నక్షత్ర దర్శనం చేసుకుని దైవ ప్రసాదంగా పిండి దీపము, చిమ్మిలి, వడపప్పు, అరటి పండ్లు స్వీకరించాలి. అనంతరం భోజనం చేసి ఉపవాసాన్ని విరమించవచ్చు.

### ఈ నియమాలు తప్పనిసరి


ఆడికృత్తిక రోజు ఉల్లి వెల్లుల్లి తినరాదు. మద్య మాంసాలు ముట్టరాదు. ఆడికృత్తిక ముందు రోజు రాత్రి, పండుగ రోజు రాత్రి కూడా బ్రహ్మచర్యం పాటించాలి. ఇలా చేయడం వలన సుబ్రహ్మణ్య స్వామి వారి విశేష అనుగ్రహం కలుగుతుందని విశ్వాసం.


కావడి ఉత్సవాలు

ఆడికృత్తిక పర్వదినం రోజు సుబ్రహ్మణ్యస్వామి ఆలయాల్లో కావడి ఉత్సవం విశేషంగా జరుగుతుంది. సుబ్రహ్మణ్యస్వామి అనుగ్రహం కోసం ఈ రోజు భక్తులు పాలు, పెరుగు, నీళ్లు వంటి పవిత్ర ద్రవ్యాలను కావళ్లలో నింపుకుని సుబ్రహ్మణ్య స్వామి ఆలయాలకు ఊరేగింపుగా వెళ్లి వాటిని సమర్పిస్తారు. అనంతరం ఈ పవిత్ర జలాలతో స్వామికి అభిషేకం నిర్వహిస్తారు. ఇలా కావడి మోయడం వలన సంతానలేమి సమస్యల నుంచి విముక్తి

# తాళ్లపాకలో బ్రహ్మోత్సవ శోభ- అన్నమయ్యకు అక్షరాభ్యాసం చేసిన చెన్నకేశవ స్వామి ఆలయ విశేషాలు ఇవే!

ఆంధ్రప్రదేశ్‌లోని అన్నమయ్య జిల్లా, రాజంపేటకు 8 కి.మీ దూరంలో ఉన్న తాళ్లపాకలో శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయం కలదు. సుప్రసిద్ధ వాగ్గేయకారుడు తాళ్లపాక అన్నమాచార్యుల జన్మస్థలంగా ఈ క్షేత్రం ప్రసిద్ధి చెందింది. దాదాపు 32 వేల కీర్తనలు రచించిన అన్నమయ్య చెన్నకేశవ స్వామి భక్తుడు. అంతేకాదు అన్నమయ్య పూర్వీకులు సైతం ఈ స్వామి భక్తులే. అన్నమయ్యకు స్వామి వారు స్వయంగా అక్షరాభ్యాసం చేయించారని స్థానిక పురాణాలు చెబుతాయి. జులై 25, శనివారం నుంచి చెన్నకేశవ స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు జరగనున్న నేపథ్యంలో ఈ చరిత్ర గురించి ఈ కథనంలో తెలుసుకుందాం.





### ఆలయ చరిత్ర

తిరుపతికి దాదాపు 95 కి.మీ దూరంలో ఉన్న తాళ్లపాకలో వెలసిన శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయం శ్రీ వైష్ణవ దివ్యక్షేత్రాలలో ఒకటిగా భాసిల్లుతోంది. ఈ దేవాలయం చారిత్రక ప్రసిద్ధి చెందినది. దేవాలయం వద్ద లభించిన శాసనాల ప్రకారం హైహవ వంశీయులు ఈ ప్రాంతాన్ని పాలించినట్లు తెలుస్తుంది. ఈ దేవాలయంలో చెన్నకేశవ స్వామిని త్రేతాయుగంలో కార్తవీర్యార్జునుడు ప్రతిష్ఠించినట్లు స్థలపురాణం ద్వారా తెలుస్తోంది.

### ఉత్తర వాహినిగా చంద్రవంక

ఈ ప్రాంతంలో చంద్రవంక నది తన గమన దిశను మార్చుకుని ఉత్తరంగా ప్రవహించడం వలన ఈ నది ఉత్తర వాహిని అయ్యింది. అందుచేతనే ఈ ఆలయం మహిమాన్విత క్షేత్రంగా ప్రసిద్ధి పొందింది. శ్రీనాథుని పల్నాటి చరిత్రలో ఈ ఆలయం ప్రాధాన్యత గురించి వివరంగా వర్ణించి ఉంటుంది. శ్రీనాథుడు పల్నాటి వీరచరిత్రను ఈ ఆలయంలోనే రచించడం ప్రారంభించాడట. ఈ ఆలయంలో మంటప స్తంభాలు చోళ రాజుల కాలం నాటి శిల్పకళా శోభకు సాక్ష్యాలుగా నిలుస్తాయి.

### ఆలయ విశేషాలు

శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయం ఆలయంలో కొలువై ఉన్న శ్రీ చెన్నకేశవ స్వామి నాలుగు చేతులలో శంఖు, చక్ర, గదా, అభయ హస్తాలతో భక్తులను అనుగ్రహిస్తున్నారు. అలాగే శ్రీకృష్ణుడు, సుదర్శన చక్రం, గోపాల స్వామి, ఆంజనేయ స్వామి వారి ఉపాలయాలను కూడా దర్శించుకోవచ్చు. ద్రావిడ నిర్మాణ శైలిలో అద్భుతంగా నిర్మితమైన ఈ ఆలయంలో నల్లరాతితో చెక్కిన సుదర్శన చక్రం, దాని కింద ఉన్న నవనీత కృష్ణుడు అంటే వెన్న ముద్ద పట్టుకున్న కృష్ణుడు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి.

### అబ్బురపరిచే శిల్పకళా నైపుణ్యం

దాదాపు 13 వ శతాబ్దంలో నిర్మించబడిన ఈ దేవాలయ ప్రధాన ద్వారం వద్ద ధ్వజస్తంభం దీనిపై స్వామి విగ్రహం చెక్క, కంచుతో చేయబడి ఉంది. దేవాలయ గాలిగోపురం ముందు ధ్వజస్తంభం ప్రక్కన బ్రహ్మోత్సవాల సమయంలో స్వామి వారి కళ్యాణానికి వినియోగించే కళ్యాణ మండపం ఉంది. ప్రధాన దేవాలయం ముందు బలిపీఠం ఉంది. బలిపీఠానికి దక్షిణం వైపు కప్పక స్తంభం, ఉత్తరాన గిలకల బావి ఉన్నాయి. గర్భగుడి ముందు ఉన్న రంగ మండపంలో నాలుగు రాతి స్తంభాలు ఉన్నాయి. వాటిపై శ్రీ మద్భాగవతము, శ్రీమన్నారాయణ అవతారం, శ్రీ మహాభారతం, శ్రీమద్ రామాయణ గాథలు అద్భుతంగా చెక్కబడి ఉన్నాయి.

### కప్పక స్థంభం

ప్రధాన ఆలయానికి వెలుపల గరుడ ధ్వజ స్తంభాన్ని ప్రతిష్ఠించు సమయంలో దాని పై భాగం కొంత విరిగింది. ఆ విరిగిన భాగాన్ని దేవాలయ ఆవరణ లోపల ధ్వజస్తంభం పక్కన ప్రతిష్ఠించారు. దీనిని కప్పక స్తంభంగా పిలుస్తారు. దీని చుట్టూ ప్రదక్షిణలు చేస్తే కోరిన కోర్కెలు తీరతాయని భక్తుల విశ్వాసం.

### బ్రహ్మోత్సవాలు

ప్రతి ఏటా ఆషాఢ మాసంలో తొలి ఏకాదశి నుంచి 9 రోజుల పాటు శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయం బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతాయి. ఈ ఏడాది జూన్ 25 శనివారం నుంచి ప్రారంభం కానున్నాయి.

### బ్రహ్మోత్సవాల షెడ్యూల్

శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలకు జూలై 24న అంకురార్పణతో శ్రీకారం చుడతారు. జులై 25 నుంచి ఆగస్టు 2 వరకు స్వామి, అమ్మవార్లు ప్రతిరోజూ వివిధ దివ్య వాహనాలపై మాడవీధుల్లో విహరించి భక్తులకు దర్శమిస్తారు. జూలై 30న సాయంత్రం 6 గంటలకు కల్యాణోత్సవం, ఆగస్టు 3న సాయంత్రం 6 గంటలకు పుష్పయాగం జరగనుంది.

### ఆధ్యాత్మిక అనుభూతి

ప్రతిరోజూ వాహనసేవలు సందర్భంగా జరిగే భజనలు, కోలాటాలు, ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని అందిస్తాయి. చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలకు మనం కూడా తరలి వెళ్దాం. ఆధ్యాత్మిక అనుభూతిని అందుకుందాం.

ఓం శ్రీ చెన్నకేశవ స్వామినే నమఃముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు

# వింధ్యవాసిని అమ్మవారి శక్తిపీఠం ఎక్కడుంది? శ్రీకృష్ణుడి సోదరిగా కొలువైన ఆ క్షేత్రం విశిష్టత, త్రికోణ దర్శనం గురించి తెలుసా?

ఉత్తర్‌ప్రదేశ్‌లోని మీర్జాపుర్ జిల్లాలో వింధ్య పర్వత శ్రేణుల్లో, పవిత్ర గంగానది ఒడ్డున వెలసిన వింధ్యవాసిని అమ్మవారి ఆలయం అత్యంత ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రంగా భక్తుల విశ్వాసంలో ప్రత్యేక స్థానం పొందింది. దుర్గాదేవి స్వరూపంగా కొలువైన వింధ్యవాసిని అమ్మవారిని శ్రీకృష్ణుడి సోదరి యోగమాయగా కూడా పురాణాలు పేర్కొంటాయి. సతీదేవి శరీర భాగం పడిన ప్రదేశాలతో అనుసంధానమైన శక్తిపీఠ సంప్రదాయంలో వింధ్యాచల్‌కు ప్రత్యేక ప్రాధాన్యం ఉంది. వింధ్యవాసిని ఆలయంతో పాటు అష్టభుజ దేవి, కాళికా గుహ ఆలయాలను దర్శించే త్రికోణ యాత్ర కూడా ఈ క్షేత్రంలోని విశిష్టమైన ఆధ్యాత్మిక సంప్రదాయంగా భావిస్తారు. ఈ కథనంలో వింధ్యవాసిని శక్తిపీఠం స్థల పురాణం, యోగమాయగా అమ్మవారి అవతారం, ఆలయ విశేషాలు, త్రికోణ దర్శనం, పరిసరాల్లోని ముఖ్యమైన పుణ్యక్షేత్రాల గురించి తెలుసుకుందాం.



### శక్తిపీఠంగా

గంగా నది ఒడ్డున మీర్జాపుర్ జిల్లాలో ఉన్న వింధ్యవాసిని దేవాలయం శక్తిపీఠంగా ప్రసిద్ధి చెందింది. వింధ్యాచల్ అత్యంత ప్రసిద్ధి చెందిన శక్తివంతమైన పుణ్యక్షేత్రమని పురాణాలు వర్ణిస్తున్నాయి. దుర్గా సప్తశతి గ్రంథంలో కూడా ఈ పుణ్య క్షేత్రం గురించి గొప్పగా ప్రస్తావించి ఉంది. వింధ్యవాసిని ఆలయ విశేషాలు, స్థల పురాణం గురించి తెలుసుకుందాం.

### స్థల పురాణం

వింధ్యవాసిని క్షేత్ర స్థల పురాణం ప్రకారం, వింధ్యాచల్ క్షేత్రంలో సతీదేవి ఎడమ చేతి బొటనవేలు పడిందని అంటారు. వింధ్యవాసిని అమ్మవారు దుర్గాదేవి దివ్య స్వరూపం. శివుడు సతీదేవి మృతదేహాన్ని భుజంపై వేసుకుని తాండవం చేస్తున్నప్పుడు, జగత్ కల్యాణం కోసం విష్ణుమూర్తి తన సుదర్శన చక్రంతో ఆమె శరీరాన్ని 51 భాగాలుగా ఖండించాడు. ఆ భాగాలు పడిన ప్రదేశాలే 51 శక్తిపీఠాలుగా మారాయి. ఆ క్రమంలోనే ఇక్కడ అమ్మవారి ఎడమ చేతి బొటనవేలు పడటం వల్ల ఇది అత్యంత పవిత్రమైన శక్తి పీఠాల్లో ఒకటిగా వెలిసింది. ఈ గుడిలో నిరంతరం చుక్క చుక్క నీరు కారుతూనే ఉండడం అంతుచిక్కని మిస్టరీగా మిగిలిపోయింది.

### ఈ క్షేత్రం మరో ప్రత్యేకత

భాగవతం ప్రకారం, తన సోదరి దేవకీదేవి అష్టమ గర్భంలో జన్మించే పుత్రుని వలన కంసునికి ప్రాణగండం ఉంటుందని ఆకాశవాణి చేసిన హెచ్చరికతో దేవకీ వసుదేవులను కంసుడు చెరసాలలో బంధించి ఉంచుతాడు. పుట్టిన బిడ్డలను పుట్టినట్లే చంపసాగాడు. అయితే చెరసాలలో దేవకీదేవి అష్టమ గర్భంలో శ్రీకృష్ణుడు జన్మించగానే వసుదేవుడు ఆ పసి బాలుణ్ని బుట్టలో ఉంచుకుని యమునా నది దాటి గోకులానికి చేరుతాడు. అక్కడ అప్పుడే ఒక ఆడబిడ్డను ప్రసవించిన యశోద పక్కన చిన్ని కృష్ణుని ఉంచి ఆ ఆడపిల్లను తీసుకుని బయల్దేరి వస్తాడు. యధావిధిగా దేవకీ ప్రసవించిన బిడ్డను సంహరించడానికి వచ్చిన కంసుడు పుట్టినది ఆడపిల్ల అని కూడా చూడకుండా ఆ పసిపాపను గోడకేసి కొడతాడు. అప్పుడు ఆ పాప యోగమాయగా మారి కంసునితో 'నిన్ను సంహరించేవారు గోకులంలో పెరుగుతున్నాడు' అని చెప్పి మాయమవుతుంది.

### వింధ్యవాసినిగా యోగమాయ

అక్కడ అంతర్ధానమైన ఆ యోగమాయ వింధ్యవాసినిగా వింధ్యాచల పర్వతంపై కొలువుదీరి పూజలందుకుంటోందని భాగవతం ద్వారా తెలుస్తోంది. శ్రీకృష్ణుడి సోదరిగా పిలిచే ఈ దేవత ఆలయం శక్తిపీఠంగా, కోరిన కోర్కెలు తీర్చే పుణ్యక్షేత్రంగా ప్రసిద్ధి చెందింది.

ఆలయ విశేషాలుఇతర శక్తిపీఠాల్లో కేవలం పడిన శరీర భాగాన్ని మాత్రమే పూజిస్తారు. కానీ వింధ్యాచల్‌లో మాత్రం అమ్మవారు పూర్ణ స్వరూపంతో అంటే విగ్రహ రూపంలో కొలువై ఉండి పూజలందుకోవడం విశేషం.

త్రికోణ దర్శనంవింధ్యాచల్?లో లక్ష్మి, కాళి, సరస్వతి రూపాలను పూజించే మూడు ప్రత్యేకమైన ఆలయాలు ఉన్నాయి. వీటిని దర్శించడం అత్యంత పవిత్రమైనదిగా భావిస్తారు.

### అష్టభుజ ఆలయం

వింధ్యవాసిని ఆలయం నుంచి 3 కిలోమీటర్ల దూరంలో కొండపై అష్టభుజ ఆలయం వెలసి ఉంటుంది. ఈ పుణ్యక్షేత్రానికి ప్రధాన దేవత అయిన దుర్గాదేవి అవతారమైన అష్టభుజ దేవి ఇక్కడ పూజలందుకుంటుంది. ఈ మందిరం ఉన్న కొండ వద్ద సీతా కుండ్, గెరువా తలాబ్, మొటియా తలాబ్ వంటి మూడు పవిత్రమైన చెరువులు ఉన్నాయి. పూర్వంలో రాజులు తమ ప్రత్యర్థులను, శత్రువులను నాశనం చేసేందుకు, అమ్మవారి ఆశీర్వాదం పొందేందుకు ఇక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించేవారంట!

### కాళికా ఆలయం

వింధ్యవాసిని ఆలయానికి 3 కిలోమీటర్ల దూరంలో ఉన్న కాళికా గుహ మందిరంలో మహాకాళి దేవత పూజలందుకుంటుంది. ఇది అష్టభుజ ఆలయం ఉన్న కొండ దిగువన వెలసి ఉంటుంది.సీతా కుండ్శ్రీ వాల్మీకి రామాయణం ప్రకారం వనవాసం సమయంలో సీతాదేవి వింధ్యాచల్?లోని ఈ చెరువులో స్నానం చేసినట్లుగా తెలుస్తోంది. ఆ తరువాత కాలక్రమంలో ఈ ప్రాంతం సీతా కుండ్?గా ప్రసిద్ధి చెందింది. వింధ్యాచల్?లో తప్పక చూడాల్సిన ప్రదేశాల్లో ఇది ఒకటి.

### రామేశ్వర్ మహాదేవ్ ఆలయం

రామ్ గయ ఘాట్?లో ఉన్న రామేశ్వర్ మహాదేవ్ ఆలయం వింధ్యవాసిని ఆలయానికి కిలోమీటరు దూరంలో ఉంటుంది. పురాణాల ప్రకారం వశిష్ట మహర్షి ఆదేశానుసారం శ్రీరాముడు మరణించిన తన తండ్రి జ్ఞాపకార్థం ఈ ప్రదేశంలో శివలింగాన్ని ప్రతిష్ఠించినట్లుగా తెలుస్తోంది.

ఎలా చేరుకోవాలి?

వింధ్యాచల్ ప్రముఖ పుణ్యక్షేత్రం వారణాసి నుంచి 63 కి.మీ దూరంలో, అలహాబాద్‌కు సమీపంలో ఉంది. ఇటు వారణాశి నుంచి, అటు మీర్జాపూర్ నుంచి, అలహాబాద్ నుంచి కూడా వింధ్యాచల్?కు రోడ్డు మార్గంలో సులభంగా చేరుకోవచ్చు. వింధ్య పర్వతంపై వెలసివున్న ఈ పుణ్యక్షేత్రం సందర్శన భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతితో పాటు ఆహ్లాదాన్ని కూడా పంచుతుంది. ముఖ్యంగా పర్వతారోహకులు పర్వతారోహణ అనుభవంతో పాటు వింధ్యవాసిని ఆశీర్వాదాన్ని కూడా పొందుతారు.

# ఒత్తిడి వల్ల శరీరం విశ్రాంతి కోల్పోతుందా? - నాడీ వ్యవస్థను ప్రశాంతపరిచే మార్గాలు ఇవేనట!



ఒత్తిడి తీవ్రమైతే నాడీ వ్యవస్థ అతిగా స్పందిస్తుంది. దీంతో మనసు ఉద్రిక్తంగా మారుతుంది. శరీరం విశ్రాంతిని కోల్పోతుంది. ఈ క్రమంలో నాడుల స్పందనను నెమ్మదింపజేయడానికి ఎన్నో పరిష్కారాలు ఉన్నాయంటున్నారు నిపుణులు.

ఆలోచనల నుంచి వర్తమానంలోకి : ఒత్తిడి, ఆందోళన తరచూ శరీరంలో మొదలవుతుంది కానీ, మనసులో కాదు. ఇది నాడీ వ్యవస్థను శాంతపరచడం ద్వారా జరుగుతుంది. కాబట్టి, మన ఆలోచనల్ని దానిపై మళ్లించడం, శ్వాసను గమనించాలి. అలాగే, నేలపై మన పాదాలను అనుభూతి చెందడం, చుట్టూ ఉన్న పరిసరాలపై శ్రద్ధ పెట్టాలి. ఇది మిమ్మల్ని ఆలోచనల నుంచి బయటకు తీసుకువచ్చి, వర్తమానంలోకి తీసుకురావడానికి సహాయపడుతాయని నిపుణులు చెబుతున్నారు. తద్వారా, ఒత్తిడి తగ్గుతుందంటున్నారు.మానసిక స్థితిని అర్థం చేసుకోవడం : నాడీ వ్యవస్థ ఎప్పుడు ఉత్తేజితమవుతుందో మొట్టమొదట గుర్తించాలి. 'ఇప్పుడు నా శరీరంలో ఏం జరుగుతోంది? నేను కోపంగా, అశాంతితో లేదా ఆందోళనగా ఉన్నానా? అని మనల్ని మనం ఆత్మావలోకనం చేసుకోవాలి. ఇలా చేస్తే ప్రతిచర్య, ప్రతిస్పందన మధ్య ఓ విరామాన్ని సృష్టించి ఒత్తిడిని దూరం చేస్తుందంటున్నారు నిపుణులు

"ప్రెగ్నెన్సీ"లో నిద్ర పట్టడం లేదా? – ఇలా చేస్తే మంచిదట!వేగాన్ని తగ్గించుకోవడం : ఒత్తిడి, ఆందోళన అత్యవసరాన్ని సృష్టిస్తాయి. ప్రతి పని ముఖ్యమైనదిగా అనిపిస్తుందట. మన నాడీ వ్యవస్థ వేగానికి ప్రతిస్పందిస్తుంది. కాబట్టి, కదలికలు, మాటలు, శ్వాసను నెమ్మదిగా చేయడం ద్వారా మనం సురక్షితంగా ఉన్నామని శరీరానికి సంకేతం పంపొచ్చని నిపుణులు సూచిస్తున్నారు.మనం తరచూ ఒత్తిడి, ఆందోళనకు గురైనట్లు లేదా విశ్రాంతి లేనట్లుగా కనిపిస్తే, ఈ స్థితిలో ఎక్కువ సేపు గడిపామని దానర్థం. ఇలాంటప్పుడు ఒత్తిడి, ఆందోళన ఎక్కడ మొదలైందో ఆలోచించాలి. నాడీవ్యవస్థ స్తంభించడానికి కారణాలను తెలుసుకోవాలి. నాడీవ్యవస్థను నియంత్రించుకోవాలి. అంటే, మన శరీరం ప్రశాంతంగా ఉండటానికి తగినంత సురక్షితంగా భావించేలా సహాయపడాలి. – ఒవెన్ ఓ కెన్, బ్రిటన్?కు చెందిన సుప్రసిద్ధ మనోవైద్య నిపుణుడు

అంతర్గత సంఘర్షణకు చెక్ : ఒత్తిడి భావనను ప్రతిఘఆలోచనల నుంచి వర్తమానంలోకి : ఒత్తిడి, టించడానికి బదులుగా దాన్ని అనుమతించాలట. మన భావాలతో పోరాడినప్పుడు మరో పొర ఉద్రిక్తతను జోడించినట్లు లెక్క. ఆందోళనకు అడ్డుపడకుండా ఉండే అది అంతర్గత సంఘర్షణను తగ్గిస్తుందని నిపుణులు చెబుతున్నారు. నాడీ వ్యవస్థ కుదుటపడటానికి సహాయపడుతుందని అంటున్నారు.

బ్రేక్ తీసుకోవడం : ఒత్తిడి వలయంను ముందుగానే నిలువరించాలట. మనం తీసుకునే చిన్న బ్రేక్ కూడా ఈ వలయం తీవ్రం కాకుండా ఆపగలదు. ఈ క్రమంలో ఒత్తిడి సంకేతాలను ఎంత ముందుగా గమనిస్తే, స్పందన అంత సువుతుందని నిపుణులు సూచిస్తున్నారు.రోజువారీ అలవాట్లలో మార్పులు : రోజులో సురక్షితమైన క్షణాలను సృష్టించుకోండి. మన నాడీవ్యవస్థ నిరంతరం సంకేతాల కోసం వెతుకుతూ ఉంటుంది. ఏ విధమైన ఆటంకాలు లేకుండా కొన్ని నిమిషాలు నిశ్శబ్దంగా కూర్చోవడం, కొద్దిసేపు నడవడం, నిరంతర సమాచార ప్రసారానికి దూరంగా ఉండటం క్రమం తప్పకుండా చేసినప్పుడు, చిన్న విరామాలు కూడా ఆందోళన నుంచి ఉపశమనానికి తోడ్పడతాయని నిపుణులు సలహా ఇస్తున్నారు.

ఒత్తిడిలో ఓ సాధారణ ధోరణ ఏమిటంటే, మనం అనుకున్న రీతిలో దాన్ని పరిష్కరించాలనుకోవడం. కానీ ఇది తరచుగా మరింత ఒత్తిడిని సృష్టించగలదని నిపుణులు చెబుతున్నారు. ఆందోళన అనేది మానవ సహజమని, దాన్ని పూర్తిగా తొలగించాల్సిన అవసరం లేదంటున్నారు నిపుణులు.

శరీరం సహజ ప్రతిస్పందన : ముప్పును పసిఆలోచనల నుంచి వర్తమానంలోకి : ఒత్తిడి, గట్టినపుడు శరీరం సహజంగానే పోరాటమైనా చేస్తుంది లేదా పలాయన మార్గాన్ని ఎంచుకుంటుంది. ఆ సమయంలో వేగవంతమైన శ్వాస, కండరాలు బిగువుగా మారడం, గుండె వేగంగా కొట్టుకోవడం, అప్రమత్తం కావడం లాంటివి ఉండొచ్చంటున్నారు నిపుణులు. ఇవన్నీ మనల్ని మనం రక్షించుకోవడానికి ఉద్దేశించినవట. కానీ, మన నాడీ వ్యవస్థ వాస్తవ ప్రమాదానికి, ఆందోళనకరమైన ఆలోచనలకు మధ్య తేడాను ఎల్లప్పుడూ గుర్తించదు. కాబట్టి, రోజువారీ ఒత్తిడి కూడా పోరాటం లేదా పలాయనం ప్రతిస్పందనను ప్రేరేపించొచ్చట. మనం పోరాటం లేదా పలాయన స్థితిలో చిక్కుకుపోయినట్లు భావిస్తే, దాని నుంచి బలవంతంగా బయటకు రావడం లక్ష్యం కాకూడదని నిపుణులు చెబుతున్నారు. దానికి బదులుగా, శరీరానికి సున్నితంగా భద్రతా సంకేతాలు ఇవ్వడంపై దృష్టి పెట్టాలని సూచిస్తున్నారు.: ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# లక్ష్మణ స్వామి వర్మ సేవలు ఆదర్శనీయం


**- మంత్రి కొండపల్లి శ్రీనివాస్**



**విజయనగరం: ఆగస్టు 7,**
పల్లవ రాజుల వారసులు, అగ్నికుల క్షత్రియుల జాతిపితమహులు, ఆయుర్వేద వైద్యులు పొన్నమండ లక్ష్మణ స్వామి వర్మ సేవలు ఆదర్శనీయమని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహ పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. స్థానిక కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం లక్ష్మణ స్వామి వర్మ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మణ స్వామి వర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా లక్ష్మణ స్వామి వర్మ జయంతి వేడుకలు నిర్వహించాలని పిలుపునివ్వడం జరిగిందన్నారు. నౌక వాణిజ్య కేంద్రంగా ప్రసిద్ధి చెందిన కురంగరేశ్వరపురంలో జన్మించిన లక్ష్మణ స్వామి వర్మ అగ్నికుల క్షత్రియుల జీవితాల్లో మార్పు కోసం వారి అభివృద్ధి కోసం ఎంతగానో శ్రమించారన్నారు. 1890 సంవత్సరంలో 120 రకాల ఆయుర్వేద ఔషధాలు తయారుచేసి ఇండోనేషియా, జావా, ఆఫ్రికా వంటి దేశ విదేశాలకు సరఫరా చేయడంతో పాటు పేద రోగులకు ఉచిత వైద్య వసతులు ఏర్పాటు చేసిన మహానీయుడు లక్ష్మణస్వామి వర్మ అని మంత్రి కొనియాడారు. అగ్నికుల క్షత్రియ సంఘ ఏర్పాటుతోపాటు, అగ్నికుల దీపిక అనే సొంత ముద్రాలయంతో పత్రికలను ప్రచురించి అగ్నికుల క్షత్రియుల పూర్వ చరిత్ర, సంస్కృతి, సాంప్రదాయాలను దశ దిశలా చాటి చెప్పారని అన్నారు. లక్ష్మణ స్వామి వర్మ జీవితం అన్ని వర్గాల వారికి ఆదర్శనీయమని, నేటి యువత ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు గాదె శ్రీనివాసుల నాయుడు, ఇందుకూరి రఘురాజు లతో పాటు పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# త్వరలో వైద్య కళాశాల పనులు పూర్తి

**- మంత్రి కొండపల్లి శ్రీనివాస్**



**విజయనగరం, ఆగస్ట్ 07:**
త్వరలో ప్రభుత్వ వైద్య కళాశాల పనులను పూర్తి చేస్తామని రాష్ట్ర ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్నారై సాధికారత సంబంధాల శాఖామంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. ఆయన కలెక్టరేట్ వద్ద శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయాంలో యుటిలైజేషన్ సర్టిఫికెట్ ఇవ్వకపోవడం వల్ల నాబార్డు ఫండ్స్ మురిగిపోయాయని చెప్పారు. ప్రస్తుతం సాస్కి ఫండ్స్‌తో కొత్తగా పనులను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. పనులను వేగవంతం చేసి, వీలైనంత త్వరగా పూర్తి చేయడానికి గట్టిగా కృషి చేస్తున్నామని అన్నారు. ఇప్పటికే చాలా వరకు పనులు పూర్తవుతున్నాయని ఆయన పేర్కొన్నారు. మెడికల్ కాలేజ్ ఆసుపత్రి పనులను వేగంగా పూర్తి చేయడంతో పాటు, ప్రస్తుతం ఉన్న సర్వజన ఆసుపత్రిని కూడా ప్రభుత్వ ఆసుపత్రిగా కొనసాగించే దిశగా ప్రతిపాదనలను ముందుకు తీసుకువెళ్తున్నామని మంత్రి వివరించారు. మంత్రి తో బాటు ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులనాయుడు కూడా ఉన్నారు.

# ఏపీలో భారీగా ఐఏఎస్ బదిలీలు.. 22 మంది అధికారులకు కొత్త బాధ్యతలు

**విజయనగరం, ఆగస్ట్ 07:**
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పరిపాలనా వ్యవస్థలో కీలక మార్పులు చేపట్టింది. మొత్తం 22 మంది ఐఏఎస్ అధికారులను బదిలీ చేస్తూ, కొత్త పోస్టింగ్‌లను కేటాయించింది. పర్యాటకం, పాఠశాల విద్య, రవాణా, ఆరోగ్యం, హౌసింగ్, టీటీడీ, వీఎమ్ఆర్‌డీఏ, ఏపీ టూరిజం తదితర కీలక శాఖల్లో ఈ మార్పులు చోటుచేసుకున్నాయి.ఎవరికి ఏ బాధ్యతలంటే.?పర్యాటక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా రావత్ నియమితులమవ్వగా.. పాఠశాల విద్యాశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా శ్యామలరావు, రవాణా శాఖ కార్యదర్శిగా కోన శశిధర్ బాధ్యతలు స్వీకరించనున్నారు. రానున్న గోదావరి పుష్కరాల కోసం సురేశ్ కుమార్, భరత్‌లను ప్రత్యేక అధికారులుగా నియమించింది ప్రభుత్వం. తిరుపతి మున్సిపల్ కమిషనర్‌గా ఎం.జయకృష్ణ, ఏపీఎస్‌ఆర్టీసీ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్‌గా శివప్రసాద్ నియమితులయ్యారు.ఏపీ పర్యాటక అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ బాధ్యతల నుంచి ఆమ్రపాలిని రిలీవ్ చేసిన ప్రభుత్వం.. ఆమెను సాధారణ పరిపాలన శాఖకు రిపోర్ట్ చేయాలని ఆదేశించింది. అలాగే.. తేజ్ భరత్, బి.అనిల్ కుమార్ రెడ్డిలను కూడా జీఏడీకి రిపోర్ట్ చేయాలని సూచించింది. పి.రవి సుభాష్‌కు ఏపీటీడీసీ ఎండీగా బాధ్యతలప్పగించింది. ఇక.. పురావస్తు శాఖ కమిషనర్‌గా ముత్యాలరాజు, ఆరోగ్య శాఖ కమిషనర్‌గా చక్రధర్ బాబుకు అదనపు బాధ్యతలు, డ్రగ్ కంట్రోల్ డైరెక్టర్ జనరల్‌గా అరుణ్ బాబు నియమితులయ్యారు. విశాఖపట్నం మహానగర ప్రాంత అభివృద్ధి సంస్థ కమిషనర్‌గా ప్రఖర్ జైన్, టీటీడీ జాయింట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా ప్రభల గోపీనాథ్, ఎన్‌టీఆర్ వైద్య సేవా ట్రస్ట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా పద్మావతి నియమితులయ్యారు. అదేవిధంగా హౌసింగ్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా హెప్సిబా రాణి, ఏపీ స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్‌గా బి.సునీల్ కుమార్ రెడ్డి బాధ్యతలు చేపట్టనున్నారు.
ఈ భారీ స్థాయి ఐఏఎస్ బదిలీలతో రాష్ట్ర పరిపాలనలో కీలక మార్పులు చోటుచేసుకోనున్నాయి. పలు ముఖ్య శాఖలకు కొత్త అధికారులను నియమించడం ద్వారా ప్రభుత్వ యంత్రాంగంలో మరింత సమర్థవంతమైన పాలనకు ప్రభుత్వం చర్యలు చేపట్టినట్లు అధికార వర్గాలు భావిస్తున్నాయి.

# నేతన్నకు వెన్నుదన్నుగా ప్రభుత్వం

**- రాష్ట్ర ఎంఎస్ఎంఈ శాఖామంత్రి కొండపల్లి శ్రీనివాస్**
**- ఘనంగా జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు**





**విజయనగరం, ఆగస్టు 07 :**
చేనేత కార్మికులకు అన్నివిధాలా ప్రభుత్వం అండగా నిలుస్తోందని, రాష్ట్ర ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్నారై సాధికారతా సంబంధాల శాఖామంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. కలెక్టరేట్ ఆడిటోరియంలో శుక్రవారం జరిగిన 12వ జాతీయ చేనేత దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. రాట్నం తిప్పి, నూలు ఒడికి నేత కార్మికులను మంత్రి ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, 1905లో మహాత్మాగాంధీ విదేశీ వస్తు బహిష్కరణకు పిలుపునిచ్చారని, ఈ ఉద్యమంలో చేనేత కార్మికులు పోషించిన పాత్ర ఎనలేనిదని పేర్కొన్నారు. 2015లో ప్రధాని మోది ఇచ్చిన పిలుపు మేరకు ప్రతీఏటా ఆగస్టు 7న జాతీయ చేనేత దినోత్సవాన్ని నిర్వహించుకొని, నేత వస్త్రాలకు ప్రాచుర్యం కల్పించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. చేనేత వస్త్రాలకు దేశవిదేశాల్లో ఎంతో డిమాండ్ ఉందని, దానికి తగ్గట్టుగా వస్త్రాలను రూపొందించేందుకు నేత కార్మికులకు నైపుణ్య శిక్షణ ఇచ్చేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. చేనేత వస్త్రాల వాడకాన్ని పెంచేందుకు, కార్మికులను ఆదుకొనేందుకు ముఖ్యమంత్రి ఎంతగానో కృషి చేస్తున్నారని అన్నారు. చేనేత కార్మికులకు 50 ఏళ్లకే పింఛన్ మంజూరు చేసిన ఘనత చంద్రబాబుదేనని చెప్పారు. నేతన్న సేవలో పథకం క్రింద రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 51,952 మంది, మన జిల్లాలో 709 మంది చేనేత కార్మికులను రూ.25,000 ఆర్థిక సహాయాన్ని ఈ రోజు వారి ఖాతాల్లో జమ చేస్తున్నారని చెప్పారు. మంగళగిరి, ధర్మవరం, పొందూరు లాంటిచోట్ల తయారయ్యే చేనేత వస్త్రాలకు ప్రత్యేక బ్రాండింగ్ తెచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని చెప్పారు. మన ప్రాంతంలో చేనేతకు ప్రసిద్ధి అయిన పొందూరులో, సెర్ప్ ఆధ్వర్యంలో కొత్తగా ఒక క్లష్టర్‌ను ఏర్పాటు చేస్తున్నామని, అక్కడి నూలుతోనే సరికొత్త డిజైన్లతో వస్త్రాలను రూపొందించేందుకు ప్రణాళికను రూపొందించామని మంత్రి వెల్లడించారు. ఎంఎల్‌సి గాదె శ్రీనివాసులనాయుడు మాట్లాడు తూ, ప్రతీఒక్కరూ చేనేత వస్త్రాలను ధరించి నేత వృత్తిని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. గతంలో మాదిరిగానే ప్రతీ ప్రభుత్వ ఉద్యోగికి చేనేత వస్త్రాలను కొనుగోలు చేసేందుకు రూ.3,000 వరకు రుణం మంజూరు చేస్తే, అమ్మకాలు పెరిగే అవకాశం ఉందని సూచించారు. ఎంఎల్‌సి ఇందుకూరి రఘురాజు మాట్లాడుతూ, చేనేత వస్త్రాలను ధరించే అలవాటు పెరగాల్సి ఉందన్నారు. గతంలో చేనేత వస్త్రాలను ధరించే వారికి గొప్ప గౌరవం దక్కేదని అన్నారు. ఈ వృత్తిని కొనసాగించేందుకు చేనేత యువతకు నైపుణ్య శిక్షణ ఇవ్వాలని, మగ్గాల సంఖ్య పెరగాల్సిన అవసరం ఉందని అన్నారు. డిఆర్‌ఓ సిహెచ్ సత్తిబాబు మాట్లాడుతూ, దేశంలో వ్యవసాయం తరువాత చేనేత వృత్తే ప్రధానమైనదని అన్నారు. ఈ వృత్తిపై లక్షలాది కుటుంబాలు ఆధారపడి ఉన్నాయని అన్నారు. వారిని ఆదుకొనేందుకు ప్రభుత్వం పలు రకాల సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా చేనేత జౌళిశాఖ ఎడి డాక్టర్ వి.పద్మ, రాష్ట్ర పద్మశాలి సహకార సంఘం కన్వీనర్ ఎం.దేవేంద్రనాధ్, కొప్పులవెలమ కార్పొరేషన్ డైరెక్టర్ ఎం.రవికుమార్, నేత కార్మికులు త్రినాధ్, లక్ష్మణరావు మాట్లాడారు. ఈ సందర్భంగా సీనియర్ నేత కార్మికులను ఘనంగా సత్కరించారు. నేత వస్త్రాలతో ప్రత్యేకంగా ఒక స్టాల్‌ను ఏర్పాటు చేశారు. అంతకు ముందు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి నుంచి కలెక్టరేట్ వరకు నిర్వహించిన చేనేత అవగాహనా ర్యాలీని, ఎంఎల్‌సి గాదె శ్రీనివాసులనాయుడు జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో చేనేత జౌళిశాఖ అధికారులు, సిబ్బంది, పెద్ద సంఖ్యలో నేతన్నలు పాల్గొన్నారు.

# యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

**- స్వచ్ఛత కు మారుపేరు బ్రహ్మకుమారిస్ సంస్థ సేవలు**
**- ప్రపంచంలోనే యువకులు కలిగిన దేశం భారత్**
**- మోడీ, చంద్రబాబు గార్ల ఆధ్వర్యంలో వినూత్న కార్యక్రమాలు**
**- మంత్రి కొండపల్లి శ్రీనివాస్ గారు**








**గజపతినగరం, ఆగస్టు 7,**
యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహ పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ గారు పిలుపునిచ్చారు. శుక్రవారం గజపతినగరం లోని బ్రహ్మకుమారిస్ ఆశ్రమ ప్రాంగణంలో నషాముక్త్ కార్యక్రమాన్ని లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ గారు మాట్లాడుతూ నషాముక్త్ కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా ప్రధాని నరేంద్ర మోడీ గారు ఆగస్టు 4వ తేదీన వర్చువల్ గా ప్రారంభించినట్లు తెలిపారు. బ్రహ్మకుమారీస్ మరియు కేంద్ర ప్రభుత్వం సంయుక్త ఆధ్వర్యంలో యువత మత్తు పదార్థాలు, డ్రగ్స్, గంజాయి, మాదకద్రవ్యాలు వంటి వాటికి దూరంగా ఉండాలని నషాముక్త్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారన్నారు. 10 కోట్ల మందిని వ్యసనాల నుండి విముక్తి చేసేలా చేయటమే ధ్యేయంగా స్వచ్ఛతకు మారుపేరైన బ్రహ్మకుమారిస్ పనిచేస్తుందని, అందులో భాగంగా మన గజపతినగరంలో ఇటువంటి కార్యక్రమం నిర్వహించడం చాలా అవసరమన్నారు. గురజాడ చెప్పినట్లు దేశమంటే మట్టి కాదోయ్.. దేశమంటే మనుషులోయ్ అన్న నినాదాన్ని పూర్తిగా తీసుకుని పెద్దలు చెప్పే మంచి మాటలను యువత తప్పక ఆచరించాలన్నారు. ప్రపంచంలోనే అధిక శాతం యువకులు కలిగిన దేశంగా మన భారతదేశం కలిగి ఉండటం గర్వకారణమని, యువత మంచి భవిష్యత్తును పొందాలని పిలుపునిచ్చారు. దేశంలో ప్రధాని నరేంద్ర మోడీ గారు, రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు యువతను పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తూ వినూత్న కార్యక్రమాలు చేపట్టటం జరుగుతుందన్నారు. ప్రభుత్వాలు యువత కోసం విద్యా వైద్యం మౌలిక వసతులు కల్పిస్తుందని ఆ అవకాశాలను యువత వినియోగించుకోవాలన్నారు. మన విజయనగరం జిల్లాను డ్రగ్స్ రహిత ప్రాంతంగా తీర్చిదిద్దడానికి యువత కృషి చేయాలన్నారు. ఉన్నతమైన లక్ష్యాలతో యువత ముందుకు సాగాలని చెడు అలవాట్లకు బానిస అయిన వారిని సమాజంలో గౌరవప్రదంగా చూడరని, విద్య ద్వారా తమ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని, విద్య ద్వారా జ్ఞానం పొందడంతో పాటు, కుటుంబానికి ఆసరాగా నిలవచ్చని, తద్వారా మంచి సమాజాన్ని కూడా నిర్మించుకోవచ్చన్నారు. ప్రభుత్వం బ్రహ్మకుమారి సంస్థ చేపడుతున్న ఈ చైతన్య యాత్రలో నేటి యువత కూడా భాగస్వాములు కావాలని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ కోరారు. సభా కార్యక్రమానికి ముందు జ్యోతి ప్రజ్వలన చేశారు. పోస్టర్లను ఆవిష్కరించారు. విద్యార్థుల చేత నషాముక్త్ (వ్యసనాల నుండి విముక్తి) కార్యక్రమం ముఖ్య ఉద్దేశాన్ని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పాకలపాటి రఘువర్మ గారు, స్టేట్ యూత్ కోఆర్డినేటర్ బికె అన్నపూర్ణ, గజపతినగరం ఇంచార్జ్ బికే స్వాతి పాల్గొన్నారు.

# దశాబ్దాల కల నెరవేర్చిన కూటమి ప్రభుత్వం

**- గరుడబిల్లి నుంచి నెలివాడ జంక్షన్ సిసి రోడ్డు ప్రారంభం**
**- మంత్రి కొండపల్లి శ్రీనివాస్**



**గజపతినగరం, ఆగస్టు 7,**
నియోజకవర్గంలోని బొండపల్లి మండలం గరుడ బిల్లి ప్రజల దశాబ్దాల కలను కూటమి ప్రభుత్వం నెరవేర్చటం చాలా ఆనందంగా ఉందని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహ పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. శుక్రవారం కోటి 20 లక్షల రూపాయలతో నిర్మించిన గరుడబిల్లి నుంచి నెలివాడ జంక్షన్ సిసి రోడ్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ గారు మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా రహదారి లేక వేరే దారి నుండి రాకపోకలు సాగించే గరుడబిల్లి ప్రజల సౌకర్యార్థం కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేరుస్తూ చిత్తశుద్ధితో రోడ్డు పనులు చేపట్టడం జరిగిందన్నారు. నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి 50 లక్షల రూపాయలకు తక్కువ కాకుండా అభివృద్ధి చేపట్టిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. అలాగే గ్రామస్తుల కోరిక మేరకు స్మశాన వాటిక, అంగన్వాడి కేంద్రం పనులు చేపట్టడంతో పాటు, గ్రామంలో వి బి జి రాంజీ పథకంలో పుంత రోడ్ల నిర్మాణం చేపట్టేలా చర్యలు తీసుకుంటామన్నారు. 2014- 2019 సమయంలో సైతం నియోజకవర్గాన్ని నాటి శాసనసభ్యులు కొండపల్లి అప్పలనాయుడు గారు అభివృద్ధి పరచడం జరిగిందన్నారు. ప్రస్తుత కారణంలో ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాల్సిన బాధ్యత ప్రతి కూటమి కార్యకర్తపై ఉందని మంత్రి కొండపల్లి సూచించారు. రోడ్డు ప్రారంభోత్సవ కార్యక్రమం సమావేశంలో పలువురు వక్తలు మాట్లాడుతూ దశాబ్దాల కల నెరవేర్చిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్ గారి సేవలను కొనియాడారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో తనదైన శైలిలో అభివృద్ధి కార్యక్రమాలకు నాంది పలుకుతూ ముందుకు సాగుతున్న నాయకుడు కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పివివి గోపాలరాజు, బిజెపి నాయకులు రెడ్డి పావని, మండల పార్టీ అధ్యక్షులు రాపాక అచ్చం నాయుడు, మాజీ జెడ్పిటిసి బండారు బాలాజీ, బుజ్జి రాజు, మండల పార్టీ మహిళా అధ్యక్షురాలు పార్వతి తదితరులు పాల్గొన్నారు.

# హర్ ఘర్ తిరంగా

**- ప్రతి ఇంటి పై జాతీయ జెండా ఎగరాలి**

**- మండల అధ్యక్షుడు కోడె రమేష్**



**రాజన్న సిరిసిల్ల జిల్లా/గంభీరావుపేట/ఆగస్టు7**
హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకుభారతీయ జనతా పార్టీ గంభీరావుపేట మండల అధ్యక్షులు కోడె రమేశ్ పార్టీ కార్యాలయంలో కార్యవర్గ సమావేశంనిర్వహించారు.ఈ సందర్భంగా సమావేశా ముఖ్య అతిథి జిల్లా మీడియా ఇంచార్జ్ రాజు మాట్లాడుతూ ప్రతి ఇంటిపై జాతీయ పతాకాన్ని ఎగరవేయడం ద్వారా దేశ గౌరవాన్ని నిలబెట్టాలని పిలుపునిచ్చారు.ప్రతి కార్యకర్త ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ముందుండాలని సూచించారు.ఈనెల 10 తేదీన ఉదయం 8 గంటల నుండి 10 గంటల వరకు ప్రతి కార్యకర్త నాయకులు కుటుంబ సమేతంగా జాతీయ జెండాను ఇంటిపై ఆవిష్కరించాలని అంతేకాకుండా కేంద్ర రాష్ట్ర మరియు జిల్లా అధ్యక్షుల పిలుపుమేరకు ఈనెల12 తేదీన మండల స్థాయిలో హర్ ఘర్ తిరంగా యాత్రను నిర్వహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ధార్మిక సెల్ జిల్లా కన్వీనర్ డాక్టర్.సత్యనారాయణ.ఉపాధ్యక్షులు నర్సింలు.కార్యదర్శులు రాజు.స్వామి.నాయకులు పత్తి స్వామి.బండ దేవయ్య.నాగరాజ్ గౌడ్.సర్వోత్తమ్.శ్రీనివాస్.తిరుపతి.లింగం.శ్రీనివాస్ చారి.శ్రీనివాస్.దేవేందర్ యాదవ్.ప్రసాద్.రమేష్.శంకర్.రాజు.శ్రీధర్గౌడ్.రాజు.నవీన్.ఎల్లం.స్వామి పాల్గొన్నారు

# కేశిరెడ్డిపల్లి అంగన్వాడీ కేంద్రం లో తల్లిపాల వారోత్సవాల...!




**జనగామ/బచ్చన్నపేట, ఆగస్టు 07 :):**
తల్లిపాల వారోత్సవాల సందర్భంగా అంగన్వాడీ టీచర్ భైరగొని అంజుమ్... తల్లులకు పలు సూచనలు చేశారు. ముఖ్యగా తల్లి డెలివరీ అయిన తర్వాత మొదటిగా వచ్చే ముర్రుపాలను పిల్లలకు గంటలోపు తప్పకుండా పట్టించాలి. ఆ ముర్రు పాలు పట్టించినట్లయితే మనం పిల్లలకు అమృత సంజీవిని అందించిన తల్లులం అవుతాం అని... పిల్లలకు ఆరు నెలల వరకు పూర్తిగా తల్లిపాలు మాత్రమే పట్టించాలని, పిల్లలు తల్లి నుండి తాగే పాలలో మొదటగా నీటి అవసరాన్ని తీర్చేవి ఆ తర్వాత వచ్చే పాలు బిడ్డకు శక్తినిచ్చేవి గా ఉంటాయి అని, ఒక్క రోజులో బిడ్డ కోరినన్నిసార్లు తల్లి బిడ్డకు పాలు పట్టాలని, ఆరు నెలలు నిండిన తర్వాత కూడా అనుబంధ ఆహారంతో పాటు తల్లిపాలను కూడా పట్టాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ అంజుమ్, ఆశాలు సులోచన, రమ, తల్లులు, కావ్య, వాని, నవనీత, రవళి, సంధ్య, కళ్యాణి, సుజాత, చైతన్య, సరళ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపికి హటావో దేశ్ కి బచావో



**రాజన్న సిరిసిల్ల జిల్లా/గంభీరావుపేట/ఆగస్టు7**
మండల కేంద్రంలో తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద బిజెపి హటావో దేశ్ బచావో కరపత్రం ఆవిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మానేరు పరిరక్షణ కమిటీ కన్వీనర్ గుంటి వేణు, మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఆగస్టు 6 నుండి 14 న ఎగువ మానేరుకు చాడ వెంకటరెడ్డి సిపిఐ జాతీయ నేత మాజీ ఎమ్మెల్యే వస్తున్నారు కాబట్టి ప్రజలు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునివ్వడం జరిగింది ఈ కార్యక్రమంలోకో కన్వీనర్లు చెన్నమనేని పురుషోత్తం రావు,భూస వేణు.మార్వాడి సుదర్శన్ (డిఎల్ఎఫ్.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి) జాతీయ మాలల ఐక్య వేదిక రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం. నాయకులు ఈబాదుల్లా ఖాన్.ఎర్ర మల్లయ్య.సిపిఐ నాయకులు దోసల వెంకటేష్. నాందేడ్ మనోజ్ కుమార్.బరిగెల బిక్షపతి.తదితరులు పాల్గొన్నారు

# అంగరంగ వైభవంగా కట్ట మైసమ్మ దేవాలయంలో అమ్మవారి కళ్యాణం వైభవంగా

**మల్కాజిగిరి ఆగస్టు 07**



ఇందిరా నెహ్రూ నగర్ లోని కట్ట మైసమ్మ దేవాలయం లో లిఅమ్మవారి కళ్యాణం శుక్రవారం అంగరంగ వైభవంగా జరిగింది. లిఈ కార్యక్రమానికి బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు మేకల రాము యాదవ్ హాజరై అమ్మవారిని దర్శించుకుని పూజ నిర్వహించారు ఈ కార్యక్రమంలో లిసుదామమా,శెంకర్,నాగేష్ గౌడ్ విజయ్,లక్ష్మణాచారి,మరియు మహిళానాయకురాలు,లక్ష్మి,లలిత, కుసుమ,వరలక్ష్మి,జ్యోతి,కవిత తదితరులు పాల్గొన్నారు.

# క్లెయిమ్స్, అభ్యంతరాల పరిష్కార ప్రక్రియను అత్యంత పకడ్బందీగా చేపట్టాలి

- నోటీసు జారీ చేసిన ఏడు రోజుల్లోగా విచారణ పూర్తి చేయాలి
- ప్రతిరోజూ కనీసం 70 క్లెయిమ్స్,
- అభ్యంతరాలపై విచారణ జరిపి పరిష్కరించాలి
- క్షేత్రస్థాయి విచారణలో స్టేట్మెంట్‌ను పక్కాగా నమోదు చేయాలి
- క్లెయిమ్స్, అభ్యంతరాల సమాచారాన్ని రాజకీయ పార్టీలకు అందజేయాలి
- ఎన్టీఆర్ జిల్లా ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ ఎం.వి.శేషగిరి బాబు




**విజయవాడ: ఆగస్టు 7,2026.**
ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా అందిన ప్రతి క్లెయిమ్, అభ్యంతరాన్ని అత్యంత జాగ్రత్తగా, పారదర్శకంగా విచారణ చేసి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని ఎన్టీఆర్ జిల్లా ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్, రాష్ట్ర లేబర్, ఫ్యాక్టరీస్, బాయిలర్స్ అండ్ ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీసెస్ (ఎల్ఎఫ్‌బీ ఃఐఎంఎస్) సెక్రటరీ ఎం.వి.శేషగిరి బాబు అధికారులను ఆదేశించారు. విజయవాడ కలెక్టరేట్‌లోని ఏవీఎస్ రెడ్డి సమావేశ మందిరంలో శుక్రవారం ఎస్ఐఆర్ ప్రక్రియపై పార్లమెంట్ సభ్యులు, శాసనసభ్యులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆయన అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ, ఏడు నియోజకవర్గాల ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు (ఈఆర్ఓలు), వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొనగా, కొంతమంది శాసనసభ్యులు వర్చువల్ విధానంలో పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ ఎం.వి.శేషగిరి బాబు మాట్లాడుతూ, ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులు, తొలగింపులకు సంబంధించి అందిన ప్రతి క్లెయిమ్, అభ్యంతరం ఎంతో ప్రాధాన్యత కలిగినదని పేర్కొన్నారు. ప్రతి దరఖాస్తును పూర్తిస్థాయిలో పరిశీలించి, వాస్తవాలను నిర్ధారించిన అనంతరం మాత్రమే నిర్ణయం తీసుకోవాలని సూచించారు.
క్లెయిమ్ లేదా అభ్యంతరంపై నోటీసు జారీ చేసిన అనంతరం ఏడు రోజుల్లోగా విచారణ ప్రక్రియను పూర్తి చేసి పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న క్లెయిమ్స్, అభ్యంతరాలను వేగంగా పరిష్కరించేందుకు ప్రతిరోజూ కనీసం 70 కేసులపై విచారణ చేపట్టి పూర్తి చేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించే సమయంలో సంబంధిత వ్యక్తుల స్టేట్మెంట్లను స్పష్టంగా, పక్కాగా నమోదు చేయాలని, విచారణకు సంబంధించిన అన్ని అంశాలను రికార్డుల్లో పొందుపరచాలని తెలిపారు. క్లెయిమ్స్, అభ్యంతరాల పరిష్కారంలో ఎటువంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా నిబంధనల ప్రకారం పారదర్శకంగా వ్యవహరించాలని సూచించారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో పారదర్శకతను మరింత పెంచేందుకు క్లెయిమ్స్, అభ్యంతరాలకు సంబంధించిన సమాచారాన్ని నిబంధనల మేరకు రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందుబాటులో ఉంచాలని సమావేశంలో సూచించారు. రాజకీయ పార్టీలు తమ పరిధిలోని ఓటర్ల జాబితాలను పరిశీలించి, ఏవైనా అభ్యంతరాలు లేదా లోపాలు ఉంటే నిర్ణీత సమయంలో అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఎస్ఐఆర్ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసేందుకు జిల్లా స్థాయి అధికారులు, ఈఆర్ఓలు, బీఎల్ఓలు, బీఎల్ఏలు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని అధికారులు సూచించారు. ప్రతి క్లెయిమ్, అభ్యంతరాన్ని నిబంధనల ప్రకారం పరిశీలించి, అర్హులైన ఓటర్ల హక్కులను పరిరక్షిస్తూ, అనర్హుల పేర్లను గుర్తించే విధంగా ప్రక్రియను పూర్తి చేయాలని తెలిపారు. శాసనసభ్యులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు సమావేశంలో ప్రస్తావించిన అంశాలను కూడా పరిగణనలోకి తీసుకొని, నిబంధనల మేరకు తగిన చర్యలు చేపడతామని ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ తెలిపారు.
జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ మాట్లాడుతూ, క్లెయిమ్స్, అభ్యంతరాల పరిష్కార ప్రక్రియలో బీఎల్ఓలు అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని ఆదేశించారు. ముసాయిదా ఓటర్ల జాబితాలోని కొన్ని ఫోటోల్లో స్పష్టతకు సంబంధించిన లోపాలు ఉన్నట్లు గుర్తించామని, ఈ దశలోనే వాటిని సరిచేసి ప్రతి ఓటరు ఫోటో స్పష్టంగా కనిపించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఒకే కుటుంబానికి చెందిన సభ్యుల ఓట్లు వేర్వేరు పోలింగ్ బూత్‌ల పరిధిలో ఉండకుండా, నిబంధనలకు అనుగుణంగా సాధ్యమైనంత వరకు ఒకే పోలింగ్ బూత్ పరిధిలో ఉండేలా జాగ్రత్తగా పరిశీలించాలని కలెక్టర్ ఆదేశించారు. బీఎల్ఓలు, బూత్ లెవల్ ఏజెంట్లతో (బీఎల్ఏలు) సమావేశాలు నిర్వహించి ఎస్ఐఆర్ ప్రక్రియ, క్లెయిమ్స్, అభ్యంతరాల పరిశీలన, ఓటర్ల వివరాల ధృవీకరణ తదితర అంశాలపై పూర్తి అవగాహన కల్పించాలని సంబంధిత ఈఆర్ఓలను ఆదేశించారు. ఎలక్టోరల్ రోల్ సవరణ ప్రక్రియలో రాజకీయ పార్టీల ప్రతినిధులు, బీఎల్ఏలు కూడా చురుకుగా పాల్గొని తమ పరిధిలోని అంశాలను అధికారుల దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ సూచించారు.
సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ఓటర్ల జాబితా సవరణకు సంబంధించి పలు అంశాలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. గతంలో ఓటు హక్కును వినియోగించుకున్నప్పటికీ, ప్రస్తుతం ప్రభుత్వం నిర్దేశించిన 11 రకాల ధ్రువపత్రాల్లో ఏ ఒక్కదానినీ సమర్పించలేని కొంతమంది ఓటర్లకు ఓటర్ కార్డులు ఉన్నాయని, అలాంటి వారి క్లెయిమ్స్ పరిష్కారానికి సంబంధించి తగిన పరిశీలన చేయాలని కోరారు. అలాగే భార్యాభర్తల ఓట్లు వేర్వేరు పోలింగ్ బూత్‌ల పరిధిలో ఉన్న సందర్భాలను పరిశీలించి, నిబంధనలకు అనుగుణంగా ఒకే బూత్ పరిధిలోకి తీసుకురావాలని కోరారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించే విధంగా కొత్త ఓటర్ల నమోదుకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని రాజకీయ పార్టీల ప్రతినిధులు సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. అర్హులైన యువత, కొత్తగా ఓటు హక్కు పొందే వారు ఓటర్ల జాబితాలో తమ పేర్లను నమోదు చేసుకునేలా విస్తృతంగా అవగాహన కల్పించాలని కోరారు.సమావేశంలో చివరిగా ఓటర్ల ఫోటోతో కలిగిన జాబితాలను వివిధ పార్టీల ప్రతినిధులకు ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ చేతుల మీదుగా అందజేశారు.
ఈ సమావేశంలో డీఆర్ఓ ఎం.లక్ష్మీ నరసింహం, మున్సిపల్ కమిషనర్, విజయవాడ సెంట్రల్ ఈఆర్ఓ హెచ్.ఎం. ధ్యాన్ చంద్ర, తిరువూరు ఈఆర్ఓ అరవ కుమార్, విజయవాడ వెస్ట్ ఈఆర్ఓ అదుర్తి రవీంద్రరావు, విజయవాడ ఈస్ట్ ఈఆర్ఓ వెన్నెల శ్రీను, మైలవరం ఈఆర్ఓ టి.వి.సతీష్, జగ్గయ్యపేట ఈఆర్ఓ మేడక రజనీకుమారి, బీజేపీ ప్రతినిధి పైల సురేష్ బాబు, ఐఎన్‌సీ ప్రతినిధి బొర్రా కిరణ్, బీఎస్పీ ప్రతినిధి ఎ.పవన్ కార్తీక్, టీడీపీ ప్రతినిధులు ఎదుపాటి రామయ్య, సిహెచ్.వంశీకృష్ణ, ప్రత్తిపాటి శ్రీధర్, వైఎస్సార్‌సీపీ ప్రతినిధులు వై. ఆంజనేయ రెడ్డి, ఆర్. కేదారేశ్వరరావు, జేఎస్పీ ప్రతినిధి జంగం శ్రీనివాస్, ఏఏపీ ప్రతినిధి పి. హరికృష్ణ, ఎన్నికల సెక్షన్ ఇన్‌చార్జి సూపరింటెండెంట్, డిప్యూటీ తహసిల్దార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉత్సాహంగా అమరావతి ఛాంపియన్‌షిప్ పోటీలు

**- క్రీడాకారులను ఉత్సాహపరిచిన న జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

**ఎన్‌టీఆర్ జిల్లా -- నందిగామతేదీ: 07 ఆగస్టు, 2026**
ఎన్‌టీఆర్ జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ (డీఎస్ఏ) ఆధ్వర్యంలో జిల్లాస్థాయి అమరావతి ఛాంపియన్‌షిప్ పోటీలు ఉత్సాహంగా జరుగుతున్నాయి. శుక్రవారం నందిగామ జెడ్పీ హైస్కూల్‌లో ఖో–ఖో, కబడ్డీ, వాలీబాల్ క్రీడాంశాల్లో బాలురు, బాలికలకు వేర్వేరుగా పోటీలు నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి మొత్తం 815 మంది క్రీడాకారులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. కలెక్టర్ లక్ష్మీశ క్రీడాకారులతో ముచ్చటించి పోటీల్లో మంచి ప్రతిభ కనబరిచి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ప్రోత్సహించారు. పోటీల నిర్వహణ, క్రీడాకారులకు కల్పించిన సౌకర్యాలు, మైదాన ఏర్పాట్లను కూడా కలెక్టర్ లక్ష్మీశ పరిశీలించారు. పోటీలు సజావుగా, పారదర్శకంగా నిర్వహించడంతో పాటు క్రీడాకారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఈ సందర్భంగా ఆయన అధికారులకు సూచించారు. జిల్లాలోని ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి జిల్లా జట్టుకు ఎంపిక చేయడం పోటీల ప్రధాన ఉద్దేశమని తెలిపారు. హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకుని ఏటా ఆగస్టు 29న నిర్వహించే జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ (శాప్) ఆధ్వర్యంలో జులై 15 నుంచి ఆగస్టు 26 వరకు అమరావతి ఛాంపియన్‌షిప్--2026 పోటీలు జరుగుతున్నాయి. నియోజకవర్గం మొదలు జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఆర్చరీ, అథ్లెటిక్స్, బ్యాడ్మింటన్, బాక్సింగ్, బాస్కెట్‌బాల్, చెస్, హాకీ, కబడ్డీ, ఖోఖో, వెయిట్‌లిఫ్టింగ్, వాలీబాల్, యోగా తదితర 12 క్రీడాంశాల్లో పోటీలు జరుగుతున్నాయి. కార్యక్రమంలో డీఎస్‌డీవో కె.కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.





న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమానికి అపూర్వ స్పందన

● మంగళ హారతులతో మంత్రి కొండపల్లి గారికి స్వాగతం





**గజపతినగరం, ఆగస్టు 7,** నియోజకవర్గంలో చేపడుతున్న ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమానికి ప్రజల నుండి అపూర్వ స్పందన వస్తుందని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. శుక్రవారం బొండపల్లి మండలం గరుడ బిల్లి గ్రామంలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ గారికి తీన్మార్ వాయిద్యాలతో పువ్వులు జల్లుతూ స్వాగతం పలికారు. మహిళలు ఇంటి ముంగిటకు వెళ్ళగానే నుదుటన తిలకం దిద్ది, హారతులు ఇచ్చి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ గారు మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువ కావడంతోనే ఇటువంటి అపూర్వమైన స్వాగతం లభిస్తుందని పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజలకు, ప్రతీ ఇంటికి కూటమి ప్రభుత్వంలో పథకాలు అందుతున్నాయన్నారు. రెండేళ్ల ప్రభుత్వ పాలన కరపత్రాలను అందజేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి సారథ్యంలో రెండేళ్ల పాలనలో ప్రభుత్వం అనేక పథకాలను అమలుపరుస్తుందని తెలిపారు. అందులో ముఖ్యంగా పెన్షన్లు 3 వేల రూపాయల నుండి 4 వేల రూపాయలకు పెంచి రాష్ట్రవ్యాప్తంగా 62 లక్షల మందికి అందించడం జరుగుతుందన్నారు. అలాగే స్త్రీ శక్తి ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు అన్నదాత సుఖీభవ, దీపం పథకం ద్వారా ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, ఒక్కరికి కాకుండా ఇంట్లో చదువుతున్న ప్రతి ఒక్కరికి తల్లికి వందనం అందిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిది అన్నారు. గరుడబిల్లి ప్రజలు అందించిన అపూర్వ స్వాగతం చాలా ఆనందాన్ని కలిగించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ పివివి గోపాలరాజు, బిజెపి నాయకులు రెడ్డి పావని, మండల పార్టీ అధ్యక్షులు రాపాక అచ్చం నాయుడు, మాజీ జెడ్పిటిసి బండారు బాలాజీ, బుజ్జి రాజు, మండల పార్టీ మహిళా అధ్యక్షురాలు పార్వతి తదితరులు పాల్గొన్నారు.

# దేవస్థాన భూములను కాపాడాలి



**చిట్యాల, ఆగస్టు 7** టీటీడీ కళ్యాణ మండపం కోసం ప్రజల విరాళాలతో కొనుగోలు చేసిన సర్వే నంబర్ 649లోని ఎకరం 12 గుంటల భూమిని సేల్ అగ్రిమెంట్ ప్రకారమే రిజిస్ట్రేషన్ చేసి పరిరక్షించాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం కనకదుర్గమ్మ ఆలయం వద్ద నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కళ్యాణ మండపం స్థలాన్ని కుదించి రిజిస్ట్రేషన్ చేయాలనే ప్రయత్నాలు అనుమానాలకు తావిస్తున్నాయని ఆరోపించారు. ప్రజా ప్రయోజనాల కోసమే ఈ అంశాన్ని లేవనెత్తుతున్నామని, ప్రతిపాదిత స్థలంలోనే కళ్యాణ మండపం నిర్మించాలని కోరారు. అలాగే మీడియాపై పరువు నష్టం దావా వేస్తామంటూ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ, ప్రజల ముందే వాస్తవాలను వెల్లడించాలని సూచించారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు బొబ్బల శివశంకర్ రెడ్డి, జమాండ్ల శ్రీనివాస్ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, నిమ్మనగోటి శ్రీనివాస్, ఎస్కే షబానా అజీముద్దీన్, ఆగు అశోక్, మెండే సైదులు, జిట్టా బొందయ్య, జిట్ట శేఖర్ , ఆవుల ఆనంద్ తదితరులు పాల్గొన్నారు..

# ప్రజల గుండెల్లో పొన్నమండ లక్ష్మణస్వామివర్మ

● అగ్నికుల క్షత్రియుల చరిత్రను చాటిచెప్పిన మహనీయుడు

● ఆయుర్వేదంతో వేలాది పేదలకు ఆరోగ్యాన్ని ప్రసాదించిన గొప్పవ్యక్తి

● రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర





**విజయవాడ, ఆగస్టు 07, 2026** ప్రజాసేవకు అంకితమైన జీవితంతో సేవా కార్యక్రమాల ద్వారా మన్ననలు పొందిన రాజశ్రీ పొన్నమండ లక్ష్మణస్వామివర్మ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు.

అగ్నికుల క్షత్రియ జాతిపిత స్వర్గీయ పొన్నమండ లక్ష్మణ స్వామి వర్మ జయంతి సందర్భంగా శుక్రవారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో మంత్రి కొల్లు రవీంద్ర.. జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్, అగ్నికుల క్షత్రియ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పీతా గోపీచంద్, అగ్నికుల క్షత్రియ, బీసీ సంఘాల నాయకులు తదితరులతో కలిసి పొన్నమండ లక్ష్మణ స్వామి వర్మ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పొన్నమండ లక్ష్మణస్వామివర్మ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం హర్షణీయమని పేర్కొన్నారు. అగ్నికుల క్షత్రియుల చరిత్రను భావితరాలకు చాటిచెప్పిన మహనీయుడు లక్ష్మణ స్వామి వర్మ అని.. ఆయన ఆయుర్వేదంతో వేలాది మంది పేదలకు ఆరోగ్యాన్ని ప్రసాదించారని పేర్కొన్నారు. అలాంటి గొప్ప వ్యక్తి జయంతిని అధికారికంగా నిర్వహించాలని ఉత్తర్వులిచ్చిన గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, గౌరవ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌లకు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. నాటి సమాజంలో ప్రజల సమస్యల్ని చూసి.. చలించిపోయి వారికి పొన్నమండ లక్ష్మణస్వామివర్మ అండగా నిలిచారన్నారు. పేదల కోసం కోరంగిలో ఉచిత వైద్యశాల ఏర్పాటు చేశారని.. అగ్నికుల క్షత్రియుల చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాలను ప్రపంచానికి చాటి చెప్పాలనే లక్ష్యంతో ప్రత్యేకంగా పత్రికను నడిపించారన్నారు. అగ్నికుల క్షత్రియులను సమాజంలో చిన్నచూపు చూడటాన్ని సహించలేక చరిత్రను అధ్యయనం చేశారని.. అనేక ప్రాంతాల్లో తిరిగి శోధించి బ్రిటిష్ ప్రభుత్వానికి ఆధారాలు చూపించి అగ్నికుల క్షత్రియులుగా గుర్తింపు తీసుకొచ్చారన్నారు. ఇందుకు అనేక సంవత్సరాల పాటు పోరాడి ప్రత్యేకంగా జీవో వచ్చేలా చేసిన కృషి లక్ష్మణస్వామి వర్మగారి చిత్తశుద్ధికి నిదర్శనమని పేర్కొన్నారు. కులమతాలకు అతీతంగా అందరి ఆదరాభిమానాలను సొంతం చేసుకున్న పొన్నమండ లక్ష్మణస్వామివర్మ వంటి మహనీయుల అడుగుజాడల్లో నడిచే అవకాశం లభించడం తన అదృష్టమని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. కలెక్టర్ డా. జి.లక్ష్మీశ మాట్లాడుతూ మహనీయుల త్యాగాలు, సేవలను స్మరించుకోవడంతో పాటు, వారు చూపిన స్ఫూర్తిదాయకమైన మార్గంలో నడవడం ద్వారా సమాజ అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. మహనీయుల ఆశయాలను భావితరాలకు అందించడమే వారికి మనం అందించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. కార్యక్రమంలో గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ శొంఠి శివరాం ప్రసాద్, సగర కార్పొరేషన్ డైరెక్టర్ తాడిశెట్టి వీరస్వామి, బీసీ సంఘ నాయకులు సంగేపు రంగారావు తదితరులతో పాటు జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి ఇ.జగ్గయ్య తదితరులు పాల్గొన్నారు.

# శ్రామిక వర్గాల సమస్యలపై పోరాటం చేసేది కమ్యూనిస్టు పార్టీ : చెరుపల్లి సీతారాములు



**చిట్యాల, ఆగస్టు 7 (** శ్రామిక వర్గాల సమస్యలపై, కష్టజీవుల హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం పోరాటం చేసేది కమ్యూనిస్టు పార్టీలేనని సీపీఎం మాజీ కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు అన్నారు. చిట్యాల పట్టణంలో శుక్రవారం నిర్వహించిన కామ్రేడ్ నారబోయిన సత్తమ్మ సంతాప సభకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమ్యూనిస్టు ఉద్యమాలు బలంగా ఉన్నప్పుడే పాలక ప్రభుత్వాలు సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని పేర్కొన్నారు. చిట్యాల రైస్‌మిల్లు డ్రైవర్లు, కార్మికుల హక్కుల కోసం తన భర్త నారబోయిన భిక్షమయ్యతో కలిసి సత్తమ్మ ఎన్నో ఉద్యమాల్లో చురుకుగా పాల్గొని విశిష్ట సేవలు అందించారని కొనియాడారు. అనంతరం సత్తమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, సరోజ, మండల నాయకులు బొబ్బిలి సుధాకర్ రెడ్డి, ఐతరాజు యాదయ్య, అక్కెనపల్లి నాగయ్య, బూర్గు కృష్ణవేణి, చింతపల్లి కృష్ణయ్య, సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎం.డి. సలీం, జిల్లా నాయకులు దండెంపల్లి సత్తయ్య, రమేష్, నారబోయిన శ్రీను, మమత తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి రాష్ట్ర ట్రేడర్స్ సెల్ కార్యవర్గ సభ్యునిగా చలమయ్య నియామకం



**తుర్కపల్లి ,ఆగస్టు 7** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ట్రేడర్స్ సెల్ కార్యవర్గ సభ్యునిగా తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన బిజెపి సీనియర్ నాయకుడు కందుకూరి చిన్న చలమయ్యను నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై విశ్వాసం ఉంచి రాష్ట్రస్థాయిలో సేవ చేసే అవకాశం కల్పించినందుకు రాష్ట్ర ట్రేడర్స్ సెల్ కన్వీనర్ ఉప్పల డాక్టర్ ఉప్పల శారద, రాష్ట్ర ఉపాధ్యక్షులు కాసం వెంకటేశ్వర్లు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల అశోక్ ,జిల్లా అధ్యక్షుడు ఊట్కూరి అశోక్, రాష్ట్ర నాయకులు పాశం భాస్కర్, జిల్లా, మండల నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు అన్నారు. పార్టీ అధిష్టానం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ట్రేడర్స్ సెల్ గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తానని, వ్యాపార వర్గాల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి వారి హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం పోరాడుతానని తెలిపారు. భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వ్యాపార వర్గాలు విస్తృతంగా తీసుకెళ్ళేందుకు అంకితభావంతో పనిచేస్తానని అన్నారు

# ప్రజా సమస్యల పరిష్కారానికి పెద్దపీట

●'ఒక నెల -- ఒక గ్రామం -- నాలుగు సందర్శనలు' కార్యక్రమంలో నమోదైన అర్జీలకు శాశ్వత పరిష్కారం చూపాలి

●ప్రతి అర్జీని నిర్ణీత గడువులోగా తప్పనిసరిగా పరిష్కరించాలి

●క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులను పరిశీలించి ప్రజలకు సత్వర న్యాయం అందించాలి

●జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ





**పెనుగంచిప్రోలు: ఆగస్టు 07, 2026.** ప్రజల నుంచి స్వీకరించిన ప్రతి అర్జీకి శాశ్వత పరిష్కారం చూపే దిశగా అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ ఆదేశించారు. ప్రజా సమస్యలను కేవలం అర్జీల పరిష్కారంగా కాకుండా, సమస్యకు శాశ్వత పరిష్కారం లభించే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. 'ఒక నెల -- ఒక గ్రామం -- నాలుగు సందర్శనలు' కార్యక్రమంలో భాగంగా పెనుగంచిప్రోలులోని ఆర్కే ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ, జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొని ప్రజల నుంచి దరఖాస్తులు, అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ మాట్లాడుతూ, ప్రతి నెలా ఒక నియోజకవర్గాన్ని ఎంపిక చేసి నాలుగు సార్లు ప్రత్యేక పీజీఆర్ఎస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా జగ్గయ్యపేట నియోజకవర్గం పెనుగంచిప్రోలులో 'ఒక నెల -- ఒక గ్రామం -- నాలుగు సందర్శనలు' కార్యక్రమాన్ని మొదటివారం విజయవంతంగా నిర్వహించినట్లు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ప్రజల నుంచి స్వీకరించిన ప్రతి అర్జీపై పకడ్బందీగా, పూర్తి స్థాయి విచారణ జరిపి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా, నిర్ణీత గడువులోగా తప్పనిసరిగా పరిష్కరించాలని స్పష్టం చేశారు. ఈ వారం నిర్వహించిన ప్రత్యేక పీజీఆర్ఎస్ కార్యక్రమంలో మొత్తం 160 అర్జీలు స్వీకరించినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. వీటిలో ప్రధానంగా రెవెన్యూ భూ సంబంధిత సమస్యలు, పంచాయతీరాజ్‌కు సంబంధించిన సమస్యలు తదితర అంశాలపై ప్రజలు అర్జీలు సమర్పించినట్లు వెల్లడించారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతి అర్జీని సంబంధిత శాఖల అధికారులు అత్యంత ప్రాధాన్యతతో పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. సమస్యల పరిష్కారంలో జాప్యం లేకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజల సమస్యలపై అధికారులు కార్యాలయాలకు పరిమితం కాకుండా క్షేత్రస్థాయికి స్వయంగా వెళ్లి వాస్తవ పరిస్థితులను పరిశీలించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. అర్జీలో పేర్కొన్న అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, సంబంధిత వ్యక్తులతో మాట్లాడి, వాస్తవ పరిస్థితులను తెలుసుకున్న అనంతరం నిబంధనల మేరకు ప్రజలకు అనుకూలంగా సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రతి అర్జీకి పరిష్కారం చూపడమే కాకుండా, భవిష్యత్తులో అదే సమస్య పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం కల్పించడంపై అధికారులు దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాలు, రెవెన్యూ, భూ సమస్యలు, పంచాయతీరాజ్ తదితర అంశాలకు సంబంధించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటికి సత్వర పరిష్కారం అందించడమే 'ఒక నెల -- ఒక గ్రామం -- నాలుగు సందర్శనలు' కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని అధికారులు తెలిపారు. ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చేలా ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నందిగామ ఆర్డీవో గడ్డిపాటి అనిల్ కుమార్, పీజీఆర్ఎస్ నోడల్ అధికారి జి.జ్యోతి, తహసీల్దార్ బి.కళ్యాణి, పాల్గొన్నారు.

# చేనేత మహిళా కార్మికులకు ఘనంగా సన్మానం..



**జనగామ/ బచ్చన్నపేట, ఆగస్టు 7** జనగామ జిల్లా బచ్చన్నపేట మండల కేంద్రంలో జాతీయ చేనేత దినోత్సవ సందర్భంగా... చేనేత కార్మికులకు, మహిళ చేనేత కార్మికులకు ఘనంగా సన్మాన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రాష్ట్ర పద్మశాలి సంఘం కార్యదర్శి గుర్రపు బాలరాజు మాట్లాడుతూ... అన్ని రంగాలలో చేనేత కార్మికులు ముందుండాలని పిలుపునిచ్చారు . విద్యారంగంలో కూడా చేనేత కార్మికుల పిల్లలు ముందుండాలని... అత్యున్నత స్థాయికి ఎదగాలని కోరారు. చేనేత రంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం... చేనేత కార్మికులను అన్ని విధాలుగా ఆదుకుంటుందన్నారు. చేనేత జియో టాకింగ్, చేనేత భీమా, ముద్ర లోన్, చేనేత రుణమాఫీ, త్రిఫ్టుఫండ్ చేనేత కార్మికుడు 1200 రూపాయలు డిపాజిట్ చేస్తే గవర్నమెంట్ రెండింతలు కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వనుంది అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్ష కార్యదర్శి బేతి కృష్ణమూర్తి, మంగళ కృష్ణమూర్తి, డైరెక్టర్ కొండా అనిత, వేముల వెంకటేశ్వర్లు, గణపురం నాగేష్, పామ్ రమేష్, వల్లాల శ్రీనివాస్, పాసికంటి జనార్ధన్, కుందారపు గోపాల్, గొల్లపల్లి బిక్షపతి, వేముల నరేష్, నరసింహులు బొమ్మ, జంజీరాల కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# పాకిస్తాన్‌తో తలపడే భారత జట్టు ఇదే




క్రికెట్ ప్రపంచంలో భారత్, పాకిస్తాన్ పోరంటే అభిమానులకు పూనకాలే. త్వరలో యుఏఈ వేదికగా జరగనున్న ఆసియా కప్‌లో ఈ రెండు జట్లు తలాపడటానికి సర్వం సిద్ధమైంది. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ నేతృత్వంలో 15 మందితో కూడిన బలమైన భారత జట్టును ఎంపిక చేయడంతో అంచనాలు ఒక్కసారిగా పెరిగిపోయాయి.మరోసారి హైవోల్టేజ్ క్రికెట్ పోరు..మైదానంలో భారత్, పాకిస్తాన్ తలాపడితే వ్యాపారపరంగా, వినోదపరంగా వచ్చే క్రేజ్ వేరే స్థాయిలో ఉంటుంది. ఈ సారి ఆసియా కప్ టీ20 ఫార్మాట్‌లో జరగనుండటంతో అభిమానులతో పాటు ప్రసారకర్తలు కూడా ఈ మ్యాచ్ కోసం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఆగస్టు 28 నుంచి సెప్టెంబర్ 13 మధ్యలో జరిగే ఈ మెగా టోర్నీలో కనీసం ఒక్కసారైనా పాక్‌ను చిత్తు చేసేందుకు మన మహిళల సేన సిద్ధమవుతోంది.హర్మన్ సేనకు దక్కిన పగ్గాలు.. స్మృతి వైస్ కెప్టెన్‌టోర్నీకి సంబంధించి కీలక బాధ్యతలను మళ్లీ సీనియర్లకే అప్పగించారు. అనుభవజ్ఞురాలైన హర్మన్‌ప్రీత్ కౌర్ జట్టుకు సారథ్యం వహిస్తుండగా, వైస్ కెప్టెన్‌గా స్మృతి మంధాన వ్యవహరిస్తున్నారు. బ్యాటింగ్ విభాగంలో షెఫాలీ వర్మ, జెమీమా రోడ్రిగ్స్, వికెట్ కీపర్ రిచా ఘోష్ వంటి విధ్వంసకర ప్లేయర్లు ఉండటం జట్టుకు పెద్ద బలంగా మారింది. యుఏఈ పిచ్‌లకు తగినట్లుగా దీప్తి శర్మ, రాధా యాదవ్ వంటి ఆల్‌రౌండర్లు కూడా తుది జట్టులో కీలక పాత్ర పోషించనున్నారు.



# ముంబై ఇండియన్స్‌కు బై బై?..

ఐపీఎల్ 2024 సీజన్ నుంచి ముంబై ఇండియన్స్ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరిస్తున్న హార్దిక్ పాండ్యాకు సంబంధించి ఆసక్తికరమైన ప్రచారం సాగుతోంది. జట్టుకు ఐదు ట్రోఫీలు అందించిన దిగ్గజ కెప్టెన్ రోహిత్ శర్మ స్థానంలో కెప్టెన్‌గా వచ్చిన హార్దిక్‌కు ముంబై జట్టులో సరైన ఫలితాలు దక్కలేదు. ఆయన కెప్టెన్సీలో ముంబై వరుసగా నిరాశాజనక ప్రదర్శన చేసింది. ఈ నేపథ్యంలో ఐపీఎల్ 2026 సీజన్ ముగిసినప్పటి నుంచి హార్దిక్ పాండ్యా ట్రేడింగ్ ద్వారా వేరే జట్టులోకి మారనున్నారనే ఊహాగానాలు మొదలయ్యాయి. మొదట్లో ఆయన చెన్నై సూపర్ కింగ్స్ (జూఖ) వైపు వెళ్తారని ప్రచారం జరిగినప్పటికీ, ప్రస్తుతం ఆయన కోల్‌కతా నైట్ రైడర్స్ (ఖఖ=) జట్టులో చేరనున్నారనే వార్తలు బలంగా వినిపిస్తున్నాయి. గతంలో 2022, 2023 సీజన్లలో గుజరాత్ టైటాన్స్ జట్టుకు సారథ్యం వహించి ఒకసారి ట్రోఫీని, మరోసారి రన్నరప్?గా నిలిపిన హార్దిక్ పాండ్యా, ట్రేడింగ్ ద్వారానే తన పాత ఫ్రాంచైజీ అయిన ముంబైతో మళ్లీ కలిశారు. అయితే సోషల్ మీడియాలో వస్తున్న తాజా కథనాల ప్రకారం.. వచ్చే సీజన్ అంటే ఐపీఎల్ 2027లో ఆయన ఖఖ= జట్టుతో జతకట్టబోతున్నారు. కేవలం ఆటగాడిగా మాత్రమే కాకుండా, కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టుకు కెప్టెన్‌గా బాధ్యతలు కూడా హార్దిక్ పాండ్యానే చేపట్టబోతున్నారని ప్రచారం జరుగుతోంది.గత రెండు సీజన్లలో (2025, 2026) కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టుకు అజింక్యా రహానే కెప్టెన్‌గా వ్యవహరించారు. అయితే ఇటీవలే రహానే అన్ని రకాల అంతర్జాతీయ, దేశవాళీ క్రికెట్ ఫార్మాట్లకు రిటైర్మెంట్ ప్రకటిస్తూ నిర్ణయం తీసుకున్నారు. దీంతో ఖఖ= ఫ్రాంచైజీకి సీనియర్ అయిన ఒక కొత్త కెప్టెన్ అవసరం ఏర్పడింది. ఈ క్రమంలోనే ఐపీఎల్

## శ్రీలంక సిరీస్‌కు ముందే టీమిండియాకు షాక్.



భారత్, శ్రీలంక జట్ల మధ్య ఆగస్టు 15 నుంచి రెండు మ్యాచ్‌ల టెస్టు సిరీస్ ప్రారంభం కానున్న సంగతి తెలిసిందే. దీనికి ముందు ఆగస్టు 7 నుంచి కొలంబో వేదికగా శ్రీలంక ఔ× జట్టుతో టీమిండియా 3 రోజుల వార్మప్ మ్యాచ్ ఆడనుంది. అయితే ఈ కీలకమైన సిరీస్, వార్మప్ మ్యాచ్ ప్రారంభానికి ముందే భారత కెప్టెన్ శుభ్‌మన్ గిల్ గాయపడటం జట్టు మేనేజ్‌మెంట్‌ను తీవ్ర ఆందోళనకు గురిచేసింది. కొలంబోలో నిర్వహించిన నెట్ ప్రాక్టీస్ సెషన్‌లో బ్యాటింగ్ చేస్తున్న సమయంలో బంతి గిల్ కుడిచేతి బొటనవేలికి బలంగా తాకింది. గాయం తీవ్రత ఎక్కువగా ఉండటంతో గిల్ వెంటనే బ్యాటింగ్ నిలిపివేసి మెడికల్ టీమ్ వద్దకు పరుగులు తీశారు.

సహాయం అందించిన మెడికల్ టీమ్

నెట్స్ మధ్యలోనే గాయపడిన గిల్‌కు మెడికల్ టీమ్ వెంటనే ప్రాథమిక చికిత్స అందించింది. తీవ్రమైన నొప్పితో బాధపడినప్పటికీ, ప్రథమ చికిత్స తీసుకున్న తర్వాత శుభ్‌మన్ గిల్ మళ్లీ హెల్మెట్ ధరించి బ్యాటింగ్ చేయడానికి నెట్స్‌లోకి రావడం టీమిండియా వర్గాలకు పెద్ద ఉపశమనాన్ని ఇచ్చింది. ప్రస్తుతం లభించిన సమాచారం ప్రకారం ఈ గాయం అంత తీవ్రమైనది కాదని తెలుస్తోంది. ఈ గాయం వల్ల గిల్ మొదటి టెస్టుకు లేదా వార్మప్ మ్యాచ్‌కు దూరం అవుతారా లేదా అనేది ఇంకా స్పష్టంగా వెల్లడి కాలేదు.

ఒకే రోజు రెండుసార్లు దెబ్బ తగలడంపై ఆందోళనబ్యాటింగ్ నెట్ ప్రాక్టీస్ పూర్తి చేసుకున్న తర్వాత ఫీల్డింగ్ డ్రిల్స్‌లో పాల్గొంటున్న సమయంలో కూడా గిల్‌కు మరొకసారి బంతి తగిలినట్లు నివేదికలు పేర్కొంటున్నాయి. ఫీల్డింగ్ ప్రాక్టీస్‌లో బంతి నేరుగా వచ్చి ఆయన చేతికి బలంగా తాకడంతో గిల్ మళ్లీ మెడికల్ టీమ్ వద్దకు వెళ్లాల్సి వచ్చింది. ఆ తర్వాత గిల్ ఫీల్డింగ్ ప్రాక్టీస్‌లో కొనసాగారో లేదో అనే విషయమై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఒకే రోజు రెండుసార్లు గాయపడటంతో కెప్టెన్ ఫిట్‌నెస్‌పై మేనేజ్‌మెంట్ ప్రత్యేక దృష్టి సారించింది.

ఒకవేళ గిల్ దూరమైతే సారథి ఎవరు?

ప్రస్తుతానికైతే శుభ్‌మన్ గిల్ సిరీస్ నుంచి లేదా వార్మప్ మ్యాచ్ నుంచి తప్పుకుంటున్నట్లు ఎలాంటి అధికారిక సమాచారం లేదు. అయితే, ఒకవేళ ముందస్తు జాగ్రత్తగా గిల్ ఏదేని మ్యాచ్‌కు దూరమైతే జట్టును ఎవరు నడిపిస్తారనే ప్రశ్నకు సమాధానం సిద్ధంగా ఉంది. వికెట్ కీపర్ బ్యాటర్ కేఎల్ రాహుల్‌ను ఈ పర్యటనకు భారత జట్టు వైస్ కెప్టెన్‌గా బీసీసీఐ నియమించింది. అందువల్ల గిల్ ఒకవేళ మైదానంలోకి దిగలేకపోతే కేఎల్ రాహుల్ టీమిండియా కెప్టెన్‌గా బాధ్యతలు స్వీకరిస్తారు.

శ్రీలంక పర్యటనకు భారత టెస్టు స్క్వాడ్

శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), కేఎల్ రాహుల్ (వైస్ కెప్టెన్), యశస్వి జైస్వాల్, రిషభ్ పంత్ (వికెట్ కీపర్), సాయి సుదర్శన్ (ఫిట్‌నెస్ ఆధారంగా), ధ్రువ్ జురెల్ (వికెట్ కీపర్), రవీంద్ర జడేజా, కుల్దీప్ యాదవ్, మానవ్ సుతార్, మహమ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ, గుర్నూర్ బ్రార్, దేవదత్ పడిక్కల్, సారాంశ జైన్, ఆకిబ్ నబీ.

# రైతులకు కేంద్రం భారీ గుడ్ న్యూస్.




. కిసాన్ క్రెడిట్ కార్డ్ రుణ పరిమితి మరింత పెంపు.రైతులకు కేంద్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ తెలిపింది. రైతులకు కిసాన్ క్రెడిట్ కార్డ్(ఖజజ) ద్వారా అందిస్తున్న లోన్ పరిమితిని మరింత పెంచింది. ఇప్పటివరకు రూ.3 లక్షలుగా రుణ పరిమితి ఉండగా.. ఇప్పుడు రూ.5 లక్షలకు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. వ్యవసాయ ఖర్చులు భారీగా పెరుగుతున్నాయి. కూలీల ఖర్చులతో పాటు యంత్రాలు, ఎరువుల ఖర్చులు గత కొన్నేళ్లల్లో భారీగా పెరిగాయి. దీంతో రుణ పరిమితిని కూడా కేంద్రం పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ఇక నుంచి రైతులు ఎలాంటి పూచీకత్తు, గ్యారంటీ పెట్టకుండా బ్యాంకుల నుంచి రూ.5 లక్షల లోన్ తీసుకోవచ్చు. లోన్ ఏడాదిలోగా చెల్లిస్తే కేంద్రం వడ్డీపై రాయితీ సౌకర్యం కల్పిస్తోంది.
రూ.5 లక్షలకు పెంపుకిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా కేంద్రం అందించే రుణానికి వడ్డీ రేటు చాలా తక్కువగా ఉంటుంది. ఒకసారి రుణ పరిమితి మంజూరు అయిన తర్వాత రైతులు తమకు అవసరమైనప్పుడు డబ్బులు ఎప్పుడైనా తీసుకోవచ్చు. రైతులు పంట పెట్టుబడి కోసం వడ్డీ వ్యాపారులను ఆశ్రయిస్తున్నారు. వడ్డీ వ్యాపారులు అధిక మొత్తంలో ముక్కు పిండి వసూలు చేస్తున్నారు. దీంతో కేంద్రం బ్యాంకుల ద్వారా ఎలాంటి పూచీకత్తు పెట్టాల్సిన అవసరం లేకుండా రైతులకు తక్కువ వడ్డీకే రుణాలు అందిస్తోంది. ఈ లోన్ తీసుకోవాలంటే పట్టాదారు పాసు పుస్తకాలు చూపించాల్సి ఉంటుంది. వాటికి సంబంధించిన జిరాక్స్‌లు అందించాల్సి ఉంటుంది. బ్యాంకుల్లో అందుబాటులో ఉండే కేసీసీ దరఖాస్తులు నింపి సమర్పించాల్సి ఉంటుంది. ఈ డబ్బులను పంట పెట్టుబడి కోసం ఉపయోగించుకోవచ్చు. విత్తనాలు, ఎరువులు కొనుగోలు, పంట కోత ఖర్చులు వంటి వాటికి వినియోగించుకోవచ్చు.4 శాతం వడ్డీకే రుణంఅయితే కేవలం పంట పొలాలకే కాకుండా పాడి పరిశ్రమ, పశుపోషణ, చేపలు, రొయ్యల పెంపకం, మేకలు, పందుల పెంపకం వంటి వారికి కూడా ఈ లోన్ కేంద్రం అందిస్తోంది. కేసీసీ రుణాలకు ఏడాదికి 7 శాతం వడ్డీ ఉంటుంది. రైతులు సకాలంలో చెల్లిస్తే కేంద్రం 3 శాతం వడ్డీ రాయితీ అందిస్తోంది. దీంతో కేవలం 4 శాతం వడ్డీకే ఈ రుణాలు పొందవచ్చు. ఇక ప్రకృతి వైపరీత్యాల వల్ల పంటకు నష్టం జరిగితే ఆర్బీఐ నిబంధల ప్రకారం రుణ గడువును 5 ఏళ్లకు పెంచే సౌకర్యం కూడా అందుబాటులో ఉంది. ఇక సమీపంలోని ఏదైనా బ్యాంకుకు వెళ్లి ఈ లోన్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. ఇక 'జన్ సమర్థ్ పోర్టల్', 'కిసాన్ రిన్ పోర్టల్' ద్వారా కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.

# క్రెడిట్ కార్డు తీసుకున్న వ్యక్తి మరణిస్తే.. అతడి బిల్లు ఎవరు చెల్లించాలి.




ప్రస్తుత ఆర్థిక పరిస్థితుల కారణంగా చాలామంది క్రెడిట్ కార్డులను ఉపయోగిస్న్?న్నారు. వ్యాపారులు, ఉద్యోగులు అనే తేడా లేకుండా అందరూ క్రెడిట్ కార్డులను యూజ్ చేస్తున్నారు. కొంతమంది సకాలంలో బిల్లు చెల్లిస్తే.. మరికొంతమంది బిల్లులు కట్టలేక సతమతమవుతుంటారు. అయితే క్రెడిట్ కార్డ్ హోల్డర్ మరణిస్తే.. బిల్లు ఎవరు చెల్లిస్తారు? అనే అనుమానం చాలామందికి ఉంటుంది. కార్డుదారుడు చనిపోతే అతడి కుటుంబం బిల్లును చెల్లించాల్సి ఉంటుందా..? బ్యాంకింగ్ నిబంధనలు ఏం చెబుతున్నాయి..? అనే విషయాలు ఇప్పుడు చూద్దాం.

నిబంధనల ప్రకారం.. కార్డుదారుడు చనిపోతే.. ఆ బిల్లు నేరుగా హోల్డర్ కుటుంబంపై పడదు. ఆ మొత్తాన్ని మొదట కార్డుదారుడి ఆస్తి నుండి చెల్లిస్తారు. బ్యాంక్ ఖాతాలు, ఫిక్స్‌డ్ డిపాజిట్లు, పెట్టుబడులు, ఇళ్లు, కార్లు, నామినీ లేని బీమా వంటి వాటి నుంచి తీసుకుంటారు. క్రెడిట్ కార్డ్ కేవలం మరణించిన వ్యక్తి పేరు మీద మాత్రమే ఉన్నట్లయితే.. ఆ అప్పు వారి ఆస్తి నుండి మాత్రమే వసూలు చేయస్తారు. అయితే ఉమ్మడి క్రెడిట్ కార్డ్ అయితే.. జీవించి ఉన్న ఉమ్మడి వినియోగదారుడు చెల్లించాల్సిన మొత్తం బకాయిని చెల్లించాల్సి ఉంటుంది. కేవలం అధీకృత వినియోగదారుడిగా ఉన్నంత మాత్రాన ఒక వ్యక్తి అప్పుకు వ్యక్తిగతంగా బాధ్యుడు కారు. క్రెడిట్ కార్డ్ హోల్డర్ మరణించిన తర్వాత కుటుంబ సభ్యులు ముందుగా బ్యాంకుకు లేదా క్రెడిట్ కార్డ్ కంపెనీకి తెలియజేయాలి. కార్డును వెంటనే బ్లాక్ చేసి కొత్త లావాదేవీలు జరగకుండా నిరోధించాలి. డెత్ సర్టిఫికేట్, చట్టపరమైన వారసత్వ ధృవీకరణ పత్రం, వీలునామా లేదా అవసరమైతే వారసత్వ ధృవీకరణ పత్రం వంటి అవసరమైన పత్రాలను సమర్పించాలి. అలాగే బ్యాంకు నుండి పూర్తి బ్యాలెన్స్ స్టేట్‌మెంట్‌ను పొంది అన్ని లావాదేవీలను సరిచూసుకోవాలి. మరణించిన వ్యక్తి ఆస్తి అప్పును పూర్తిగా తిరిగి చెల్లించలేకపోతే.. బ్యాంకుతో ఒక పరిష్కారం గురించి చర్చించవచ్చు. చాలా సందర్భాలలో బ్యాంకులు ఆర్థిక పరిస్థితిని బట్టి తక్కువ మొత్తంతో ఖాతాను మూసివేస్తాయి. కొన్ని సమయాల్లో చిన్న రుణాలను మాఫీ చేయవచ్చు. కార్డుదారుడు మరణించిన తర్వాత కూడా చాలా మంది రోజువారీ ఖర్చుల కోసం కార్డులను వాడుతూనే ఉంటారు, కానీ చట్టపరంగా ఇది మోసంగా పరిగణించబడుతుంది. అలా చేయడం వల్ల చట్టపరమైన చర్యలు, నేరారోపణలు కూడా ఎదుర్కోవలసి రావచ్చు. అందువల్ల కార్డుదారుడు మరణించిన వెంటనే అన్ని కార్డులను మూసివేయాలి.

# ఆల్‌టైమ్ రికార్డ్ ధరతో పోలిస్తే వెండి రూ.2 లక్షలు తక్కువ! ఇప్పుడు కొంటే..

భారత బులియన్ మార్కెట్‌లో గత కొద్ది నెలలుగా వెండి ధరలు తీవ్ర ఒడిదుడుకులను ఎదుర్కొంటున్నాయి. ఒకప్పుడు వరుస రికార్డులు సృష్టించిన వెండి ధరలు ఇప్పుడు భారీగా క్షీణించాయి. ఈ ఏడాది జనవరిలో వీజశలో వెండి ఫ్యూచర్స్ కిలోకు సుమారు రూ.4.39 లక్షల నుంచి రూ.4.57 లక్షల వరకు ఆల్‌టైమ్ గరిష్ఠ స్థాయిని తాకగా, ప్రస్తుతం ధరలు రూ.2.38 లక్షల నుంచి రూ.2.41 లక్షల పరిధికి పడిపోయాయి. అంటే గరిష్ఠ స్థాయి నుంచి దాదాపు రూ.2 లక్షల నుంచి రూ.2.16 లక్షల వరకు విలువ కోల్పోయింది.కారణాలేంటి?ఈ భారీ పతనానికి అనేక అంతర్జాతీయ కారణాలు ఉన్నాయి. అమెరికా డాలర్ బలపడటం, ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లు ఎక్కువకాలం అధిక స్థాయిలో ఉండే అవకాశం, పెట్టుబడిదారుల భారీ ప్రాఫిట్ బుకింగ్, అంతర్జాతీయ మార్కెట్లలో రిస్క్-ఆఫ్




సెంటిమెంట్ వెండి ధరలను కిందకు లాగాయి. గతంలో వేగంగా పెరిగిన ధరల్లో ఊహాజనిత కొనుగోళ్లు కూడా ఈ పతనానికి కారణమయ్యాయని విశ్లేషకులు చెబుతున్నారు. అయితే దీర్ఘకాలిక దృశ్యం మాత్రం పూర్తిగా ప్రతికూలంగా లేదని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. వెండి కేవలం విలువైన లోహమే కాదు, పారిశ్రామిక అవసరాలకు కూడా కీలకమైన ముడిసరుకు. సోలార్ ప్యానెల్లు, ఎలక్ట్రిక్ వాహనాలు (జువలు), బ్యాటరీలు, సెమీకండక్టర్లు, ఎలక్ట్రానిక్స్ తయారీలో వెండి వినియోగం ప్రతి ఏడాది పెరుగుతోంది. అదే సమయంలో ప్రపంచవ్యాప్తంగా గనుల ఉత్పత్తి అంత వేగంగా పెరగకపోవడంతో డిమాండ్-సరఫరా అంతరం భవిష్యత్తులో ధరలకు మద్దతు ఇవ్వొచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు.కియోసాకి ఏం చెబుతున్నారంటే..?

రిచ్ డాడ్ పూర్ డాడ్ పుస్తక రచయిత, పెట్టుబడి నిపుణుడు రాబర్ట్ కియోసాకి కూడా వెండిపై ఇప్పటికీ ఆశావహంగానే ఉన్నారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో పెద్ద సంక్షోభం వచ్చే అవకాశాలను ప్రస్తావిస్తూ, సంప్రదాయ కరెన్సీల కంటే బంగారం, వెండి, బిట్‌కాయిన్

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telengana@gmail.com www.news9-india.com
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# 'ది ప్యారడైజ్' టీజర్ వచ్చేసింది






'దిన్యాచురల్ స్టార్ నాని నటిస్తోన్న లేటెస్ట్ సినిమా ది ప్యారడైజ్. దసరా సినిమాతో అందరి దృష్టిని ఆకర్షించిన డైరెక్టర్ శ్రీకాంత్ తెరకెక్కిస్తోన్న ఈ హై ఓల్టేజ్ యాక్షన్ ఎంటర్ టైనర్ లో లేటెస్ట్ సెన్సేషన్ కయాదు లోహార్ హీరోయిన్ గా నటిస్తోంది. అలాగే కలెక్షన్ కింగ్ మోహన్ బాబు విలన్ గా చేస్తున్నారు. ఇప్పటికే ఈ మూవీ నుంచి రిలీజైన కంటెంట్ అందరి దృష్టిని ఆకర్షించింది. ముఖ్యంగా జడల్ పాత్రలో మునుపెన్నడు లేని మాస్ లుక్ లో నాని కనిపించారు. తాజాగా ది మోస్ట్ అవైటెడ్ 'ది ప్యారడైజ్' టీజర్ విడుదలైంది. దిష్టంతా పోవాలే అంటూ రక్తపాతమే సృష్టిస్తున్నారు. జడల్ జమానా షురూ అంటూ తనదైన స్టైల్‌లో నాని రచ్చ చేశారు. 'ప్యారడైజ్' టీజర్‌లో మెయిన్ హైలైట్‌గా డైలాగ్స్ అండ్ విజువల్స్ నిలిచాయి. టీజర్ మొదలవ్వడమే నాని వాయిస్‌తో షురూ అయింది.. వెంటనే మోహన్ బాబు ఎంట్రీ.. ఆ తర్వాత విలన్ రాఘవ్ జుయల్, కయాదు లోహర్ షాట్స్.. టీజర్ చివర్లో దిష్టితీసే సీన్.. ఇలా ఒక్కోటి శ్రీకాంత్ ఓదెల అదిరిపోయేలా డిజైన్ చేసుకున్నారు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమా సెప్టెంబ్ 24వ తేదీన ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది.ది ప్యారడైజ్ సినిమాను ప్రముఖ నిర్మాత సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్నారు. భారీ బడ్జెట్ తో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ఈ మూవీని రూపొందిస్తున్నారు. రాక్ స్టార్ అనిరుధ్ ఈ సినిమాకు స్వరాలు అందిస్తున్నారు. రీసెంట్ గా రిలీజైన టీజర్ లో నూ అనిరుధ్ బీజీఎమ్ హైలెట్ గా నిలిచింది. అలాగే మోహన్ బాబు కూడా ఓ డిఫరెంట్ విలన్ పాత్రలో కనిపిస్తుండడం తో ఈ మూవీపై భారీ అంచనాలు ఉన్నాయి.

# హీరోయిన్ ప్రియా ప్రకాశ్ వారియర్‌కు వింత ప్రశ్న



ఒక్క కన్నుగీటుతో దేశవ్యాప్తంగా 'వింక్ గర్ల్'గా గుర్తింపు తెచ్చుకుంది మలయాళం హీరోయిన్ ప్రియా ప్రకాశ్ వారియర్. 'ఒరు అదార్ లవ్' సినిమాతో సంచలనంగా మారిన ఈ ముద్దుగుమ్మ తెలుగు, తమిళం, మలయాళం భాషల్లో ఎన్నో సూపర్ హిట్ సినిమాల్లో నటించింది. అయితే తాజాగా ఈ వింక్ బ్యూటీకి వింత అనుభవం ఎదురైంది. తాజాగా ఆమె ఓ బ్రాండ్ ప్రమోషన్ ఈవెంట్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రియా ప్రకాశ్ వారియర్, ఆరెంజ్ (కాషాయం) రంగు దుస్తుల్లో కనిపించింది. ఈ సందర్భంగా అక్కడికి వచ్చని ఓ యూట్యూబర్ ఆమెను 'బ్రాండ్ బాటిల్ కలర్‌ను చూసి ఈ డ్రెస్ వేసుకున్నారా? లేక కేరళలో ఆరెంజ్ అలర్ట్ ఉందని ఇలా వచ్చారా?' అనిప్రశ్నించాడు. ఊహించని ప్రశ్న ఎదురుకావడంతో ప్రియా తీవ్ర అసౌకర్యానికి గురైంది. అక్కడున్న వారందరూ కూడా యూట్యూబర్ అడిగిన ప్రశ్నకు ఆశ్చర్యపోయారు. కానీ ప్రియా మాత్రం 'అలాంటిదేం లేదు.. బ్రాండ్ థీమ్‌కు సరిపోయేలా ఈ డ్రెస్‌ను ఎంపిక చేసుకున్నాను' అంటూ సింపుల్‌గా ఆన్సర్ ఇచ్చింది.ఇందుకు సంబంధించిన వీడియో ఇప్పుడు నెట్టింట వైరల్ గా మారింది. దీనిని చూసిన సినీ అభిమానులు, నెటిజన్లు సదరు యూట్యూబర్ పై విమర్శల వర్షం గుప్పిస్తున్నారు. 'ఎవరు ఏ రంగు దుస్తులు ధరించాలనేది వారి పర్సనల్ ఛాయిస్', 'ఇలాంటి ప్రశ్నలు అడగడం సరైంది కాదు', ' సోషల్ మీడియా అటెన్షన్, వ్యూస్ కోసం అనవసర వివాదాలు సృష్టించొద్దు' అంటూ యూట్యూబర్ ను ట్రోల్ చేస్తున్నారు.కాగా తెలుగులో పలు సూపర్ హిట్ సినిమాల్లో నటించింది ప్రియా ప్రకాశ్ వారియర్. నితిన్ తో 'చెక్', తేజ సజ్జాతో 'ఇష్క్.. నాట్ ఏ లవ్ స్టోరీ', 'బ్రో' వంటి సినిమాల్లో హీరోయిన్ గా చేసిందీ ముద్దుగుమ్మ. అలాగే గుడ్ బ్యాడ్ అగ్లీ, పరమ్ సుందరి, సర్వం మాయ వంటి డబ్బింగ్ సినిమాలతోనూ తెలుగు ఆడియెన్స్ కు బాగా చేరువైంది. రీసెంట్ గా 'కజిన్స్


# నానితో స్పెషల్ సాంగ్

ప్రస్తుతం టాలీవుడ్ ఇండస్ట్రీలో మోస్ట్ అవైటెడ్ భారీ బడ్జెట్ చిత్రాల్లో ది ప్యారడైజ్ ఒకటి. న్యాచురల్ స్టార్ హీరో నాని ప్రధాన పాత్రలో డైరెక్టర్ శ్రీకాంత్ ఓదెల దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాను పాన్ ఇండియా లెవల్లో విడుదల చేయనున్నారు. ఈ సినిమా పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ముఖ్యంగా నాని ఫస్ట్ లుక్ నుంచే చిత్రంపై ఓ రేంజ్ హైప్ నెలకొంది. గతంలో వీరిద్దరి కలయికలో వచ్చిన దసరా బాక్సాఫీస్ సెన్సేషన్ అయిన సంగతి తెలిసిందే. పక్కా ఊర మాస్ డ్రామాగా వచ్చిన ఈ మూవీ వసూళ్ల సునామీ సృష్టించింది. ఇక ఇదివరకే విడుదలైన ఆయ షేర్ సాంగ్ యూట్యూబ్ లో మిలియన్ వ్యూస్ రికార్డ్స్ క్రియేట్ చేస్తుంది. ఇదిలా ఉంటే.. ఇప్పుడు ఈ సినిమాలోని స్పెషల్ సాంగ్ గురించి నెట్టింట రచ్చ మొదలైంది.ఈ సినిమాకు రాక్ స్టార్ అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్ అందిస్తున్నారు. ఈ క్రమంలోనే ది ప్యారడైజ్ చిత్రంలో స్పెషల్ సాంగ్ సైతం ఓ రేంజ్ లో ప్లాన్ చేస్తున్నారట. అయితే ఇప్పిటకే ఈ పాట కోసం అదిరిపోయే మాస్ స్పెషల్ సాంగ్ కంపోజ్ చేశారట. ఇక ఈ పాటలో టాలీవుడ్ క్రేజీ హీరోయిన్ కీర్తి సురేష్ నటిస్తుందని టాక్. ఇప్పటికే నాని, కీర్తి సురేష్ ఇద్దరూ కలిసి నేను లోకల్, దసరా చిత్రాల్లో నటించారు. దీంతో ఇప్పుడు మరోసారి వీరిద్దరి కాంబోలో స్పెషల్ సాంగ్ రాబోతుండడంతో ఈ పాటపై మంచి క్యూరియాసిటి నెలకొంది.

ఇదిలా ఉంటే.. ఈ పాట కోసం కీర్తి భారీగానే రెమ్యునరేషన్ తీసుకుంటుందని సమాచారం. అలాగే ఈ పాట కోసం హైదరాబాద్ లో అత్యంత భారీ ఖర్చుతో ఒక ప్రత్యేకమైన సెట్ ఏర్పాటు చేశారని.. సాంగ్ మొత్తం అక్కడే పూర్తి చేస్తారని సమాచారం. సుమారు 1000 మందికి పైగా ఖర్చుతో ఒక ప్రత్యేకమైన సెట్ ఏర్పాటు చేశారని.. జూనియర్ ఆర్టిస్టులు, డ్యాన్సర్లతో ఈ పాటను కంపోజ్ చేయనున్నారని.ఈ పాట థియేటర్లలో పూనకాలు తెప్పించడం ఖాయమని అంటుంది చిత్రయూనిట్.



# ఓటీటీలోకి వచ్చేసిన 'లెనిన్'..






అయ్యగారి వంద కోట్ల సినిమాను ఎక్కడ చూడొచ్చంటే?

అఖిల్ అక్కినేని హీరోగా నటించిన లేటెస్ట్ సినిమా 'లెనిన్'. మురళీ కిషోర్ అబ్బూరు తెరకెక్కించిన ఈ విలేజ్ లవ్ స్టోరీ కమ్ రివేంజ్ థ్రిల్లర్ లో లేటెస్ట్ సెన్సేషన్ భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా నటించింది. భారీ అంచనాలతో జులై 10న థియేటర్లలో రిలీజైన లెనిన్ సినిమాకు మొదటి షో నుంచే సూపర్ హిట్ టాక్ వచ్చింది. ప్రస్తుతం సక్సెస్ ఫార్ములా అయిన విలేజ్ నేపథ్యంలో నడిచే స్టోరీ, అఖిల్ యాక్టింగ్, భాగ్యశ్రీ బోర్సే అందచందాలు, తమన్ పాటలు, బీజీఎమ్..ఇలా అన్నీ అంశాలు సమపాళ్లలో కుదరడంతో లెనిన్ సినిమా అఖిల్ కెరీర్ లోనే బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ గా నిలిచింది. బాక్సాఫీస్ వద్ద ఈ సినిమాకు సుమారు రూ. 100 కోట్లకు పైగా కలెక్షన్లు వచ్చినట్లు చిత్ర నిర్మాతలు అధికారికంగా ప్రకటించారు. ఇదిలా ఉంటే ఇప్పటికీ చాలా చోట్ల థియేటర్లలో ఆడుతోన్న లెనిన్ సినిమాను ఓటీటీలోనూ చూడాలని చాలా మంది ఫ్యాన్స్ ఎదురు చూస్తున్నారు. లెనిన్ సినిమా డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను ప్రముఖ ఓటీటీ సంస్థ జీ5 సొంతం చేసుకుంది. ఈ నేపథ్యంలోనే శుక్రవారం (ఆగస్టు 07) అర్ధరాత్రి నుంచే అఖిల్ 100 కోట్ల సినిమా ఓటీటీలోకి వచ్చేసింది.లెనిన్ సినిమా విషయానికి వస్తే.. అన్నపూర్ణ స్టూడియోస్ సమర్పణలో మనం ఎంటర్‌ప్రైజెస్ ఎల్ఎల్‌పి, సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్లపై అక్కినేని నాగార్జున, సూర్యదేవర నాగవంశీ సంయుక్తంగా ఈ సినిమాను నిర్మించారు. సుమారు రూ. 40 కోట్ల బడ్జెట్ తో ఈ సినిమాను నిర్మించగా రూ. 100 కోట్లకు పైగానే కలెక్షన్లు వచ్చాయి. లెనిన్ సినిమాలో హీరో, హీరోయిన్లతో పాటు ఈశ్వరీ రావు, ప్రమోద్ పంజు, బ్రహ్మాజీ, రాంకీ, సునీల్, గెటప్ శ్రీను, శత్రు తదితరులు ఈ సినిమా లో ప్రధాన పాత్రలు పోషించారు. థమన్ ఈ సినిమాకు సంగీతం అందించారు. మరి థియేటర్లలో లెనిన్ సినిమాను మిస్ అయ్యారా? లేదా మళ్లీ చూడాలనుకుంటున్నారా? అయితే ఎంచెక్కా ఓటీటీలో చూసి ఎంజాయ్ చేయండి.

# ఆ హీరోయిన్‌తో 24 సినిమాలు చేశా.



సినీ దర్శకుడు కె. రాఘవేంద్ర రావు తన సుదీర్ఘ సినీ ప్రస్థానం, అద్భుతమైన దర్శకత్వ శైలి, దివంగత నటి శ్రీదేవితో తనకున్న మధురమైన అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ భావోద్వేగానికి లోనయ్యారు. గతంలో ఓ ఇంటర్వ్యూలో ఆయన అనేక ఆసక్తికర విషయాలు వెల్లడించారు. తనకు పాటల దర్శకుడిగా పేరు రావడంపై ఆయన స్పందిస్తూ, జ్యోతి, దేవత, బొబ్బిలి బ్రహ్మన్న, అన్నమయ్య వంటి ఎన్నో ఎమోషనల్, ఫ్యామిలీ డ్రామాలు తీశానని, అయినా పాటలకే ప్రాధాన్యత ఇవ్వడం ఆశ్చర్యం కలిగించిందని చెప్పారు. అయితే, పాటల్లోని కొన్ని ఫ్రేమ్‌లు, వస్తువుల వాడకం ప్రేక్షకుల మనస్సులో నిలిచిపోతాయని అన్నారు.లేడీ ఓరియెంటెడ్ చిత్రాలైన జ్యోతి, ఆమె కథ, అమరదీపం వంటివి తీసిన తర్వాత, అదే జానర్‌లో తొందరపడకుండా అడవి రాముడు లాంటి మాస్ కమర్షియల్ సినిమా కోసం వేచి చూశానని రాఘవేంద్ర రావు తెలిపారు. ఎన్టీఆర్ వంటి లెజెండరీ నటుడితో అడవి రాముడు తీయడం తన కెరీర్‌లో ఒక మైలురాయి అని, ఆ చిత్రం అప్పట్లో నాలుగు కోట్లు వసూలు చేసిందని, అది ఇప్పటి ఐదు వేల కోట్లతో సమానమని పేర్కొన్నారు. ఎన్టీఆర్‌ను ఏనుగుపై ప్రవేశపెట్టాలనే ఆలోచన ఎలా వచ్చిందో వివరించారు. అటవీ

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861